
ఆంధ్రసచిత్రవార
# పత్రిక
19-4-63

'నేను దొంగబంగారం వ్యాపారిని!'





గుట్టుగా చేత కొమ్మల కులుకు నిన్ను
రొట్టెముక్కల మధ్యను పెట్టిరనుచు
ఏల ఇట్టుల చింతింతువే టొమాటో!
అతివలిద్దరి మధ్య నా గతిని గనుమ!
అన్నపూర్ణా వారి
చదువుకున్న అమ్మాయిలు
నిర్మాత. డి. మధుసూదనరావు B.A.
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
సంగీతం రాజేశ్వరరావు
శ్రీ సారధి స్టూడియోస్ హైదరాబాద్
నవయుగ విడుదల

ఆయుధాల కొరకు
ఆభరణాలను ఇవ్వండి

# ఉత్తరాలు

## సీరియల్ కథ

శ్రీ రంగధామ్‌గారి "శ్రీదేవి" పఠితలలో నే నొక్కడిని. శ్రీ రంగధామ్‌గారు శ్రీదేవి పాత్రను చక్కగా పోషించి వ్రాశారు చివరి భాగములో కథా గమనము ఏమంత బాగులేదు ఆనంద్‌తో శ్రీదేవిని వివాహము చేయుట ఏమంత సమంజసముగాలేదు ఏది ఎట్లా ఉన్నా, కథలో మంచి నీతి ఉన్నది

కొం. శ్రీనాథరావు (కొండవలస)

*     *     *

రంగధామ్‌ వారి 'శ్రీదేవి' యను కథను చదివాను. మొదట్లో కొంచెము విసుగు జనించినది రానురాను కథ అనర్గళముగను, రసవత్తరముగను నడచినది. సంఘములో స్త్రీలు దిగజారిపోయిన పరిస్థితి, వారిని పునరుద్ధరించుటకు కావలసిన యత్నములను రచయితగారు చక్కగ విశదీకరించి, కథను సుఖాంతము జేసినారు వారికి నా ధన్యవాదములు.

పి. బి ఈశ్వర శర్మ (విశాఖపట్నము)

## తెరమీద—తెర వెనుక

మీరు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ఈ వారం ప్రచురించిన కృష్ణకుమారి గూర్చి వ్యాసము అత్యుత్తమముగా నున్నది నా అభిమానతార కృష్ణకుమారి గూర్చి వ్యాసము చూచి చాలా సంతోషించినాను కాని, పరిశేషము చూసి చాలా నిరుత్సాహపడ్డాను ఇకముందు అలా వేయవలదని నా ప్రార్థన

చిన్నం రాజశేఖరరావు (గుంటూరు)

## కార్టూన్లు

5—4—63 తేదీ పత్రికలోని శ్రీ ఊమెన్ గారి కార్టూన్లు మంచి విమర్శాపూర్వకంగా ఉన్నాయి వీరి కార్టూన్లు 'పత్రిక' కు నిజంగా ఒక గొప్ప ఆకర్షణ

పురివర్తి సోమనాగేశ్వరరావు (కాకినాడ)

## నా అనుభవంలో కెల్లా పెద్ద పరిశోధన

నేను 'నా అనుభవంతో పరిశోధన' చేయగా ఈవారం (5—4—63) సంచికలో ప్రచురించిన "నెత్తురు చిమ్మిన నడిరోడ్డు" చాలా బాగా నచ్చింది మిస్టర్ బంకేలాల్ ఎప్పటికైనా పట్టుబడతాడనే నా నమ్మకం అతడు పట్టుబడినట్లు తెలిస్తే ఆ శుభవార్త మళ్లా పత్రికాముఖంగా తెలియజేస్తే చాలా సంతోషించేవాళ్లలో నే నొకణ్ణవుతాను శ్రీ డి. కె పెడ్నేకర్ (బొంబాయి) వారికి నా నమస్కారాలు మంచి అనుభవపూర్వక రచన ప్రచురించిన మీకు నా ధన్యవాదాలు.

రంగారావ్ పట్నాయక్ (వేణమ్మపేట)

## ముఖచిత్రం

ఐదు—నాలుగు—అరవై మూడు తేది సంచిక అట్టమీది నా అభిమాన, అందాల అక్క అంజలీదేవి, సంచికకు ఆకర్షణను, నాకు అంతులేని ఆనందాన్ని అందించింది. అలా ఎప్పుడూ ఆమె బొమ్మనే ప్రతి సంచికపైన వేస్తూ ఉండరాదూ?

చంద్రు (చల్లాయపాలెం) ★

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!

# ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం : 19—4—63
శోభకృన్నామ సం॥ చైత్రమాసం॥ బహుళ॥ దశమి
సంపుటము : 55 సంచిక : 32

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకులు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకులు
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా రూ. 13.00 ఇతర దేశాలకు ఓడమీద Sea Mail రూ. 20.00. (విమానం ద్వారా Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)

*

విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1




నూతన నటి రాజేశ్వరి (పి. ప్రభాకర్)

# మనలోమాట

'నేను దొంగబంగారు వ్యాపారిని' శీర్షిక వేసినందువల్ల 'నా అనుభవంలో కెల్లా పెద్ద పరిశోధన' నిలిపి వేశాము. మరి రెండు, మూడు వారాలలో ఈ శీర్షిక అయిపోగానే పోలీసు అధికారుల వ్యాసాలు తిరిగి ప్రచురించటం ప్రారంభిస్తాము.

* * *

'హమేషా-తమాషా' పేజి వచ్చే సంచికలలో కొంతకాలందాకా కనిపించదు! సాధారణంగా హమేషా తమాషాలో ఏదో రచనలు పత్రికలో అక్కడక్కడ వేయటానికి ప్రయత్నిస్తాము - ప్రస్తుతం కార్టూనులు, జోకులు, గేయాలు వేసినట్లు. రచయితలు ఎప్పటివలె మాతో సహకరించ గలరని ఆశిసున్నాము.

* * *

ఈ సంచికలో శ్రీ సి యస్. రావుగారిని గురించిన వ్యాసంలోని రెండు ఫోటోలు శ్రీ పి ప్రభాకర్ తీశారు. వచ్చేవారం 'తెరమీద-తెర వెనుక' శీర్షిక వ్యక్తి ఫోటోలు కొన్నికూడా ఈయనే తీశారు.

* * *

5-4-63 సంచికలో 55వ పేజీలోని బొమ్మక్రింద పొరపాటున శ్రీ విశ్వనాథదాస్ ఒరిస్సా గవర్నర్ అని పడింది. ఆయన ఉత్తర ప్రదేశ్ కి గవర్నర్ !

* * *

వచ్చేవారం బాలసాహితి సీరియల్ ప్రారంభం అవుతుంది. వివరాలు ఈ సంచిక మూడవ పేజీలోని ప్రకటన చదివి తెలుసుకోవచ్చు ★

# లోకంపోకడ



బాబూ ! యుద్ధ సంసిద్ధత గురించి నన్నడగక. కేవలం నేను ఒక "ఎమ్పీ" గాణ్ణి దాని పైనం ఏదేనా విదేశీ పత్రిక చదువు వాళ్లు రాస్తారు వాళ్లకి బాగా తెలుస్తుంది గనుక.

# విషయానుక్రమణిక


**కథలు :**



**సీరియల్ కథలు :**



**శీర్షికలు, వ్యాసాలు, సినిమా :**


అమ్మయ్యా! ఇంక చేతులు
కడిగేసుకోవచ్చు
కొలంబో
ప్రతిపాదనలు
ఖైదీల
విడుదల
ఫరవాలేదు!
ప్రధానమంత్రిని
తిట్టేదమ్ములే
కపోయినా,
ఆయనమంత్రుల్ని
తిట్టగలం!
చైనాతోవాణిజ్య
వ్యామోహం!
వృథాయాసం
పాకిస్థాన్‌తో
ఒప్పందం.



అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశం ప్రారంభమైనప్పుడు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఉపన్యసిస్తుండగా శ్రద్ధాసక్తులతో వింటున్న ప్రధాని నెహ్రూ

# అవినీతిని అరికట్టలేని కేంద్రం: ప్రజల నెత్తిన రుద్దిన నిర్బంధపు పొదుపు

## శ్రీకృష్ణ

ఇప్పుడు విధించిన కొత్త పన్నులవల్ల ఏర్పడిన ఎంత ఏమిటయ్యా అంటేమొదటిది. మన ప్రజలు చైనీయుల దుండగాలను, హడావుడినీ మర్చిపోవటం. అయినా మన ప్రధానమంత్రి పార్లమెంటు లోనూ తదితర బయటి సభల్లోను చైనీయులు టిబెట్‌లో సైన్యాన్ని సమకూరుస్తున్నారనీ, వేసవిలో మళ్లీ దండయాత్ర జరిగే అవకాశం ఉందనీ, మనని హెచ్చరిస్తూనే వున్నా ననుకోండి. అయినా ఈ హెచ్చరికను ప్రజలు అంతగా పట్టించుకోవటం లేదంటే, దానిని తగ్గ కారణాలు ఉండనే ఉన్నాయి. అసలు ఈ చైనీయుల దండయాత్ర వల్ల ప్రజల్లో పెల్లుబికిన ఉత్సాహం, చైతన్యంలను మన ప్రభుత్వం తగినట్లుగా వినియోగించుకోలేక పోవటం నిజంగా విచారించదగ్గ విషయం.

**చైనీయులు చేసిన దురాక్రమణ ద్వారా ఏర్పడిన సదవకాశాన్ని ప్రధానమంత్రి సద్వినియోగం చేసుకోలేక పోయారని ఇక్కడ అంతా అనుకుంటున్నారు. తమ అభిప్రాయాలేగల కొద్దిమందితో మంత్రివర్గం ఏర్పరచుకొని ఈ 'భారీ దర్శా గాను కాస్త తొలగించినట్లయితే ఆయన ప్రజల భావాలేమిటో చక్కగా తెలుసుకో గలిగి వుండే వారు. మరి ఈ రోజున ప్రధానే స్వయంగా బయల్దేరినా, ప్రజల్లో తిరిగి అంతటి విప్లవం చైతన్యం కలుగుతుందనుకోవటం కల్ల, కలా కూడా. అంతగా ఉపయోగంలేని మంత్రులని సంరక్షించటం అవినీతి నిరోధాన్ని గూర్చి చాలా నత్తగుల్ల నడక సాగించటం ప్రజలలోని ఉత్సాహాన్ని చంపివేసింది!**

ఉన్నతస్థాయిలలో జరిగే అవినీతిని అరికట్టేందుకు ప్రధానమంత్రి ఏం చర్యలు తీసుకున్నారట! బెంగాల్‌లోని ఒక పత్రిక కొందరు కేంద్ర, రాష్ట్ర మంత్రులపైన, బహిరంగంగా ఆరోపణలు చేసింది. ఓ పార్లమెంటు సభ్యుడు ఈ విషయాన్ని వెలెత్తి చూపిస్తూ, ప్రధానమంత్రికి లేఖ వ్రాసేదాకా ఈ విషయాన్ని అటు కేంద్రంలోగాని, ఇటు రాష్ట్రంలోగాని పట్టించుకున్న వాళ్ళే లేదు. ఈ ఉత్తరం చేరగానే, ఈ విషయంపై దర్యాప్తు జరుపుతున్నామని ప్రధానమంత్రి వెల్లడించారు. ఇంతలో కాంగ్రెస్ అధిష్ఠానవర్గం, ఆరోపణలకు వ్యక్తిగతంగా సమాధానం చెప్పుకోవలసిందని ఆరోపితుడైన మంత్రికి ఉత్తర్వు జారీ చేయటం జరిగింది. పైగా దేశీయ వ్యవహారాలశాఖకు కావలసిన పద్దులపై చర్చ జరిగినపుడు మరికొన్ని ఆరోపణలు చేసే అవకాశం ఇంకోసారి పార్లమెంటు సభ్యులకు దొరికింది. ఒకానొక ఉపమంత్రివారి భార్య జాతీయ రక్షణ నిధికి వసూలు చేసిన ధనంను తన రైలు టిక్కెట్టుకు ఖర్చు పెట్టుకుందని ఆరోపిస్తే, దేశీయాంగమంత్రి ఆ సభ్యుడితో—నన్ను 'విడిగా' కలుసుకొని, ఆ ఉపమంత్రి పేరేమిటో చెప్పవలసిందని' కోరారట!

ఈ అవినీతి గతనాలుగైదేళ్లుగా నలుగుతూనేవుంది. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించమని శ్రీ కె. సంతానం అధ్యక్షతన ఓ సంఘాన్ని వేసినా, ఇంతవరకూ ఆవగింజంత పని జరగలేదు. మంత్రుల మాజీ మంత్రుల గల ఆస్తిపాస్తులు, ఆదాయాలేమిటో, అవి ఎలా వచ్చాయో కనుక్కొనేందుకు ఈ సంఘం ఇంతవరకు ఏలాటి ప్రయత్నం చేయలేదు. కాంగ్రెస్ మంత్రులందరూ నిజాయితీకి ప్రతిమూర్తులని అనుకోటానికి ఈ రోజున ఏలాటి ఆస్కారమూ లేదు! బ్రిటిష్ న్యాయ శాస్త్ర ప్రకారం దొంగని రుజువయ్యేదాకా ప్రతివాడూ దొరే! కాని, ప్రస్తుత వాతావరణంలో దేశం దృష్ట్యా ముఖ్యంగా కాంగ్రెస్ భవితవ్యం దృష్ట్యా, కాంగ్రెస్ మంత్రుల నిజాయితీ, విశ్వసనీయత అనుమానించిన తర్వాతే వారిపై బహిరంగ విచారణం ఏర్పాటు చేయటం జరుగుతున్నది!

ఏమైనా ఈ విషయంపై నిర్దుష్టమూ, నిష్పాక్షికము, ఖచ్చితము, ఐన దృష్టి అవసరం. మంత్రులపైన అభాండాలు వేసిన ఆ బెంగాలీ వార్త పత్రికపైన పరువు నష్టం దావా వేయమని, ఆరోపితుడైన మంత్రిని ప్రధానమంత్రి ఆదేశించాలి. ఈ విషయంపై అటార్నీ జనరల్‌ను సంప్రదించాల్సిన అవసరం కూడా లేదు. న్యాయస్థానాలు ఆ మంత్రి గౌరవ ప్రతిష్ఠలు నిలబెట్టాలి. అలా నిలబెట్ట లేకపోయినా, ఆ పత్రికపై దావా అంగీకరించక పోయినా ఆ మంత్రి పదవినుంచి తప్పుకోవాలి. ఆ మంత్రి రాజీనామా సమర్పించి పదవి నుంచి తప్పుకోవాలి.

**ఏదో ఒకానొక్క పుస్తకాలసంస్థ ఖాతా లెక్కలలో ఓ మంత్రి**

—53 వ పేజీ చూడండి

## వదంతులను వినకండి
## వదంతులను ప్రచారం చేయకండి



# వారి చూపుల్లో కనుపించే మెప్పుదలను గమనించారా

వాళ్ళు కూడా ఒక హెర్క్యులిస్‌ను పొందే అదృష్టం కల్గాలని ఎంతగా కోరుకుంటున్నారో. వారి డబ్బు కొనగల్గిన అత్యుత్తమమైన సైకిలు హెర్క్యులిస్ సైకిలేనని 134కు పైగా వివిధ దేశములందలి ప్రజలకు వారి పిల్లలకుకూడా బాగా తెలుసు. ప్రపంచమందలి భారీ సైకిలు నిర్మాణ సంస్థల సాంకేతిక పరిజ్ఞానము అనుభవము ఇండియాలోని టి. ఐ. సైకిల్ ఫ్యాక్టరీనుండి వెలువడు ప్రతి హెర్క్యులిస్ సైకిలు నిర్మాణమందు ఇమిడియున్నవి.

HERCULES MADE IN INDIA

# హెర్క్యులిస్

సైకిలు కంటె ఎక్కువైనది
అది జీవిత కాలపు నేస్తం

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా అంబత్తూరు · మద్రాసు

FWT/TIC/2051



దేశోద్ధారక, విశ్వదాత, కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి వర్ధంత్యుత్సవం ఈ నెల 5 వ తేదీన జరిగింది.

గస్సానికి వచ్చిందిట! ఇదంతా మొదటి అధ్యాయం. పాపం! అని నిట్టూర్చాడు మిస్టర్ శ్రీనివాస్. ఇంకా రెండో భాగంలో యేముందా అని చదువుతుంటే, ఆ పెద్దల్లుని విషయమే! ఆయన బిల్లొకటి దిగబడి పోయిందిట ఏ. జీ. ఆఫీసులో. కాస్త దాని విషయం కనుక్కొని, అది ప్యాసయ్యే పద్ధతేమిటో వ్రాస్తే తగిన చర్యలు తీసుకుంటాం అంటూ ఎంతో ప్రాధేయ పడ్డాడు.

మిస్టర్ శ్రీనివాస్‌కు కాస్త ధైర్యం వచ్చింది. మొదటి విషయంలో తనేమీ చెయ్యలేకపోయినా, ఈ బిల్లు భాగ్యానికి ఇంతదిగ రాయాలేమిటి? చిటికలో సాధించుకొస్తాననుకున్నాడు. అతనికి ఏ. జీ. ఆఫీసంటే ఎంతో పరిచయం. తన క్లాస్‌మేట్స్ ఎంతోమంది అక్కడే ఉద్యోగాలు చేస్తున్నారు. స్నేహితులు, సాహితీ బంధువులు, పరిచయస్తులకూ తక్కువలేదు. అనలీమధ్య ఆ ఆఫీసుకు తరుచుగా వెళ్ళటం తటస్థించింది కూడా. అందులో ఈ మార్చి నెలలో మహా రష్! వెయ్యి జారిపోబోతున్న బిల్లులన్నీ, ఇట్టే వెలామణయిపోతూ ఉంటాయి. వెట్టికొస్తున్న కాలం ఒరవడికి కోసుకు పోకుండా ఆఖరి క్షణాల్లో కళ్ళు తెరుస్తారు ప్రభుత్వంవారూ, ప్రజలూనూ. సెక్రటేరియేట్ భవనాలకు, అసెంబ్లీ సౌధాల మధ్యగా ఉన్న ఈ కేంద్రప్రభుత్వ కార్యాలయంలో వెయ్యిమంది ఉద్యోగస్తున్నారా అనిపిస్తుంది చూట్టానికి! నిర్ణయించబడిన రూల్సు చట్రంలో బిగించేసెయ్యటం; పరిపడనివి, పరికావని తిప్పివంపటం! వీరి ఎక్స్‌రే కళ్ళల్లోంచి తప్పించుకు పోవటం దుస్సాధ్యం! ఒత్తిళ్ళు, తాకిళ్ళ మధ్యనలిబిలయి పోవలసిన దుస్థితేమీ లేదు. వీరి శల్య పరీక్షలు, చెక్కులు ఇచ్చేముందూ, డబ్బు వాడకం అయిన తర్వాత కూడా ఉంటాయి. ప్రజల డబ్బు వినియోగంలో ఈమాత్రం కట్టుదిట్టాలన్నా లేకపోతే ఎట్లా! ఓసారి కంట్రోలర్ అండ్ ఆడిటర్—జనరల్, రక్షణ శాఖలో, దొర్లి

# ఆలస్యానికి ఆలవాల మైన మన రాష్ట్ర ప్రభుత్వం

మిస్టర్ శ్రీనివాస్, పడక కుర్చీలో చేరగిలబడి, గత స్మృతుల్ని నెమరు వేసుకుంటున్నాడు. రెక్కలు కట్టుకున్న ఆలోచనలు యెక్కడెక్కడికో ఎగిరి పోతున్నాయి. మరుగుపడ్డ మధుర స్మృతుల్లో ఎంతసేపున్నా తనివి తీరటంలేదు. ఇట్టే మనస్సు విదిలించేవాడు. తేటబడ్డ కళ్ళు, ఎదురుగాఉన్న వస్తువుల్ని చూడ కలుగుతున్నాయి. అన్నింటికంటె ప్రథమంగా గోడమీద వేలాడుతున్న కాలెండరు కన బడ్డది. అంకెలు, వారాలు గజిబిజిగా కళ్ళను ఆకట్టేసినాయి. మార్చి కూడా వెళ్ళిపోయిందనుకున్నాడు. క్రిందటి సంవత్సరాల్లో మార్చివెల ఇంత కష్టెర చెయ్యలేదు. మరి యిదేమిటో కాస్త చురుక్కుమని పించే వెళ్ళింది. ఎండలు తీవ్రమవుతున్నాయి. ఒళ్ళు మండిపోతున్నది. ఈ యేడు ఎండకాలం గురించి ఊహలు నింపుకుంటున్నాడు. ఇంతలోకే గభాలున పోస్టుమన్ వో లెటర్ గిరాటుపెట్టి వెళ్ళాడు. తిరిగినంతసేపు తిరుగుతాడు కాని, తీరా యింటిదగ్గరకు వచ్చేటప్పటికిమాత్రం ఎక్కడలేని తొందర వస్తుంది. ఉత్తరాలు గిరాటు పెట్టటం, వెళ్ళి పోవటమూనూ అనుకుంటూనే మెల్లిగా కుర్చీలోంచి లేచి, ఆ లెటర్ని తీసుకున్నాడు చేతుల్లోకి. వో ఉత్తరం ముక్క, ఎక్కడినుంచైనా వచ్చి పడిందంటే, ప్రాణం లేచి వస్తుంది. ఎవరో ఆప్తుడు, అమాంతంగా దగ్గరకు వచ్చి పలకరించినట్టే అనిపిస్తుంది. తీరా చదువుతూంటే, ఏమిటోగా ఉంది. ఆయన బాధలన్నీ ఒలకపోసుకున్నాడు. ఆయన పెద్దల్లుడికి హఠాత్తుగా ప్రమోషన్ ఆగిపోయిందిట! ఈ పదిహేనేళ్ళబట్టీ, ప్రభుత్వం వారినే నమ్ముకుంటూ, వారి సేవా తత్పరతలో నిమగ్నుడయిపోయి, ప్రథమ, ద్వితీయ సోపానాలు అధిగమించాడట.ఇక తృతీయ సోపానం కనుచూపు మేరలోనే ఉంటూ, కవ్వించి, నవ్వించి, చేతికి చిక్కినట్టే, అంత దగ్గరగానూ వచ్చేసి, ఇట్టే అదృశ్యమయిపోయిందిట శాశ్వతంగానూ మరి! ఇక ఆ శుభ ముహూర్తము వచ్చేదీలేదు; తాను చూసేదీ లేదు. ఆశలమీద అల్లుకున్న ఊహ సౌధం, ఇట్టే కూలి పోయినట్లయిందిట! ఇంతకీ యేంలేదు. కమ్యూనల్ జి. వో. ప్రమోషన్లలో కూడా అమలు చేయటం వలన, తనకు రావలసిన పదవి ఇంకెవరో ఉద్యోగస్తులు పోయిన ఖర్చుల్లో బైటపడ్డ అవకతవకల్ని గురించి తీవ్రమైన ఆక్షేపణ తెలియజేశారు కూడా. దీనికి మంత్రులు, మహామంత్రులు నివ్వెరపోయి, బిక్కమొహం వేశారు. కోపాన్ని, తాపాన్ని తమలోనే ఇమిడ్చేసుకుని, ఆయనగారి అధికారాలు తగ్గించేస్తాం అంటూ రంకె పెట్టారు.

కనురెప్పలు టపటప కొట్టుకునే కాలంలో శ్రీనివాస్‌కు కళ్ళకు కట్టినట్టు మరికొన్ని దృశ్యాలు కనబడ్డాయి. మత్తుగా పడిఉన్న మార్దవాన్ని కదిపేసి నివురు గప్పిన నిప్పును ఊదేసి, ఉద్యోగస్తులు కళ్ళు తెరిచినట్టున్నారు! మనస్సు, వయస్సు పరిభ్రమణ కాలంలో పూచిన పువ్వుల సువాసనలు యిట్టే ఆఘ్రాణించారు! చిగురించిన ఆశల కొసల్లో, ఊగిసలాడిన భావాల తోరణాల్లో ఓ పందిరి అల్లుకున్నారు! దీపాల వెలుగులో చీకటి అదృశ్యమయినట్టు, చీకట్ల గుత్తుల్లో వెలుగు ప్రకాశించింది! రంజని అనే పేరుతో ఓ సాహితీ సమితి ఏర్పాటు చేసుకున్నారు. తెలుగు సాహిత్యంలో అభిరుచి, ఆసక్తి ఉన్న పదిమంది

# కథ కాని కథ

## లోపలా బయటా ఒకటే!

ఢిల్లీ సిటీ బస్సుల్లో, ముఖ్యంగా ఆఫీసు వేళల్లో బాగా రద్దీగా ఉంటుంది. జనం ఎక్కువ కావటం, బస్సులు చాలినన్ని లేకపోవుటవల్ల 'ఓవర్ లోడ్' చేయక తప్పదు కండక్టర్లకు. కాని, బస్సు ముందు భాగంలో నిల్చోడానికి ఎంత చోటున్నా, కండక్టరు ఎంత నెత్తీ నోరు బాదుకొని మొత్తుకుంటున్నా ముందుకు జరుగక, వెనుక వెనుకనే క్రిక్కిరిసి త్రోక్కుకొనటం ఇచ్చటి ప్రయాణీకులలోని ఒక ప్రత్యేకత.

ఇలాంటి ఒక బస్సులో......
ఒకనాడు........

మామూలుగా నేకండక్టరుముందు ముందుకు జరగండయ్యా అని శక్తి కొలదీ అరుస్తున్నాడు. కాని ఏ మానవాకారము కూడా ఒక్క అడుగు ముందుకు కదలడం లేదు. ఇంతకీ బస్సుకు ముందు రెండు దున్నపోతులు, ఒక గేదె, దారి కడ్డంగా రాగా, బస్సు నిలిపి డ్రయివర్ హారన్ మ్రోగించడం ప్రారంభించాడు. కాని, ఫలితం శూన్యం. అవి దారి ఇవ్వలేదు. విసిగి వేసారిన కండక్టరు "లోపలా, బయటా కూడా ఒకేలాగుంది. ఏం తేడ లే"దని గొణిగాడు.

ఆశ్చర్యం!

మరుక్షణంలో మనల్ని కండక్టరు అవమానపరుస్తున్నాడు అన్నట్లు చూస్తూ దున్నపోతులూ, గేదెలు దారి యివ్వగా, బస్సు ముందుకు కదిలింది.

వి. రామకృష్ణ (ఢిల్లీ)
పోకల చంచల పద్మశేఖర్

* * *

## అంతా బాగానే వున్నారు

ఒకరోజు మధ్యాహ్నం ఇంట్లో వాళ్ళంతా ఎక్కడికో వెళ్లారు. ఏదో పుస్తకం చదువుకుంటూ అలాగే నిద్రపోయాను ఎవరో తలుపు తడితే నా నిద్రకు భంగం కలిగింది. లేచి తలుపు తీసేసరికి ఒకతను గుమ్మంలో నిలబడిఉన్నాడు. "ఎవరండీ? ఎవరు కావాలి" అన్నాను నేను. దానికి అతనేమీ జవాబివ్వక "ఇంట్లో అందరూ ఆరోగ్యమేనా" అని అడిగాడు నేను ఆశ్చర్యపోయాను అతని ముఖం చూస్తే, మా చుట్ట మెవరూ కాదనిపిస్తోంది. మళ్ళీ ఎవరని అడిగితే బాగుండదని "అంతా బాగానే ఉన్నారండి" అన్నాను ఏదో వ్రాసుకుని వెళ్ళిపోయాడతను. ఇంట్లో వాళ్ళు వచ్చిన తర్వాత మా తమ్ముడిని అడిగాను: "అతను మన కేమైనా చుట్టమూ లేక స్నేహితుడా" అని. "ఏమీ కాదన్నయ్యా! అతను మలేరియా డిపార్టుమెంటు మనిషి. ఇలా పక్షంరోజుల కోసారి అడిగి పోవటం వాళ్ళడ్యూటీ; అంతే" అని నవ్వసాగాడు. మేం కూడా శ్రుతి కలపక తప్పలేదు మరి.

ఎస్. ఎస్. మయూరు (హైద్రాబాద్)

---

# రాజధాని కబుర్లు

ఉద్యోగస్తులు ఒకరి భావాల్ని ఒకరికి కవిత ద్వారా, కథల ద్వారా తెలియచెప్పుకున్నారు. రంజని పేరుతోనే సాహితీ పత్రిక కూడా వెలువరించారు. వారిలో అణిగిమణిగియున్న కోరికల రూపాంతరాలు, క్రమక్రమంగా వస్తున్న 'రంజని' పత్రికలో ప్రతిబింబిస్తూనే ఉన్నాయి. ఉగాదినాటికి కవి సమ్మేళనం కూడా ఏర్పాటు చేశారు. ఇతరత్రా ఉద్యోగాలు చేస్తున్న కవులకు, ఈ ఏ. జీ. ఆఫీసులో ఇరుక్కుపోయిన ఉద్యోగస్తుల కవితకు ఏమంత తేడా కనిపించలేదు వీరి సాహితీ పిపాసను చాలామంది అభినందించారు అంకెల విన్యాసంలో ఆరితేరినవీరికి, అక్షర విన్యాసం ఏమంత కష్టమయిందికాదని చమత్కరించాడు కూడా ఓ కవి మన దేశంలో, అందులో మరీ ఆంధ్రదేశంలోనూ, కవులు, రచయితలు, నటులు తమ లలిత కళలమీద స్వయంపోషకత్వం సాధించలేరు. తప్పనిసరిగా ఏవో ఉద్యోగాలు చూసుకోవాల్సిందే! అందువలనే కొంతమంది ఉత్తమ సాహితీపరులు కూడా ఈ ఏ. జీ. ఆఫీసులో ఉద్యోగస్తులయ్యారూ అని శ్రీనివాస్ అభిప్రాయం.

ఇదిగాక, తెలుగు నాటక సమితివారి ఆధ్వర్యాన రవీంద్ర భారతిలో రెండు నాటకాలు కూడా ప్రదర్శించారు. భమిడిపాటి రాధాకృష్ణగారు రచించిన 'ఇదేమిటి' నాటకం హాస్య ప్రధానమైందని వేరే చెప్పక్కర్లేదు. నాటకంయొక్క మిగతా విషయాలను మరుగు పరిచేటంత హాస్యం ప్రేక్షకుల్ని ఆకట్టేసి, ఆహ్లాదపరిచింది. రచనలో ఎంత చమత్కారం ఉందో, నటనలో కూడా అంతే స్థాయి ప్రదర్శిస్తేనే, నాటకం రక్తికడుతుంది నటులంతా మెచ్చుకోదగ్గట్టుగా నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. అందులో ముఖ్యంగా ధనరాజ పాత్రలో ఇమిడి ఉన్న నిండుతనాన్ని, అతి సమర్థవంతంగానూ, రంజకంగానూ, ప్రదర్శించి మొత్తం నాటకాని కంతటికీ జీవంపోశారు ఆర్. పి. నరసింహంగారు. ప్రసాదరావు పాత్రలో రచయిత ప్రవేశపెట్టిన, వెకిలితనాన్ని కూడా యస్. వి. రాఘవరావుగారు ప్రదర్శించి, ఇంకా రాణింపు కలగచేశారు. 'విధివశం' నాటకం కూడా హుందాగానే నడిచిపోయింది. వీరింకా బాగా కృషి చేస్తే ఇంకా మరికొన్ని ఉత్తమ నాటకాల్ని ప్రదర్శించ కలుగుతారనటంలో సందేహంలేదు. ఏమయినా, ఈ రెండు ప్రదర్శనాలు చూసిన తర్వాత, ఈమధ్య జరిగిన ఆంధ్ర నాటక కళా పరిషత్తువారి పోటీలో వీరు ఎందుకు పాల్గొనలేకపోయారా అనిపించింది.

ఎవరో, ఎక్కడినుంచో వ్రాసిన ఉత్తరంలో ఏ. జీ. ఆఫీసు ప్రస్తావన రాగానే, యివన్నీ కళ్లల్లో మెరిసినాయి. శ్రీనివాస్‌కు ధైర్యంఉంది ఆ బిల్లును ఎట్లాగయినా ప్యాస్ చేయించగలనని; దాని తాలూకు వివరాలు వేరే వ్రాసుకున్నాడు. సరాసరి ఆఫీసుకు వెళ్లాడు. పాపం! ఆ ఆఫీసరు ఫైళ్ళు తెప్పించి సావకాశంగా చూశాడు. కనిపించిందా ఫైలు! సెప్టెంబరులో తమ ఆఫీసుకు సమర్పించిన బిల్లు విషయంలో కొన్ని క్లారిఫికేషన్స్ కావలసివచ్చి, రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారుట. ఆరు నెలలు దాటిపోయింది. ఇంకా సమాధానం రాలేదుట! అది రాగానే, ప్యాస్ చేసేస్తాం; మా దగ్గరేమి ఆలస్యం ఉండదూ అన్నాడు. మరి ఆ రిఫెరెన్స్ తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలోకి వెళ్ళి, ఆ సంబంధీకుల్ని అడగాలి! కనీసం ఈ ముక్కైనా ఆయనగారికి వ్రాస్తే బాగుంటుందనుకున్నాడు.

బి. ఎల్. ఎన్.




## జరిగిన కథ

ఆఫీస్ ఉద్యోగి కృష్ణమూర్తి. అతని తమ్ముడు రమేష్. భార్య పేరు శాంత. బాగా పెరిగిన చనువువల్ల రమేష్ తన వదిన శాంతను వేళాకోళం చేయటం, కపటంలేని దురుసుతనంతో కూడిన అతని మాటలకు శాంతి ఒక్కొక్కప్పుడు నొచ్చుకోవటం అలవాటు.

## 2

రమేశ్ కాలేజీకి వెళ్ళేవరకు శాంతకు తీరిక ఒక్కేది కాదు. అంత హడావిడి చేసేవాడు. ఆ రొడి గొడవలతో ఎవరికీ ఏమీ తోచేదికాదు. అన్నీ ముగించుకుని అతడు కాలేజీకి వెళ్లాడంటే అందరూ గొప్ప పని ముగించినట్టు హాయిగా ఊపిరి పీల్చుకునేవారు. రమేశ్ తన బూటు పాలిషునుండి "గైనకాలజీ" నోట్‌బుక్ వరకూ వదిననే ఎక్కడుందని అడిగేవాడు.

ఒక్కోసారి శాంత విసుక్కునేది.

"ఏమిట్రా చోద్యం! నీ పుస్తకాలు, రేజర్లు, బ్లేడు, పాలిషు—అంతా నన్నడుగుతావేం? అవన్నీ నేను వాడనని తెలీదూ?"

"ఏమో, ఎవరికి తెలుసు. గోళ్లు కత్తిరించు కోవడానికి నా బ్లేడు తీసి ఉండచ్చుగా."

"రామ, రామ! నేను శూర్పణఖ నయినా కూడా నీ బ్లేడు మాత్రం ముట్టుకోను."

"అన్నయ్యకోసమేమైనా ...."

"ఇంకా నయం. ఆయన వస్తువులు నువ్వు ముట్టుకుండా ఉంటే చాలదూ" అనేది శాంత.

ఆమె మాటలు అక్షరాలా నిజం. జేబు రుమాలు, పెన్సిలు, పెన్ను, బ్లేడు—ఏది కావాల్సివచ్చినా తనవి వెతుక్కోకుండా, సులువుగా దొరికే అన్నయ్య వస్తువులమీద దాడి చేసేవాడు రమేశ్. తనకు కావలసిన వస్తువు తీసుకుని:

"వదినా, అన్నయ్య పెన్ను తీసుకుంటున్నా; మళ్లీ వెతుక్కునేరు" అనేవాడు.

"ఆయన పెన్ను ముట్టకయ్యా. మళ్లీ నన్ను కోప్పడతారు."

"అహ, నాకు తెలియక అడుగుతాను—నేను పెన్ను తీసుకుంటే మిమ్మల్నెందుకు కోప్పడతారు?"

"నేను నీకు ఇంత చనువిచ్చి నెత్తికెక్కించు కున్నానని, అందువల్లే నువ్విలా తయారయ్యావని అంటారు. మీ అన్నయ్యనే అడిగి తీసుకో బాబూ."

"ఊహుఁ. నేను అన్నయ్యను అడగను. మీ దగ్గర పెన్నుంటే ఇవ్వండి."

"నేనేం రాసుకుంటానని నా దగ్గర పెన్నుంటుందనుకున్నావ్."

"ఇంటిలెక్క రాయటానికి పెన్నక్కర్లేదా మీకు?"

"అక్కర్లేదు; అసలు ఇంటిలెక్క రాసే అలవాటే లేదు నాకు. లెక్కంతా నా నోట్లోనే ఉంటుంది."

"మీరు డాక్టరు కావాల్సింది వదినా! మంచి జ్ఞాపకశక్తి మీకు."

"ఇంటికి ఒకరు డాక్టరైతే చాలు. నీ చదువు ఎప్పటికి పూర్తవుతుందానని ఇంట్లో అందరం కాచుక్కూర్చున్నాము."

"ఎందుకో వాళ్లకంత ఆత్రం?"

"ఆత్రం కాదా మరి? ఉదయం నీ హడావుడిలో చచ్చిపోతున్నాం. నువ్వు డాక్టరై, నీకో పెళ్లయితే మేమంతా బ్రతికిపోతాం ...."

"వదినా! నాకు వెన్నెలకాంతిని విరజిమ్మే..."

"కాలేజికి టైమవుతోంది వెళ్లరా బాబూ" అని మైమరచిన మరిదిని హెచ్చరించి అక్కడనుండి పంపేది శాంత.

49వ పేజీ చూడండి


# దాంపత్య జీవితంలో రాజీ..!

## కుమారి గార్నేని కళ్యాణి

కలలు మానవసహజం. మానవసహజమైన ఒకనాటి యీ కలలు వేరొకనాటికి, మంచి చెడులకు దారి తీయటానికి సమానావకాశాలు ఉన్నాయి. స్త్రీ, పురుషులలో స్త్రీలే ఎక్కువగా, కలలతో పగటికలలతో తేలిపోవటం జరుగుతుంది. కన్యగా కలలు కంటుంది మధురమూ, సుఖభరితమూ అయిన వివాహజీవితం గురించి, సహృదయుడు, సౌశీల్యుడు, అనురాగవంతుడు, అందగాడు అయిన భర్తను వూహించుకుంటుంది. పురుషుడు ఇంతగా కలలు కనకపోయినా కాబోయే భార్యను గురించి కొన్ని వూహిస్తాడు తన కాబోయే భార్య అందంగా ఉండాలని, చదువుకున్నది, తనను మనసా వాచా ఆరాధించే స్త్రీ అయిఉండాలని కోరుకుంటాడు. ఇంతవరకు బాగానే ఉంటుంది. తర్వాతనే ఆరంభమవుతాయి, కలల వలని అనర్థాలు. ఇలా కలల మైకంలో ఉండగానే, వివాహం జరుగుతుంది. వివాహం జరిగిన తర్వాత అయినా వాస్తవాలను గుర్తించి, కలల మైకంలోంచి తేరుకోరు. దాంతో మొదలవుతుంది దాంపత్యజీవితంలో కలత. స్త్రీ పురుషులలో ముఖ్యమైన లోటు ఒకటి ఉంది. పురుషులు తలచినంత స్త్రీత్వం, స్త్రీలలో లేదు. స్త్రీల పగటి కలలలోని పురుషత్వాన్ని ఏ పురుషుడూ అందుకోలేడు. ఈ స్త్రీ పురుషులు వైవాహిక జీవితంలో సర్వసాధారణంగా రాక తప్పని చిన్న చిన్న పొరపాట్లకే, కలతలు రేపుకుంటారు. అవతలి వ్యక్తులు తాము వూహించుకున్నంత గొప్పవారన్న భ్రమతో.

ఈ కలతలు ఆరంభం కాగానే, తమ వూహలకు భిన్నంగా కనపడతాయి అవతలి వ్యక్తుల రూపాలు. ఇక దానితో ఇద్దరూ తాము మోసపోయామన్న భ్రమలో ఒకరి నొకరు నిందించుకోవటమో, మనసులో తక్కువగా అనుకోవటమో జరుగుతుంది. అంతేగాని వాస్తవాలను గుర్తించి, నూరేళ్ల పంట అయిన, వివాహ జీవితం సాఫీగా, సుఖంగా సాగిపోవటానికి ప్రయత్నించరు. కలలు కనటం తేలిక. ఆ కలలలో జీవితం రంగుటద్దాల్లో పొదగబడి, కంటికి ఇంపుగా, కాంతివంతంగా, ఇంద్రధనస్సులా మెరసిపోతుంది. ఒండొరులమధ్య కాస్త కీచులాట ప్రారంభం కాగానే, కన్న కలలన్నీ ముక్కలయినట్లు అనిపించి, జీవితంమీద విసుగు పుట్టుతుంది. మనసులో అశాంతి పెరుగుతుంది. కనుకనే కలలను జీవితాలకు అన్వయించకూడదు. అవి కల్లలు. కేవలం వూహల కనకనే కలలు అన్నారు. కలకూ వాస్తవానికి ఎప్పుడూ దూరం ఉండనే ఉంటుంది. అవి ఎంత ప్రయత్నించినా దగ్గరకు రావు నిత్యజీవిత సత్యాలెప్పుడూ చేదుగానే ఉంటాయి. కలల అలలు వెండి వెలుతురుతో వెలుగుతూనే ఉంటాయి. ఈ సత్యాన్ని గుర్తించి దంపతులు [illegible] తమ వూహలకు, తాము గడుపుతున్న జీవితానికి తేడా ఉన్నా, జీవితంలో విసిగిపోక, పరిస్థితులతో రాజీపడి, బ్రతుకును పండించుకోవాలి. తెలివితేటలు, సామర్థ్యమూ ఉన్నవారు, అవతలి వ్యక్తులను, తాము వూహించుకున్నంత వ్యక్తులుగా ఎదగటానికి తోడ్పడాలి. అంతేగాని పగటి కలల మైకంలోనే ఉండి లాభంలేదు. అన్ని సుగుణాలు, ఒకే వ్యక్తిలో ఉండటం ప్రపంచంలో సాధ్యంకాదని, ప్రతి వ్యక్తి ఉన్నతంగా ఉండబోరని తెలుసుకోవాలి. మంచి వెనుకే చెడు నీడగా ఉంటుందని, మంచిని వాంఛించినవారు చెడును గూడా భరించగలగాలని గ్రహించాలి. ఉదాహరణకు చదువు, సంస్కారము, అందము, ఆస్తి, ఆడంబరమూ, ఇవన్నీ ఒకే పురుషునిలో ఉండబోవు, రూప లావణ్యాలు, విద్య, భర్తను తప్ప ఇతరులను కన్నెత్తి అయినా చూడని బుద్ధి పటిమా, ప్రతి పనిలో, భర్తయందు కల అనురాగం వెల్లివిరిసేలా ప్రవర్తించగల నేర్పు, భర్తే దైవం అని ఆరాధించగల శక్తి, ఒకే స్త్రీలో ఉండవు పై చెప్పిన లక్షణాలు అన్నీ ఉన్న వ్యక్తిని భర్తగా వూహించుకున్న స్త్రీకి, వూహించుకున్న వాటిలో కొన్ని స్వరూపాలు లేని వ్యక్తి భర్తగా లభించిన నాడు, పుణ్యంకొద్దీ పురుషుడని, తానేదో పుణ్యం చేసుకోపోవటంవల ఆవిధమైన భర్త లభించాడని లేక ఆ వ్యక్తిని చులకనగా చూడటమో కాక, ఆ వ్యక్తితో సర్దుకపోవటమూ, కన్న కలల్ని మర్చిపోవటము, జీవితంతో రాజీ పడటమూ నేర్చుకోవాలి. అలాగే పురుషుడు కూడాను.

అంతేకాని, ఎన్నో కోరుకున్నవాళ్లకి, కొన్నే లభించాయన్న ఆలోచన, ఆవేదన జీవితంలో ఏవిధంగానూ మంచిదికాదు. ఇట్లా ఆవేదన ఉన్నవాళ్ళు తమ జీవన సహచరులను ప్రేమించవలసినంతగా ప్రేమించలేకపోవటము, తాము జీవితంలో ముఖ్యముగా దాంపత్యజీవితంలో నెరవేర్చవలసిన బాధ్యతలు నెరవేర్చలేక పోవటమూ జరిగి, బంగారం వంటి బ్రతుకు, నూరేళ్ల పంట అయిన వివాహ జీవితంలో, కొట్టవచ్చినట్లు లోటు కనపడుతూనే వుంటుంది. కనుక రాజీమార్గం ఉత్తమం. వివాహానికి పూర్వం అనుకున్నవన్నీ దాంపత్య జీవితంలో, అక్షరాలా జరగటం కష్టతరం. అలా జరగనినాడు, చింతించక దంపతులు, పరిస్థితులతో రాజీపడి, ఒకరిలోని లోటుపాటులను ఒకరు అర్థం చేసుకుని, మనసు మనసు తెలుసుకుని, ఇద్దరూ అవతలి వ్యక్తులూ కోరుకున్నట్లుగా ప్రవర్తించటం నేర్చుకున్ననాడు, దాంపత్య జీవితం విరితావులు వెదజల్లుతుంది. వెన్నెల వానలే కురుస్తుంది. ★



"నన్ను నిజంగా ప్రేమిస్తే ఇందాకటి స్టేషనే ట్యూన్ చెయ్యండి..."

# వనితా వాణి

3-RM

## అనుమానం

మన నిత్య జీవితంలో ఇటువంటివారు (అనుమానస్తులు) అనేకమంది తటస్థిస్తూ ఉంటారు. అటువంటివారి మనస్తత్వానికి ప్రతిబింబములా ఉన్నది వ్యాసం. కాని, మరికొంచెం విపులముగాను, అనుమానములను ఎలా నివారించాలో కూడా తెలిపి ఉంటే, మరింత బాగుండేది.

కుమారి వి. తులసీ రాజగోపాల్ (హైదరాబాద్)

## వరుసలూ – వయస్సూ

ఆమధ్య ఒకావిడ మా యింటికి వచ్చారు. ఆమె వయస్సులో నాకన్నా చాలా పెద్దది. అయినా ఆమె నాతో అక్కయ్యగారు అని వరుస కలిపింది. ఆమె వెళుతున్నప్పుడు కూడా 'వెళ్ళొస్తాను అక్కయ్యగారు' అని చెప్పింది. ఆ అక్కయ్యగారు అనే పదము తీసేసి, వెళ్ళొస్తామండి అంటే సరిపోయేది. రచయితగారు చెప్పినట్లు వాళ్ళేదో గౌరవంగా వరుసలు కలిపిస్తున్నాము అని అనుకుంటారు కాని, ఇవతలవాళ్ళకి ఎంత సిగ్గు అనిపిస్తుందో, అది గమనించరు. నేను యిదే మొదటిసారి అటువంటి వ్యక్తిని చూడటం.

విద్యావతి (రూర్కెలా)

* * *

వ్యాసం కొన్నిచోట్ల అసహజంగా ఉంది. వరుసలు ముఖ్యంగా ఆప్యాయత, ప్రేమను వెల్లడించుటకు మాత్రమే గాక, మగవారితో కలిసి ఆ వరుసలు ఆ ఇంటిలోని ఆడవాళ్ళపై ఆశ్లీలంగా ఉండకుండుటకు కూడ మొదట కొందరు ఒక వరుసతో పిలిచి, తరువాత ఏ ఒక్కరితో ఆశ్లీలపు సంబంధములు గోచరించినా, వరుసలు సమయానుకూలంగా మార్చుట కూడ కలదు. అందువల్ల కొన్ని వరుసలు విచిత్రంగా కనుపించుట కలదు. ఈ విషయం హైమగారు గుర్తించినట్లు లేదు.

కుమారి కుద్రి రమామణి, చంద్ర (బెంగుళూరు)

* * *

వ్యాసం చదివాక ఒకటి గుర్తుకు వచ్చింది. మా ఇరుగు పొరుగమ్మలు ఒకరిని ఒకరు పిన్నిగారూ అని పిలుచుకుంటారు. ఇద్దరూ ఇంచుమించు సమవయస్కులే. వరుసలుపెట్టి అర్థం లేకుండా పిలుచుకోవడం మన స్త్రీలలోనే ఎక్కువ.

వీరభద్రరావు (వైజాగ్)

* * *

హైమ వ్రాసిన వ్యాసం చాలా బాగుంది. మహిళలు అంతా తప్పక చదివితీరవలసిన వ్యాసం. హైమగారు వ్రాసినదాంట్లో అతిశయం ఏమీలేదు సరికదా; యధార్థం కూడా. మా పరిసరాల్లో సన్నిహితంగా ఉండే స్త్రీలు అంతా నాకన్నా (మావారి కన్నా కూడా) వయస్సులో చాలా పెద్ద; అంటే 10 సం. లగాయితు 20 వరకు అంతా అక్కయ్యగారూ, పిన్నిగారూ, వదినగారూ అని పిలుస్తూ ఉంటారు. అలా పిలవడం గౌరవించినట్టు అని వారి భావం. "మీరు అలా పిలవటం నాకు నచ్చదు. వయస్సులో మీరు పెద్ద. ఆ పెద్దరికం మీరే ఉంచుకొని మాటల్లో మర్యాదని అతిక్రమించకండి" అని వినయంగా మనవి చేశా. ఆమె కోపగించుకొని కొన్నాళ్ళు మాట్లాడటం మానుకొంది. మిగిలిన వారు వారి ధోరణి ఏమాత్రం మార్చుకోలేదు. మావారిని కూడా అన్నయ్యగారు, బాబుగారు అని పిలిస్తే ఆయన వారించడానికి చేసిన ప్రయత్నం వ్యర్థమే అయింది. ఈ సంఘటనలను పురస్కరించుకొని వనితావాణికి వ్యాసం వ్రాద్దాము అనుకొంటూనే ఉన్నా. సోదరి హైమ, సోదర సంపాదకులు—ఆ శ్రమ నాకు తప్పించారు. వారికి నా ధన్యవాదాలు. ఇలపకుర్తి రామలక్ష్మి (ఏలూరు)

* * *

హైమగారు అన్నట్లు పెద్దవారిని, చిన్నవారిని వారివారి వయస్సుకు తగ్గట్టు వరుసలతో పిలుచుకుంటేనే బాగుంటుంది. మేము కర్నూలులో ఉండేటప్పుడు మా ఇంటిగల ఆవిడ తనకంటే 30 ఏండ్లు చిన్నదాన్ని అయిన నన్ను "ఏమండి" అంటూ, బహువచన ప్రయోగం చేస్తూ ఉండేవారు. నాకు మాత్రం ఆవిడ అలా పిలుస్తున్నప్పుడు కర్ణకఠోరంగా ఉండేది సుమండీ. నేను: "మీకంటే చిన్నదాన్ని అయిన నన్ను మీరు అలా పిలవడం భావ్యంగా ఉండదండీ" అని ఆవిడతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, ఆవిడ మాత్రం తన ఆ దురలవాటును మానేదికాదు. పెద్దవాళ్ళకే ఈ వరుసల గురించి తెలియనప్పుడు చిన్న పిల్లల కేం తెలుస్తుంది చెప్పండి ? ఇంత చక్కని వ్యాసాన్ని మా కందించి మమ్మల్ని ఆనందపరచినందులకు హైమగార్కి పత్రికాముఖంగా నా అభివందనములు తెలియపర్చుకుంటున్నాను.

వి. మాలతి (నెల్లూరు)

## అందాలకి చిట్కాలు

వనితావాణిలో ప్రచురించే వ్యాసాలపై వచ్చే విమర్శలు చూస్తే, మేమూ విమర్శించగలం అని తెలియజేసుకోటానికే అన్నట్లుంది. ఆమధ్య వైరాణిగారు "అందాలకు చిట్కాలు" వ్రాస్తే, వాటివలన మన సంస్కృతి పాడైపోతుందని వాపోయారు పాపం కొందరు. సంస్కృతి అనేది ఎప్పుడూ ఒకటిగానే ఉండదు. కాలంతోపాటు మారుతుందని తెలుసుకోకుండా ఇలాంటి అర్థరహిత విమర్శలు చేస్తే ఉపయోగంలేదు.

కంఠంనేని కల్పనా కౌముది (వెల్లటూరు)

* * *

'వనితావాణి' ఉత్తరాలలో నండూరి రమాదేవి (అరుగొలను) గారి లేఖ చదివాను. ఈ కాలంలో అందరూ తమ ముఖాలు పెట్లిపోతున్నాయని బాధపడుతోంటే, వీరు తమ ముఖం జిడ్డుకారుతోందని ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావటం లేదు. రమాదేవిగారూ ! అదే అన్నిటికంటె ఆరోగ్యవంతమైన చర్మమండీ ! అయినా అడిగారు కనుక (పాఠకుర్ని) నాకు తెలిసిన కొన్ని సలహా లిస్తున్నాను. ఆచరించి చూడండి. ఫలితాన్నిస్తాయనే నా నమ్మకం.

చర్మం జిడ్డుకారుతూఉండే వారు రోజుకి అయిదు లేక ఆరుసార్లయినా ముఖాన్ని చన్నీళ్ళతో కడుక్కోవాలి; శుభ్రంగా తడుచుకోవాలి క్రీంలూ, స్నోలూ పూర్తిగా—అంటే కొన్నిరోజులవరకు పూర్తిగా మానెయ్యాలి. కావాలంటే పౌడరుమాత్రం రాసుకోవచ్చును; అంతే. పళ్ళూ, పళ్ళరసాలూ ఎక్కువగా తీసుకోవాలి.

ఉదయం లేవగానే చన్నీటితో ముఖం కడుక్కోవాలి. ఒక నిమ్మకాయరసం పరగడుపునే త్రాగాలి. మధ్యాహ్నం అరడజను ఎూముూలు పైజా టొమాటో పళ్ళ ముక్కలు గాని, రసం ఒక గ్లాసు గాని, నారింజరసం గాని తీసుకోవాలి. ఎండవేళలో చన్నీటితో నాలుగుసార్లైనా ముఖం కడుక్కోవాలి. రాత్రి ఒక గ్లాసు పల్చని మజ్జిగ త్రాగాలి. రోజా మొత్తంమీద 8 గ్లాసుల మంచినీరైనా త్రాగాలి. రాత్రి పడుకునేముందు బాగా వేడిగాఉన్న నీటితో ముఖం కడుక్కుని వెంటనే చన్నీటితో కడుక్కోవాలి. సబ్బు ఉపయోగించినా ఫరవాలేదు గాని ఎక్కువసార్లు ఉపయోగించటం మంచిదికాదు. ఇక రాత్రిపూట ఏవైనా ఆకుకూరలు (తోటకూర, చుక్కకూర మొదలైనవి) కూరగా గాని, పులుసు గాని తినాలి. ఈ విధంగా ఒక పదిహేనురోజుల పాటు చేస్తే గుణం కనిపిస్తుంది. వీటితోపాటు చమురు పదార్థాలు ఎక్కువ తినకుండా ఉంటే మరీ మంచిది.

ఒక గుప్పెడు గులాబీ ఆకుల్ని నూరి, ఆ రసం నీటితో కలిపి కడుక్కుంటేకూడా మంచిదే నంటారు. పై విధంగా చేసినందువల్ల గుణం కనిపిస్తే (పత్రికద్వారా) తెలియజేస్తారుకదూ ! క్రమం తప్పకుండా పాటించాలి మరి !

అశ్విని (గొల్లపల్లి)

* * *

ఈ వారం (15—3—63) "అందాలకి చిట్కాలులో" టి. వరంధామ్‌గారు—నిమ్మతొక్కతో పళ్ళను ప్రతిరోజూ రుద్దుతుంటే, దంతాలు తెల్లగా మెరుస్తాయి" అని వ్రాశారు—కాని, మేము సైన్సులో పండ్లకి అతి పుల్లని, తియ్యని పదార్థాలు తగలనీయరాదని చదువుకున్నాము. కాబట్టి ఇటువంటి పనులు చేస్తే 'మంచి' మాట అటుంచి—చెడు, చెరుపు కలుగజేస్తాయి అని అనుకుంటున్నాము.

కుమారి పద్మ (జి. దొంతమూరు)

* * *

"అందాలకు చిట్కాలు" టి. వరంధామ్ (బెంగుళూరు) గారు వ్రాసినది చాలా బాగుంది. కాని నిమ్మరసం వెంట్రుకలకు అంటిస్తే, పులుపువలన వెంట్రుకలు రాలునేమోఅని నా అనుమానము. మరియు పళ్ళకు (దంతములకు) నిమ్మ తొక్కతో ప్రతిరోజూ రుద్దుతూంటే తెల్లగా మెరుస్తూంటవి అన్నారు. పళ్ళకు ఎక్కువ ఈ విధంగా పులుపు తగిలితే, పళ్ళు చాలారోజులు ఉండవని నా తలపు. వరంధామ్‌గారు వ్రాసిన మొదటి నాలుగు చిట్కాలూ బాగున్నవి.

కుమారి వందారపు పార్వతి (సి బి. బళ్ళారి)

## ఏమనుకుంటారు

హైదరాబాదునుండి ఆలంపల్లి విమలాదేవిగార్ని పంపిన విమర్శ యేమీ బాగాలేదు. "పుస్తకం, వనితా, విత్తం పరహస్తం గతం గతం" అని శారద గారు తన వ్యాసంలో వ్రాసినంత మాత్రాన అది స్త్రీ జాతిని అవమానపరిచినట్లు ఎలా అవుతుంది? ఆమె వ్రాసిన దాంట్లో నిజంలేదని విమలాదేవిగారి ఉద్దేశ్యమా ? పుస్తకం మరియొకరి చేతికి వెళితే చింపకుండా తీసుకువచ్చి యిస్తారని యేమైనా నమ్మకముంటుందా ? పరాయి పురుషునిచే బలాత్కరించ బడిన స్త్రీ భ్రష్టకాకుండా ఉంటుందని యేమైనా నమ్మకముందా ? అలాగే ఇతరులకు ఇచ్చిన డబ్బు తిరిగి సవ్యముగా వస్తుందని యేమైనా నమ్మకమున్నదా ? ఇంతకూ శారద గారు ఈ వ్యాక్యాన్ని పుస్తకం విషయంలో వ్రాసినారు కాని, స్త్రీని అవమానపరిచే ఉద్దేశ్యముతో ఆమె యెందుకు వ్రాస్తుంది? ఆమెకూడా స్త్రీయే కదా ?

డి. టి. సీత (రాయపూరు)

## వంటచేయటంలో కొన్ని మెళుకువలు

మహిళలకి వంటచేసేటప్పుడు ముఖ్యంగా జ్ఞాపకశక్తి చాలా అవసరం. జ్ఞాపకశక్తి ఏ కొంచెం తక్కువైనా, ప్రమాదం. వేసిన ఉప్పు రెండవసారి వేయడం, వేసిన కారం తిరిగి వేయడం, ఇలా చేస్తే, వంట మహా "తంటాలు" తెచ్చిపెడుతుంది.

ఆళ్లచెర్వు అన్నపూర్ణా రంగయ్య
(గుంతకల్లు)


* * *

## వంటలు
## చక్కిలాలు

| | |
|---|---|
| బియ్యపు పిండి | 1 అఠాకు |
| చాయమినప్పప్పు | ¼ అఠాకు |
| నువ్వులు | ½ చంచా |
| ఉప్పు | ½ చంచా |
| ఇంగువ | కావలసినంత |
| నెయ్యి లేక వనస్పతి | 1 చంచా |

కావలసినంత నీరు, నూనె.

చాయ మినపప్పుని దంచి, తక్కినవస్తువులతో కలిపి-నీరుకూడా చేర్చాలి. ముద్దగా చెయ్యాలి వేడిచేసిన నూనెలోకి పిండిని చక్కిలాల గొట్టాల ద్వారా నొక్కాలి. 'చుయ్' మనే శబ్దం ఆగేదాకా వండాలి. సరిగ్గా వండితే చక్కిలాలు తెల్లగా ఉంటాయి. ఎర్రబడితే కొంచెం చెడినట్లే ! ★



# హరివంశము

## ఉజ్జయినీ పర్వం-17

మహాకాళనాథుని యాలయమునందు కళ్యాణ మండపమున్నది. అది దేవాలయమునందుగాక దేవాలయముకన్న వేరుగ, పెండ్లిండ్లు, పేరంటములు జరుపుకొనుటకు వీలుగా నిర్మింపబడినది. వామాక్షి సుదాముల వివాహము నచ్చట జరుపవలయునని నిశ్చయించిరి. నిశ్చయించినదే తడవుగ మహారాజు లచ్చట విశాలమైన యావరణము నందంతటను పందిళ్లు వేయించుటకు, ఆ పందిళ్లకు చాందినీలు కట్టుటకు, ఆ చాందినీల నుండి ముత్యములతోడి, రత్నములతోడి నిర్మితములయి యట్టి సందర్భములయం దలంకారముల వ్రేలాడ కట్టుటకయు రాజ భాండారమును దాచబడియున్న బహువిధ పక్షి మృగాకారములతోడి యున్న యలంకారములను వ్రేలాడదీయించుటకు ఆజ్ఞలు చేసిరి. అన్నియు నట్లు జరిగినవి. ఆ వ్రేలాడదీయవలయునా యలంకారములు పక్షి మృగాకారాకృతులే కాక, మరియు బహ్వాకృతులు కలవిగా గూడ నున్నవి. అవి ముత్యములతోడ, రత్నములతోడ చేయబడినను విచిత్రములైన కాచ—సామగ్రి నుపయోగించి బహువిధ వర్ణ కిమ్మీరితముగ నిర్మింపబడినట్లుండెను. పందిళ్లలో రత్నములతోడి దీపములను కాచ—స్ఫటికముల యందుంచి పెట్టగా, ఆ దీపముల కాంతులు ప్రసరించి, ఆ వ్రేలాడదీయబడిన యలంకారములు ధగాధగా మెరసి, తళతళగా కాంతులు విరిసి, హరికార్ముకములొక కొన్ని వందలు మిలమిలలుగా మెరసినట్లుండెను. పెండ్లివారు సప్తమినాటి సాయంత్రమునకే తరలి వచ్చిరి. ఊరిలోని బ్రాహ్మణిక మంతయును పెండ్లివారే. ప్రత్యేకమైన పల్లకిలో పెండ్లికొడుకు ముందు రా, వెనుక బండ్లమీద, మహారాజులు తమకు దయచేయించియున్న శిబికాది వాహనముల మీద తరలివచ్చిరి. అందరికిని పందిళ్లయందే విడుదు ఏర్పాటు చేయబడినవి. ఆ బ్రాహ్మణులతో, ఆ పెండ్లి సందడితో నా పందిరి యంతయు శివుడి పెండ్లికి వచ్చిన దేవతలతో, దేవతలు చేసిన సందడితో హిమవంతుని గృహమువలె ప్రకాశించినది. పార్వతీదేవికి హిమవంతునివలె వామాక్షికి సాందీపని కన్యాదాత యైనాడు. పెండ్లివారు రాగానే, ఆయన భార్యా ద్వితీయుడై, శ్రీకృష్ణ సహిత యాదవ కుమార పరివృద్ధుడై పానకపు కావిండ్లతో వచ్చి తత్కాల సముచితములైన సదాచారముల నన్నింటిని నడిపించినాడు. శ్రీకృష్ణదేవుడు సుదాముని చేతిలో పానకమును పోయుచు "ఆచార్య! గృహస్థాశ్రమ మీ పానకము వలె నుండు" నని మందహాసము చేసినాడు. ఆ పానకమునందు బెల్లముతో పాటు, నింత మిరియపు పొడియు గూడ మిళితము చేయబడినది. బంగారపు బిందెలతో నది తేబడినది. శ్రీకృష్ణదేవు డందిచ్చిన పానకమును పుచ్చుకొనుచు, **ఆయన యన్న మాటలను వినుచు** సుదాముడును మందహాసము చేసెను. ఆ మందహాస మెట్లున్నదనగా, వసంతకాలము రాగా, మామిడి చెట్టు అతిపూర్వము రాలిపోయిన ఆకుల స్థానమున తన ప్రాణశక్తిని నింపి ఎఱ్ఱని లేత చిగుళ్ల నడుమ తెల్లనివి, మకరందము సొలుకుచున్నవి, నైన పువ్వులను విరిసినట్లున్నది.

"శ్రీకృష్ణ! ఆశ్రమ ధర్మము సంతయు తెలిసిన వానివలె మాటలాడుచున్నావు" అనినాడు సుదాముడు.

శ్రీకృష్ణదేవు డాతని వంక నప్పుడు విచిత్రముగా చూచినాడు. విచిత్రముగ మందహాసము చేసినాడు. ఆచార్య సాందీపని దిక్కై "ఆచార్య!" అని సంబోధించినాడు. మరల గట్టిగ నవ్వినాడు. "సుదామ! ఏమో అనుకొన్నాను. ప్రాడ్వివాకునకు వలె ప్రశ్నించితివి. ఏమి చెప్పమందువు. నీవు మా మందల నెప్పుడును రాలేదు. అచ్చట నేడు సర్వ ఆశ్రమ ధర్మముల సంగతియు నెరిగితి నయ్యా! మరి నేను గాక, ఆ ధర్మము నెవ్వ రెరుగుదురు. అది ఎట్లుండు నందువు? ఈ పానకము వలె నుండును. బంగారపు బిందెలలో పానకమును నింపినట్లుండును. అందుకే నే నట్లంటిని!.." అనినాడు.

"భగవాన్! నేను బంగారము ముట్టను" అనినాడు సుదాముడు.

"ఇప్పు డట్టులే యుందువు. తరువాత దాని నెరుగుదువు" అనినాడు శ్రీకృష్ణుడు.

"భగవాన్!"

"సుదామ!"


"నేను నట్టి కుచేలుడనయ్యా!

"నా హృదయముపై లక్ష్మి యున్నదందురు. నీవు నా హృదయములోని వాడవు" అనినాడు శ్రీకృష్ణుడు.

"అహో బత!" అనినాడు సుదాముడు.

అతని ముఖమున ఆనందమో, ఆనందముతోడి విషాదమో, నదియును నిదియును కాని మరి యే భావమో ప్రకాశించినది. అత డట్టులే శ్రీకృష్ణదేవుని ముఖమును తిలకించుచు నుండి పోయెను. అచ్చట నున్నవారి కెవ్వరికిని వారి సంభాషణ మర్థమైనదో! ఆచార్య సాందీపని మందహాసము చేసెను. ఆచార్యాణి శ్రీకృష్ణుని చూచి "తండ్రీ! నీవుండగా వాని కేమి కొదువరా?" అనెను. ఆచార్య సాందీపని ఆమెను విచిత్రముగా చూచి, "అమాయకురాలు" అనుకొనెను.

ఆ రాత్రి సుదాము డేమి కలలు కనెనో, అతనికి సుఖనిద్ర లేదు. రాత్రి ఏ నడిజామునో లేచి పరమశివుని ఆలయ ప్రాంగణమున ప్రవేశించెను. అతని కా రాత్రి ఆ ఆలయము విచిత్రమై కన్పించెను. ఆ ఆలయ మెప్పటివలె లేదు. ఏదో విచిత్ర కాంతు లా ఆలయాంతర్భాగమున నుండి బహిర్గతము లగుచుండెను. ఆ కాంతు లతిలోకములు. తాను వానిని చూచుచు చూడలేక పోవుచున్నానని యాత **డనుకొనుచుండెను. ఆ కాంతులు తన్ను దరి చేరనీయనివిగా యున్నవనుకొనుచు, వానిచేత** నాత డాకర్షింపబడుచుండెను. పరమశివుని నేమి కాంతులు పార్వతీదేవి మందహాస సంకలితములై ఆనందభూమి కాస్పదములై, ఆది దంపతుల ప్రణయ రేఖా సౌభాగ్యసుందరములై, నవ వసంతవేళా సమాసాదిత సర్వ సౌందర్య సుషమా మంథరములై, శ్రీకృష్ణదేవుని మందహాసములవలె, తాను వినని ఆయన వేణుగాన మాధుర్యమువలె, గంగా యమునా నదీ సంగమ వేళా తరంగిత జలబిందు సంతాన వశ స్వరతాడ్యమాన డిండీర బృందములు పరమశివుని శిరఃకోటీరవాసి అర్ధచంద్రముని చల్లని కాంతులలో మరియు తెల్లనై, విచిత్ర నీలవర్ణ సంకలితములై ప్రకాశించెను. అది వెన్నెల కాదు. అందులో కించిత్ చిత్ర కవోష్ణధార యున్నది. అది ఎండ కాదు. అందులో కించిద్విచిత్ర శీతలతా భాగ్య మున్నది. సుదాము డా కాంతులలో ముందునకు కదిలెను. ఎదురుగా దేవాలయ ద్వారములు, మూసియున్నవో, తెరచియున్నవో తెలియుటలేదు. ఆ కాంతు లా ద్వారముల యందలి రంధ్రముల నుండి కదలి వచ్చుచున్నట్లున్నవి. సుదాము డా ద్వారములను దాసెను. రంధ్రముల గుండ చూచెను. అతని కన్నులు ఏమి చూచుచున్నవి. అతడు పులకిత సర్వ శరీరుడయ్యెను. అతని ఆత్మ గూడ పులకించినట్లయ్యెను. అతని శరీర మాతనికి తెలియలేదు. అతని కన్నులు చూచిన దృశ్యమేదో, అది ఇదమిత్థమని చెప్పరానిదివలె నున్నది. అతనికి విచిత్ర పారవశ్యము ప్రాప్తించెను. అతని ఆత్మకు జాగృతి, అతని శరీరమునకు ప్రళయము సంభవమయ్యెను. అతడు అచ్చటనే, ఆ పారవశ్యములో మునిగి, హృక్క్షోపరతిని పొందిన రోగి వలె సమాధియందు జొచ్చెను. ★



# మనమూ - మన దేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

## జీర్ణాశయ వ్రణములు చికిత్స: రెండవదశ

గతవారం, జీర్ణాశయ వ్రణముల తీవ్రస్థితిలో ఇవ్వవలసిన ఆహార క్రమమును కొంత చర్చించాను. తేలికగా జీర్ణమయ్యే ఆహారం తరచు ఇవ్వడం ఒక చికిత్సలో ఒక భాగం. ఏసిడ్ స్యందనం తగ్గించడానికి, తరంగచలనం తగ్గించడానికీ, ఆహారం తేలికగా జీర్ణం కావడానికీ ఆహారానికి ముందూ వెనుకా, కొన్ని ఔషధముల వాడవలసి ఉంటుంది. ఆ ఔషధములను వాటిని వాడే విధానమును నిర్ణయించవలసినవారు వైద్యులు. కాని ఆ ఔషధముల స్వభావమేమిటో, అవి ఏ కార్యమును సాధిస్తవో రోగి తెలుసుకున్నప్పుడు, చికిత్స చాలా బాగా సాగడానికి వీలుంటుంది. ఆ విషయం ఔషధచికిత్స వివరిస్తున్నప్పుడు చర్చిస్తాను.

జాగ్రత్తగా ఆహారమూ ఔషధాలూ తీసుకుంటే అల్సరు తీవ్రస్థితి దాటి మానడం ఆరంభిస్తుంది. నొప్పి చాలావరకు తగ్గిపోతుంది. నొప్పి తగ్గినంతమాత్రాన అల్సరు మానిందనుకోరాదు. అది రెండవ దశలోకి వచ్చిందని మాత్రమే భావించాలి

రెండవ దశలో గంట గంటకు ఆహారం ఇవ్వవలసిన అవసరం లేదు. కేవలం ద్రవాహారం మాత్రమే ఇవ్వవలసిన అవసరమూ లేదు. రెండు గంటలకు ఒకసారి ఆ ఆహారం ఈ క్రింది మార్పులతో ఇవ్వవచ్చును.

మొదటి ఆహారం. పాలు అధికంగా ఉన్న టీ ఇవ్వవచ్చును.

8 గంటలకు టీ గాని కొద్దిగా కాఫీ కలిపిన ఓవల్టిన్ గాని ఒక కప్పు, సగం ఉడకబెట్టిన ఒక గ్రుడ్డు, జావ, గింజలు లేని ద్రాక్ష పళ్ళు మెత్తగా రుబ్బి దానితో తయారుచేసిన పూరీ, పాలు, తగినంత పంచదార.

పాను రొట్టె లేక ఉప్పుబియ్యం అధికంగా వేసి చేసిన ఇడ్లీ. ఒక చెంచా వెన్న. దానితో జామ్ గాని, తేనె గాని తీసుకోవచ్చును.

10 గంటలకు, ఓవల్టిన్, బోరన్‌విటా కలిపిన పాలు ఒక కప్పు, బిస్కట్లు లేక పాను రొట్టె.

12 గంటలకు. పచ్చి బటాణీలు, చిక్కుడు గింజలు, బీట్‌రూట్, కేరట్, బంగాళాదుంపలు, చితకకొట్టి చేసిన పూరీ, వేయించిన బియ్యం మెత్తగా వండిన అన్నం. ఒక గ్లాసు పాలు (8 ఔన్సులు), ఉడికించిన ఏపుల్‌పండు లేక అరటి పండు.

మాంసాహారులు: కోడిపిల్ల మాంసము సజ్జ సజ్జగా నరికినది కాని, మంచినీళ్ళలో పెరిగే చేపలూ, లివరు, లేత జంతువుల మాంసము గాని మసాలా లేకుండా తీసుకోవచ్చును. మీగడ, చీజ్, నెయ్యి, వెన్న పై ఆహారములకు చేర్చవచ్చును. పాలుగాని పాలతో తయారుచేసిన ఆహార పదార్థములు గాని తీసుకోవచ్చును.

మధ్యాహ్నం రెండు గంటలకు పాలు గాని, కొద్దిగా టీ, ఓవల్టిన్ కలిపిన పాలుగాని కాల్చిన కాసురొట్టె ముక్కలు, గోధుమ పూరీలు, వెన్న, జామ్, తేనె, ఇష్టానుసారం చేర్చి తీసుకోవచ్చును. రాత్రిభోజనం, మధ్యాహ్నం భోజనంలాగే, మెత్తనివి పీచు పదార్థంలేనివి అయిన సొర, బెంగుళూరు వంకాయలు వంటి కూరలు మెత్తగా వండి తీసుకోవచ్చును. పోపులూ, తాలింపులూ, వేపుడులు ఉండరాదు. రుచికి, ఉప్పు చేర్చుకోవచ్చును. గోధుమ పూరి, చీజ్ (Chease), చేర్చవచ్చును. చీజ్ వాసన అందరికీ పడదు. అది అందరికీ అరగదు. కాని అత్యల్ప పరిమాణములో శక్తినీ, పుష్టినీ ఇచ్చే ఆహారములలో అది ఒకటి.

రాత్రి పది గంటలకు రెండు బిస్కట్లు, ఒక కప్పు పాలు.

అర్ధరాత్రి ఆహారం ఈ దశలో అవసరం ఉండదు. కాని, నొప్పి వస్తే మటుకు ఆహారమూ, ఔషధములూ తీసుకోవలసి ఉంటుంది. సాధారణంగా నొప్పి ఒక టైముకు వస్తుంది అది గమనించి ఆ సమయానికి ముందే రోగిని లేపి, పాలు ఇస్తే నొప్పి రాకపోవచ్చును.


ఏ రోగిలో ఏ దశ ఎంతకాలం ఉంటుందో నిర్ణయించడం కష్టం. అనుభవమునుబట్టి ఆహారాదులు నిర్ణయించవలసి ఉంటుంది. డోనవాన్ (క్రాన్?) అనే అమెరికన్ నిపుణుడు కనీసం సంవత్సరమైనా ఆహార చికిత్స అవసరమని భావిస్తున్నాడు.

కొంతకాలం నొప్పి రాకుండా పోయిన తరువాత ఈ క్రింది ఆహార పదార్థములను, జీర్ణశక్తినీ, వాటి కేలరీ విలువలను, వాటిలో విటమిన్ లవణముల పరిమాణములనూ, రుచి భేదములనూ ఆహార సాంప్రదాయములనూ బట్టి తీసుకోవచ్చును. గోధుమపిండితో చేసిన పూరీ, చపాతీ వంటి వస్తువులు, బార్లీ, వేయించిన బియ్యంతో తయారయిన అన్నం, ఇడ్లీ, కారన్‌ఫ్లేకులు, పాలు, మీగడ, వెన్న, చీజ్, తీయని పెరుగు, గుడ్లు, తేనె.

పచ్చి బటాణీ గింజలు, ఫ్రెంచ్ బీన్స్, చిన్న చిక్కుడుగింజలు, బీట్‌రూట్, కేరట్, బంగాళా దుంపలు, పీచుపదార్థంలేని, పొట్ల, సొర, వంటి దేశవాళీ కూరగాయలు, మెత్తగా, గుజ్జుగా వండినవి, బేరిపళ్ళు, పీచెస్, (Peaches) ప్రూన్సు (Prunes) ఏపిల్, బాగా పండిన అరటి పళ్ళు, నారింజ, ద్రాక్ష, టొమాటో వంటి పళ్ళు. పళ్ళరసం కొందరికి పులితేపులు కలిగిస్తుంది. తత్వానికి పడినప్పుడే దానిని వాడాలి. పాను రొట్టె, రస్క్, క్రేకర్, సేమియా వంటి వస్తువులు.

మాంసాహారులు: గొర్రె, మేక, పిల్లల మాంసము, లివరు, కోడిపిల్ల మాంసము, వాటిలో ఉండే కొవ్వు తీసి వాడవచ్చును. మంచినీళ్ళలో లభించే చేపలు కూడా వాడవచ్చును. నరములను ఉద్రేకింపజేసే పానీయములన్నీ విసర్జించడం అవసరం.

45 వ పేజీ చూడండి



ఎందుకలా కంగారుపడ్తావ్? చుట్ట నుసి దానంతటదే రాలాలి గాని విదల్చకూడదు.



ఉదయభానుని శ్వేతకిరణాలు వెచ్చ వెచ్చగా ప్రసరించి మంచును పటాపంచలుచేసి ప్రపంచానికి నూతనోత్సాహం కలుగ జేస్తున్నాయి. రాత్రి నిద్రవల్ల కలిగిన బద్ధకాన్ని, శీతాకాలపు రాత్రి చలి మూలంగా కలిగిన వణుకునూ మెల్లిగా వదుల్చుకొని ప్రపంచం కొత్త రోజులోకి ప్రవేశించింది.

ఉదయం ఏడు గంటలు కావస్తోంది......

అప్పుడే తిరిగి ఇంటికొచ్చిన కోటేశ్వరరావుగారు బావి దగ్గర కాళ్ళు కడుక్కొని, నోటిలో వదురు పుల్లతో వక్కనేవున్న గేదె కొట్టంలోకివెళ్ళి గేదె ముందు ఇంత గడ్డి వడేశారు. అది గడ్డి నములుతూ వుంటే ఆమె ప్రేమతో దాని శరీరం నిమురుతూ నిల్చున్నారు. ఇంటిల్లిపాదికీ పాలు, వెన్న, పెరుగుకూ ఆధారమయిన జీవి యిది.

"త్వరగా ముఖం కడుక్కోవటం పూర్తి చెయ్యి నాన్నా అవతల కాఫీ చల్లారిపోతోంది" ఇంట్లో నుంచి ఆయన ఆఖరి కూతురు సరోజ కేక వేసింది.

"ఇదుగో తల్లీ, అం పోయింది. వస్తున్నా" అంటూ, ఆయన నోట్లో పుల్లను అవతల పారేసి, గొట్టుపై కప్పులోనుంచి చిన్న తాటాకును తుంపి మళ్ళీ బావి దగ్గరకొచ్చి చేదతో నీళ్ళు తోడుకొని **ముఖం ప్రక్షాళన చేశాడు.**

కోటేశ్వరరావుగారు ముందు వసారాలోకి వచ్చి, తువ్వాలుతో ముఖం తుడుచుకొంటుండగానే సరోజ గాజు గ్లాసుతో చిక్కటి కాఫీ తెచ్చి యిచ్చింది. ఆయన గ్లాసు అందుకొని, మంచం వాల్చుకొని కూర్చుంటూ, "ఇంకా సుందరం లేవలేదుటే" అన్నాడు.

వెనక్కి తిరిగి వెళ్ళిబోతున్న సరోజ తండ్రి మాటలు విని, గిర్రున ఇటు తిరిగింది. ఆ తిరగటంలో ఆమె పొడుగాటి జెడ వెళ్ళిన ముందుకొచ్చి పడింది. జెడను మళ్ళీ వెనక్కి వేసుకొంటూ, ఆమె, "అన్నయ్య ఇంకా లేవలేదు నాన్నా. ఇవ్వాళ సెలవుటగా" అన్నది సన్నటి మధురమయిన కంఠంతో.

"సెలవయితే మటుకేమిటి? వాడిని లేపి ఒక గ్లాసుడు కాఫీ ఇవ్వు అసలు వా పిచ్చిగాని, ఈపాటికి అమ్మాయి వాడికి కాఫీ ఇచ్చేఉంటుంది. అది తాగి, మళ్ళీ పడుకొని ఉంటాడు" అన్నాడాయన నవ్వుతూ. అంతన "అమ్మాయా" అని కోడలు వళినిని [illegible] ఉంటాడు

తండ్రి చెప్పినది ఆమోదించినట్టుగా సరోజ ఒక చిరునవ్వు నవ్వి, ఇంట్లోకి వెళ్ళింది. ఆమె నవ్వినపుడు బుగ్గలమీద పడిన గుంటలు ఆమె అందా**[illegible] కళ తెచ్చినాయి. కోటేశ్వరరావు వెళుతున్న**


కూతురివేపే చూస్తూ, "దీన్ని ఎవరి చేతులలో పెట్టవలసి వస్తుందో? ఒక్క సంగతిమటుకు నిజం. ఇది ఎవడికి దక్కినా, వాడు సుఖ పడతాడు. ఇది అజాత శత్రువు. అందుకనే సుందరంతో 'మనకు పెద్ద సంబంధాలు వద్దురా. మనం తూగలేము. బుద్ధిమంతుడూ, చదువుకొన్నవాడూ ఎవరయినా మీ కానిస్టేబుల్సులోవుంటే చూడరా' అని చెప్పాను" అనుకొన్నాడు మనస్సులో.

కోటేశ్వరరావుగారు ప్రభుత్వోద్యోగంచేసి, పింఛను పుచ్చుకొంటున్నారు. ఉద్యోగంలో సంపాదించి మిగిల్చిందేమీలేదు. ముందు పుట్టిన ముగ్గురూ ఆడపిల్లలే కావటంచేత ఆయన సంపాదన వాళ్ళను ఇంటినుంచి పంపించటానికే సరిపోయింది. ముగ్గురు ఆడపిల్లల తరువాత పుట్టిన వాడవటంచేత సుందరరావు చాలా గారాబంగా పెరిగాడు. ఇతడి దురదృష్టంకొద్దీ ఇంటర్మీడియేట్ చదువుతుండగా తండ్రి రిటైరవటం, ఆ ఏడే తల్లి పోవటం, ఇతడి మనస్సు వికలమయి ఆ ఏడు పరీక్ష తప్పటం అన్నీ వరుసక్రమంలో జరిగాయి. కోటేశ్వరరావుకు కొడుకుని కనీసం బి ఎ వరకయినా

42 వ పేజీ చూడండి

# జీవిత సంగీత

రామలక్ష్మి



"ఇక నిద్రపోరా బాబూ! నీతో పడలేకుండా ఉన్నాను." మీనాక్షి విసుగును వ్యక్తంచేస్తూ పదిగంటలు దాటుతూన్న గడియారాన్ని చూచింది. నిద్రలోనుండి లేచినందువల్ల ఎర్రగా ఉబ్బి ఉన్నాయి కళ్లు. ఆ గదిలో ఒకవైపు దూలాల మీదినుంచి క్రిందికి వ్రేలాడుతున్న ఉయ్యాల మంచంలో తెల్లటి పరుపుమీద అయిదారేళ్ల అబ్బాయి ఎందుకోసమో మూరాయిస్తూ కూర్చుని ఉన్నాడు. పడుకుంటావా? తన్ననా? అన్నట్లు చూసింది మీనాక్షి.

తిన్నగా పరం వేసుకుని కూర్చున్నాడు అబ్బాయి

"నాకు నిద్ర పట్టట్లేదే!" అన్నాడు అర చేతితో కాలి బొటనవ్రేలిని రాసుకుంటూ.

"ఎందుకేమిటి?" అన్నది మీనాక్షి.

"అన్నట్టు నీ కోసమని పాలు కాచి ఉంచాను—మరచిపోయాను. తెస్తానుండు." అల్మారా వైపు వెళ్లబోయిన మీనాక్షి పాదాలకు బంధాలు వేశాడు:

"నా కొద్దు—ఒద్దు! పాలు నా కిష్టంలేదు." గోలచేశాడు.

"పోనీ, మెల్లగా ఊపుతాను హాయిగా పడుకో—ఊఁ. బంగారు దొరవి కదూ!" అన్నది మీనాక్షి లాలిస్తూ. సమాధానం చెప్పకుండా ఆమె చీర అంచువైపు చూస్తున్నాడు బాబు కళ్లు ఆర్పుతూ తెరుస్తూ. చివరకు గుటక మింగి ఏదో చెప్ప డానికి ఉద్యుక్తుడైనంతలో మీనాక్షి వాణ్ణి బల వంతంగా పరుపుమీదకు ఒత్తిగించి ఉయ్యాల ఊపడం మొదలెట్టింది

ఎదుగుతున్న కుర్రవాడు—వేరే పక్క వేయిం చాలి ఇకనుంచి. ఉయ్యాలలో స్థలం చాలక వీడికి **నిద్ర పట్టడంలేదు. అసలు నిద్ర కవకాశం** లేకుండా చేస్తున్నాడు అనుకున్నది మీనాక్షి మగ తగా ఆవులిస్తూ.

"అమ్మా!" మెల్లగా పిలిచాడు అబ్బాయి. వాడి చిన్నారి మొహంమీదకు వంగి అనునయంగా అడి గింది.

"ఊఁ—ఎందుకు నాన్నా?"

"నాకు పాట కావాలి."

"పాటా?" మీనాక్షి ఆశ్చర్యంనుంచి తేరుకొన టానికి ఒక నిముషం పట్టింది. ఇంతసేపటి వరకూ జరిగిన మారాం ఎందుకో అర్థమయింది కాబట్టే ఆమెకు ఆ ఆశ్చర్యం వెనువెంటనే నవ్వూ వచ్చింది

"పిచ్చి తండ్రీ! ఇప్పుడు పాటేం వాచి వస్తుం దిరా బాబూ! పడుకో!—రేపు పాడతాగా ...."

"ఊఁహూఁ." చేత్తో జుత్తు చెరుపుకున్నాడు.

**87 వ పేజీ చూడండి**

## డేవిడ్ ఎట్రిక్:

# జంతువులు ఆలోచించగలవా?

(గత సంచిక తరువాయి)

**ఒక తేనెటీగ తుట్టెకి తేనె తీసుకు రాగానే మధువుని ఎక్కడో ఒకచోట పడేసి విశ్రాంతి తెళ్లిపోదు. ఈమధ్య చేసిన పరిశోధనలవల్ల కొన్ని కొత్త విషయాలు తెలిశాయి.**

నేలమీద ఒక చక్కటి బొమ్మ గీస్తుంది. దీనిని బట్టి తక్కినవాటికి తేనె ఎక్కడుందో, ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది.

ఎనిమిది సంఖ్య ఆకారంలో ఎన్నోసార్లు డాన్సు చేస్తుంది. ఈ సంఖ్య తేనె తీసుకు వచ్చిన వైపుకి సూచిస్తూ ఉంటుంది సంఖ్య ఎన్నిసార్లు 'వేస్తే' తేనె అంత దూరంనుంచి వచ్చిందన్నమాట!

తక్కిన ఈగలు నాట్యం చేస్తున్న ఈ తేటి చుట్టూ మూగి దాని కదలికలవల్ల సమాచారం తెలుసుకుని వెళ్లవలసిన దిక్కుగా ఎగిరిపోతాయి.

అంటే వివేకానికి సంబంధించిన విషయం ఒక తేనెటీగ నుంచి మరొకటి గ్రహించినదన్నమాట.

జంతువులు ఆలోచిస్తాయా? ఈ సాక్ష్యం అంతా చూస్తే నిజంగానే ఆలోచిస్తాయని నమ్మవలసివచ్చేట్లుంది. గుర్రాలు లెక్కలు చెయ్యటమేమిటి, కోతులు బొమ్మలు గియ్యట మేమిటి, మిడతలు 'సెక్సు' విషయాలు గంటలకొలదీ మాట్లాడటమేమిటి, మిణుగురు పురుగులు తమ కాంతి సంజ్ఞలవల్ల ప్రేమ వ్యక్తపరచట మేమిటి— ఇదంతా నమ్మవలసిన సాక్ష్యమే.

అసలు కొందరు శాస్త్రజ్ఞులు, మనశ్శాస్త్ర వేత్తలు అంటారు: ఈ జంతువులు శాస్త్రవేత్తలనే పరీక్ష చెయ్యటం లేదుగదా, అని.

ఒక పరిశోధన ఉన్నది: మెట్లు కట్టిన చక్రం మీద ఎలుకని గాని, ఉడతలని గాని నుంచోపెడితే కంగారు పడిపోయి మెట్లని తొక్కుతూ, చక్రం తిప్పుతూ ఉంటాయి. నెబ్రాస్కా యూనివర్సిటీలో ఒక పరిశోధకుడు ఒక ఎలుకని ఇటువంటి చక్రం మీద పెట్టి బయటకు వెళ్లి తిరిగి వచ్చాడు. వచ్చేసరికి ఎలుక చక్రంపక్కనే పడుకుని కాళ్లతో చక్రాన్ని తిప్పుతున్నది!

ఇలాగే మరొక పరిశోధకుడు ఒక గదిలో చింపాంజీకి పరీక్షపెట్టి దాని ఏకాగ్రతకి భంగం వస్తుందేమోనని బయటకు వెళ్లి, లోపల ఏమి జరుగుతున్నదో తెలుసుకుందామని తలుపులో కన్నానికి దగ్గరగా కన్నుపెట్టి తొంగి చూశాడు

**అదే కన్నంలో నుంచి ఇవతలకి చూస్తున్న కోతి కన్ను ఎదురయింది! ఇతన్నే ఈ కోతి అరగంటకి పైగా చూస్తున్నదని గదిలో పెట్టిన కెమెరావల్ల తెలిసింది!**

కోస్టారికా తీరంమీద తమారియా అనే చోట ఒక ముసలి గాడిదని బండీ లాగేందుకు వాడేవారు. రోజూ ఒక కొండమీదనుంచి కిందకి బండి లాగుతూ వెడుతూ కనిపించేది. ఆ ఊరికి వచ్చిన వారిలో కొందరు దానిని చూసి జాలిపడి 'లెమనేడ్' పానీయం కొని ఇచ్చేవారు! గాడిద యజమానితో దాని జీను మరీ బిగువుగా, చర్మంలోకి కోసుకుపోయేట్లు ఉన్నదని మందలించేవారు.

ఊరివారికి మాత్రం తెలుసు. ఆ గాడిద కూల్ డ్రింక్స్ అమ్మే చోటికి వచ్చి లెమనేడ్ కోసం ఒక్కొక్క మనిషి దగ్గరికీ వెళ్లి ముట్టెతో వారిని 'పలకరించేది.'

ఎలాగో కాని, ఇంగ్లీషు మాట్లాడేవారి వద్దకే వెళ్ళేది.

**కాని-ఆలోచనా? నిపుణులలో చాలా మంది ఇదిమాత్రం వీలుకాదు అంటారు.**

జంతువులలో ఆలోచనవలె కనిపించేది నిజానికి అలవాటు, అని వీరి అభిప్రాయము. అందులోనూ ఆహారానికి సంబంధించిన అలవాటు అయితే తొందరగా అబ్బుతుంది. వాటి స్వభావాలే అంత. కాని ఈ స్వభావాలు ఏవిధంగా 'పనిచేస్తాయో' మనకి ఇంకా తెలియదు.

ఆలోచన విషయమే వేరు. ఆలోచనకి వివేకం అవసరం. ఈ నిపుణుల అభిప్రాయంలో మానవుడికే మాత్రమే ఈ వివేకం ఉన్నది.

ఎంత తెలివిగల కుక్క అయినా అంతే అంటారు వీరు.

తేనెటీగ నాట్యం గురించి చెప్పినా పెదవి విరిచేస్తారు. "ఎప్పుడూ ఈ కథలో చెప్పినట్లు నాట్యం చేస్తూండకపోవచ్చు" అన్నాడు కేంబ్రిడ్జి యూనివర్సిటీకి చెందిన డాక్టర్ థార్ప్.

"అసలు ఎప్పుడూ లక్ష్యం అనేది లేకుండా ఇటూ అటూ తిరుగుతూ ఉంటుందేమో!" అన్నాడు ఆయన.

'మీ కుక్క నిజంగా అంత తెలివిగలదా?' అని అడుగుతారు ఈ నిపుణులు. కొన్ని సమయాలలో ఎముక ముక్కలు పాతిపెట్టి ఎక్కడ పాతిపెట్టిన సంగతీ మరిచిపోవడంలేదా?

ఇంటికి తిరిగివస్తే హడావుడి చేసేమాట నిజమేకాని దానికి తెలియకుండా వచ్చి ఒక కుర్చీలో కూర్చుంటే మిమ్మల్ని గమనించను కూడా గమనించదేమో!

బాధ, అలక్ష్యం అంటే దానికి తెలుసా? ఫోటోలు చూపిస్తే గుర్తుపట్టగలదా?


'వీల్లేదు!' అంటారు ఈ నిపుణులు. కుక్కలకి తెలివి తక్కువ. పిల్లులకి స్వార్థపరత్వం ఎక్కువ. పావ్లొవ్ చెప్పినట్లు, జంతువులలో వివేకం అసలు అలవాటు.

కాని కొందరు నిపుణులు ఈ సిద్ధాంతం ఒప్పుకోరు. ఎలుకలు ఆహారం కోసం గడియవేసిన తలుపులు (చిన్నవి) తీస్తాయి. దానికి వివేకం అవసరం అంటారు.

**చింపాంజీ చిత్రకారుల కళని అంత తక్కువగా తీసివెయ్యరు. కొన్ని సంవత్సరాల క్రితం కోతుల చిత్రప్రదర్శన చేశారు అప్పుడు. డా. జూలియన్ హక్స్లీ ఇలా అన్నారు.**

"ఇదంతా ఒక పెద్ద తమాషా అనుకుంటున్నారు

—35వ పేజీ చూడండి



# మన[illegible]

ఆదివిష్ణు



(గత సంచిక తరువాయి)

విశాఖనుండి యింటి కొస్తూండగా—రాధనీ, మాస్టార్నీ చూడాలనిపించి ఆ ఊళ్లో దిగాడు. మాస్టారింటికి వెళ్లాడు. ఆ యింటి తలుపులు మూసి ఉన్నాయి. లోపలనుండి సన్నగా మూలుగూ, దగ్గూ వినిపిస్తున్నాయి.

"మాస్టారూ!" తలుపు తట్టి పిలిచాడు. మొదటి పిలుపుకి సమాధానం రాకపోవడంతో, మరో మాటు గట్టిగా పిలిచాడు.

"లోపలికి రండి" మాస్టారు నెమ్మదిగా అన్నారు.

మంచంమీద అంటిపెట్టుకునున్న మాస్టార్ని చూడగానే శంకరం ఉలిక్కిపడ్డాడు. గబగబా ఆయన—దగ్గరికెళ్లి అడిగాడు.

"జ్వరమా, మాస్టారూ?"

శంకరాన్ని చూడగానే ఆయన ఆశ్చర్యపోయాడు. తర్వాత మూలుగుతూనే! అన్నారు :

"అవున్నాయనా ?"

"నాకు ఉత్తరం రాయలేదే ? నా ఉత్తరాలకి ఒకదానికూ్కడా జవాబివ్వలేదేమండి ?"

"బాగా చదువుతున్నావా ? యూనివర్శిటీ వాతావరణం ఎలా ఉంది నాయనా ?"

"రాధ కనిపించడం లేదేమండి ?

ఆ మాట విని, తన తల పక్కకు తిప్పుకు అన్నారు:

"వెళ్లిపోయింది."

"ఎక్కడికి ?"

"అత్తవారింటికి. ఆడపిల్లకదు నాయనా ! వాళ్ల గమ్యస్థానం అదే మరి."

"మాస్టార్గా." ఆయన ధోరణి మొదట అర్థం కాలేదు శంకరానికి.

"అవున్నాయనా .... రాధ కాపురం చేస్తోంది ... నువ్వు .... రాధ కోసమే వస్తే వెళ్లిపో ...."

శంకరం అచేతనుడై పోయాడు. కాసేపటి వరకూ ఏమీ మాటాడలేకపోయాడు.

"ఇలా ఎందుకు జరిగింది ?"

"విధి నాయనా !"

"కాదు; మోసం; పచ్చి మోసం. మీరంతా ..."

"నిన్ను చూస్తూంటే జాలిగా ఉంది. చాలా ఊహించుకుని .... యిప్పుడు ...."

"రాధ ఈ పెళ్లికి ఒప్పుకుందా మాస్టారు ?"

"ఏం చేస్తుంది .... నామాట కాదనేందుకు అధికారం ఆ పిల్లకు లేదు....."

"ఈ మాట మీ రెలా అనగలుగుతున్నారు ?"

"నన్ను విసిగించకు శంకరం ! ప్రశ్నించటానికి నీకే అధికారమూ లేదు ... రాధ—పెళ్లి విషయం మరచిపో .... ఇంకేదైనా మాటాడాలని ఉంటే మాటాడు. లేదు .... వెళ్లిపో ...."

శంకరం ఆ ఇంటి నుండి వచ్చేశాడు ఆ రాత్రి బండికే యింటికి బయలుదేరాడు. ఇంటికొచ్చిన తర్వాత నాన్నతో ఈ విషయం చెప్పాడు...

"నాకూ మొన్ననే తెలిసింది శంకరం! బహుశా .... మాస్టారికి నిన్ను అల్లునిగా స్వీకరించటానికి ఇష్టంలేదు కాబోలు. ఆవాడుకూడా అదే ధోరణిలో చెప్పారు. అది నీకు చెపితే నువ్వెక్కడ బాధపడతావోనని చెప్పలేదు."


రోజులు మాసాల్లో పడ్డాయి. యూనివర్శిటీ తెరిచి నెల గడిచింది. తండ్రి ఎంత తొందర చేసినా, విశాఖపట్నం వెళ్లలేదు శంకరం. చివరికి తేల్చి చెప్పాడు: "చదువు మానుకున్నానని" ఆ మాటతో జానకిరామయ్యగారు డీలా పడిపోయాడు.

అయిపోయింది; అంతా అయిపోయింది. నూటిగా పోవలసిన శంకరం జీవితం—ఓ కొత్త మలుపు తిరిగింది. అది ఎలాటి పరిణామాలకు దారి తీస్తుందోనని జానకిరామయ్యగారు భయపడుతూనే ఉన్నారు.

రోజు రోజుకీ కొడుకులో కనుపిస్తూన్న మార్పులకి తల్లడిల్లిపోయారాయన. దిగులు పెంచుకుంటున్నారు. ఇక ఆ తల్లి విషయం చెప్పనక్కర్లేదు.

శంకరం ఎవరితోనూ మాటాడడు. ఏదీ పట్టించుకోడు. కొడుకు దుస్థితి చూసి ఆ తల్లి

—33 వ పేజీ చూడండి




## ఆంధ్రపత్రిక పాఠకులకు "వారఫలాలు"

[సూచన : ఈ రచన అచ్చయిన పిదప వారంరోజుల వరకే ఫలితాలు వర్తిస్తాయని పఠితలు గమనించ ప్రార్థన.]

**ఆదివారం :** ఈ వారం 'పిల్ల కవులకూ—రచకులకూ' నిరుత్సాహం కలుగజేస్తుంది. (ఆదివారం తపాలా ఆఫీసు మూయబడి ఉండును గనుక !)—'రోమియో' లకు గిరాకీ పెరుగుతుంది. 'బుడుగు' వారుక్కి 'బడుగులకు' ఆటవిడుపు కనుక ఆటలకు మంచి అవకాశం ఏర్పడుతుంది.

**సోమవారం :** బజారులో చిల్లర సామాను తెచ్చే 'కమీషనరు'లకు తమ పనిలో మందకొడిత్వం తగ్గి వ్యాపారం బహు చురుకుగా నడుస్తుంది. సినిమా హాలు ప్రొప్రయిటర్లకు గిరాకీ హెచ్చే సూచన కనబడుతోంది......

**మంగళవారం :** 'పాపాలు చేశామని అనుకునే భయస్తులకు మంచి అవకాశం! ఆంజనేయస్వామి, రంగనాధస్వామి యిత్యాది దేవాలయాలవద్ద గంకొబ్బరి కాయల వ్యాపారస్తులకు తగిన ప్రోత్సాహం లభిస్తుంది. 'బిచ్చగాండ్రు' బైరాగులు—కుంటివాళ్లు ఇత్యాది యాచకబృందం ఆలయ ప్రాంతాలలో బైతాయిస్తే—పూర్వసువాసినుల కటాక్షం లభిస్తుంది . ...

**బుధవారం :** ఈ వారం పాఠకుల వందరినీ క్రుంగ దీస్తుంది... క్రితంవారం వచ్చిన వారపత్రికను ఆమూలాగ్రం చదవడం పూర్తి అవుతుంది..... మళ్లీ వారం పత్రిక కోసం 'కన్నులు కాయలు కాచేలా ఎదురుచూడాలి !'

**గురువారం :** ఆంధ్ర వారపత్రికను కొని చదివే అలవాటు లేని పఠితలకూ—పత్యుత్తరులకూ మంచి అవకాశం !.... ప్రక్కింటి పిన్నిగారు—బాబాయిగారు—యిరుగింటి జో. కే. రావు లేక ఎస్. కె మూర్తి వగైరాలు పత్రికను చదివి ఉంటారు కాబట్టి పత్రిక అరువుగా లభిస్తుంది .. 'అరువు'—పత్రికలు చదివే వారిలో 'సీరియల్ బాధితులు' ఎవరైనా ఉంటే—వారికి తాత్కాలికంగా ఉపశమనం లభిస్తుంది ....

**శుక్రవారం :** భీమా ఏజెంట్లకూ, కాకాయిస్టులకూ, ప్రామిసరీనోట్లు, దస్తావేజులు మాత్రం వ్రాయగల చెట్టుక్రింద ప్లీడర్లకూ, శుక్ర—క్రింద చిలుక జ్యోతిష్కులకూ లాభసూచకం. సాధారణంగా తెలుగు సినిమాలను 'శుక్రవారంరోజున విడుదల చేస్తారు గనుక బ్లాకులో టిక్కెట్లను అమ్ముకునే 'చీకటి వ్యాపారులకు లాభం లభించవచ్చు.

**శనివారం :** శనివారం రోజున 'కాలేజీలు, ఉన్నత పాఠశాలలు' ఒకపూట మాత్రమే పనిచేస్తాయి కనుక కుర్రవాళ్లకు సినిమాలకై ప్రెంచి—లీవు పెట్టవలసిన అగత్యం తప్పుతుంది. పత్రికా పాఠకులకు కొత్త పత్రికలో కావలసినంత మెదడుకు మేత లభిస్తుంది.

(ఫలశ్రుతి : ఈ వారఫలాలు చదివిన (కొందరు) పాఠకులకు తాము ఇటువంటి (వి)చిత్రమైన రచన వ్రాసి ప్రచురణార్థమై 'హమేషా—తమాషా' శీర్షికకు పంపించాలనే కోరిక బలీయమవుతుంది. 'ఇష్టకామ్యార్థ సిద్ధిరస్తు .... తథాస్తు .... ')

యమున్ (నెలంపాళెం)

## ప్రకటనామృతసారం

1. రామరాజ్యం కావాలా? అనుభవించండి. "ఆజన్మ ప్రజా దాసానుదాసులు" శ్రీ...గారికి ఓటివ్వండి.

2. పళ్ళు రాలవు...టూత్ పేస్టు వాడండి.

3. మీరు దున్నపోతులు కాదు. పాతరాతి యుగం వాళ్లు కాదు..... ...మార్కు సిగరెట్లు కాల్చండి.


4. బుర్ర తిరుగుతోందా?... ...తైలం మర్దించండి.

5. ఏం! ఒంట్లో బాగులేదా?... ...మాత్రలు వేసుకోండి.

6. తెలివితక్కువతనం లేని గృహిణులు ఉతుకు పనికి......వారి బట్టల సబ్బునే వాడుతారు.

7. దేవతలే చూస్తున్నారు. మీరెందుకు చూడరు?...ప్రొడక్షన్స వారి... చిత్రం చూడండి.

—శ్రీశ్రీ





'కృష్ణతులాభారం' నుంచి శాంతినివాసం దాకా జోరు జోరుగా సినిమాలు తీసిన దర్శకుడు. సి. ఎస్. రావుకు సాహిత్యమంటే మక్కువ ఎక్కువ.

# "ఓపిక సహనం ఇవి దర్శకునికి చాలా ముఖ్యం"

"దర్శకత్వం అనేది అనేక గుర్రాలు గల రథ సారథ్యం లాంటిది — దీనికి కావల్సినవి ముఖ్యంగా శ్రద్ధా, ఆసక్తి అంతకన్నా మించి, సహనం, ఓపికా కావాలి. నిండైన మాతృమూర్తికి ఉండే ఓపికలాంటిది ఉంటేనే తప్ప డైరెక్షను నిభాయించ గలగడం కష్టం." అన్నారు శ్రీ సి. ఎస్. రావు.

## తులభారం తొలి తురాయి

"నేనే సర్వజ్ఞుణ్ణి—నాకే అంతా తెలుసు అను కునే అహంకారం కన్నా—అన్ని అంగాల మధ్య సమన్వయం కుదిరేలా ఓపికతో దర్శకత్వాన్ని నిర్వ హించాలి.

ఒక సన్నివేశాన్ని రూపొందించి, సంఘటనను చిత్రీకరించేందుకు అవసరమైనది నిశితమైన పరిశీలనయే గాని అహంకారం మాత్రం కాదు".

శ్రీ సి. ఎస్. రావు కు సినిమారంగంలోని అను భవం తక్కువేం కాదు. అది ఆయనకు ఉంటా వంటా అబ్బిన వైభవం కూడాను. పైగా ఆయనే అన్నట్లు చిన్నప్పట్నించి కథలు రాసేద్దామా, నాటకాలాడేద్దాం అనే ఊహాగానాలు, మధుర స్వప్నాలే తప్ప వేరే ధ్యాస లేదు కనుక ఈయన తీసిన శతదినోత్సవం మార్కు బయస్కోపుల్లో ఆ తపనన్నా, ఆ ఓపికా కూడా తోడయ్యా యన్నమాట.

## ఏక్టర్ కూడా!

శ్రీ సి. ఎస్. రావు అంటే 'శాంతినివాసం' జ్ఞాపకం వస్తుంది. ఇంచుమించు అందరికీ —కొందరికేనా, ఆయన నటించిన 'పక్కింటి అమ్మాయి' (ఉడుమూ, మొసలీ గడబిడరా భాయ్!) సుబ్బారాయుడు పెళ్లికి ఇంచుమించు అన్ని రీళ్లలోను అబద్ధాలాడే మిత్ర బృందమూ—ఇవన్నీ జ్ఞాపకం వస్తాయి కూడా. ఆనాడు ఇవన్నీ మనల్ని కడుపారా నవ్వించేయి. అందులో శ్రీ సి. ఎస్. రావు నటించారు. దాని దర్శకత్వం ఎవరిదో తెలుసుగా! వాళ్ల నాన్నగారు శ్రీ పుల్లయ్యగారిదే— ఆ "పక్కింటి అమ్మాయి" చిత్రానికి అసిస్టెంట్ డైరక్టర్ అసిస్టెంట్ ఎడిటర్ కూడా అయిన శ్రీ రావు దరిమిలాన "కృష్ణ తులాభారం"తో డైరెక్టర్ల కోటలో పాగా వేశారు.

సరే, ఈమధ్య వాల్మీకి, ఇప్పుడు 'లవకుశ' దేశంలో ఆడుతున్నాయి. అదీ శ్రీ రావు సంక్షిప్త పరిచయం.

"రండి రండి గుడ్‌మార్నింగ్" అంటూ నిండుగా నవ్వుతూ ఆహ్వానించా రాయన. అంతే; నాలుగు క్షణాల్లో సినీ పరిశ్రమకు చెందిన కబుర్లు పాతవీ కొత్తవీ చకచకా దొర్లిపోయాయి. మాంచి ఇష్టాగోష్ఠితత్వం గల శ్రీ రావును ఒక్కసారి నిల దీసినట్లు, దర్శకుని బాధ్యత ఎలాంటిది ? అన్నాను.

"నిజంగా చెప్పాలంటే. గర్భవతియైన స్త్రీకి గల బరువులాంటి దది" అన్నా రాయన.

అవును మరి. అంతేగా—నిర్మాణమంతా ఐ, రీ రికార్డింగ్ పూర్తయి సెన్సార్లైపోంగానే బిడ్డ 'క్యార్' మనగానే "అమ్మయ్య" అనుకున్నట్లాగే ఉంటుంది బాధ్యత, శ్రద్ధాసక్తులు గల దర్శకుని ఫీలింగు.

## ఎడిటింగ్ నుంచి డైరెక్షనులోనికి

శ్రీ రావుకు చలనచిత్ర పరిశ్రమతో చాలా కాలంగా పరిచయముందని పైన తెలుసుకున్నాం. 'గొల్లభామ' చిత్రం (1947) లో కూడా ఉంది. ఆ 'గొల్లభామ' లోనే గాబోలు 'అంజలీదేవి' వెండి తెర నలంకరిస్తూ—ఆ సినిమా తర్వాత శ్రీ రావు పక్కింటమ్మాయికే కాబోలు అసిస్టెంట్ ఎడిటర్‌గా ఉన్నారు. దరిమిలాన కొన్ని చిత్రాలలో అసిస్టెంట్ డైరెక్టరుగా అనుభవం గడించారు. చిత్ర విజయం గురించి ప్రస్తావించినప్పుడు శ్రీ రావు "ఒక సినిమా ఆలోచనను రేకెత్తించకలిగేది, మంచి సందేశాన్ని ఇవ్వకలిగేదీ అయి ప్రశంసలు పొందకలిగితే దాని ఆర్థిక వైఫల్యం అంతగా నొప్పించ కూడదు" అన్నారు.

## కళ అంటే ఏమిటి ?

ఆయన ఉద్దేశంలో కళ అనేది ఆదినుంచీ ప్రజల మనస్సులకు ఉల్లాసాన్నీ, ఆనందాన్నీ ఇచ్చేటందుకే రూపొందింది.

"నే నడిగాను ఉత్తమ కళాభిరుచి, ప్రజాభిరుచి—ఈ రెండూ ఒకే చిత్రంలో సాధ్యపడ కూడదా ?" అని.

"ఆ రెండూ అలా వేరువేరుగా ఎలా ఉంటాయో మరి—నా ఉద్దేశంలో కళ అనేదే ప్రజల మన స్తత్వంలోనించే వచ్చేది. ప్రజాభిరుచికీ, కళాభి రుచికీ అవినాభావ సంబంధం ఉంది. జనరంజక అనేది కళకు పర్యాయం. ప్రజలను మెప్పించలే

# తెరమీద

# తెరవెనుక

**వీరాజీ**

"కళ ఐనా, శాస్త్రమైనా అది వృథా" అంటారు శ్రీ రావు.

"అంటే మీ ఉద్దేశం ప్రజలు విరగబడి చూసే దంతా కళ అనేగా ?" నేను యీ ప్రశ్నను ఈ ఉద్దేశంతో వేయలేదు గాని, ఆయన దాని అర్థం గ్రహించినట్లున్నది. అందుకనే యిలా అన్నారు: "అక్కడే సినిమాల కొక సౌలభ్య మున్నది. సినిమా పలుగురికీ అందుబాటులో ఉన్న వినోదం కనుక "మాస్‌మెంటాలిటీ" అనేదాన్ని బహుశా మొదట సినిమాలే కల్పించిఉంటాయి. దాన్ని మనం మంచి చిత్రాలకూ పెంపొందించవచ్చును. చెడ్డ చిత్రాలకు పెంపొందించవచ్చును—అయితే యీ వ్యాపారంలో దీని కట్టుబాట్లు బాటలలో సాగుతూ ఉండవల్సిందే."—

## శత దినోత్సవాల చిత్రాల సారథ్యం

శ్రీ సి. ఎస్. రావుకు నేరుగా సూటిగా కథను చిత్రీకరించడంలోనే నమ్మకముంది. ఆవిధంగానే ఈయన దర్శకత్వం వహించిన 'అన్నదమ్ములు' చిత్రం మంచి ప్రశంస లందుకున్నది. వాస్తవానికి శ్రీ రావు కా చిత్రమంటే ఎంతో యిష్టం—సహజ గర్వం కూడా ఆయనలో ఆ చిత్రం నుంచే ఉన్నట్లు తోస్తుంది. అక్కరకు కాని ఎక్స్‌పెరిమెంట్‌లూ, మెలికలూ ఈయన చిత్రాల్లో అగుపించవు. 'శాంతినివాసం', 'శభాష్ రాముడు' ఝామ్మని పోడం బహుశా ఆ రెండు చిత్రాల్లోనూ కథనం సరళంగా సాఫీగా సాగటమే కారణం.

శ్రీ రావు తీసిన సినిమాల్లో "మంచి మనసుకు మంచి రోజులు" అందరికీ నచ్చింది. ఐతే 'అన్నదమ్ములు' చిత్రం అంటే అతనిలో మంచి విశ్వాస మున్నది. "దాన్ని వీలైతే 9 రీళ్లకో, 8 రీళ్లకో కుదించి యింగిలీషులో తీస్తే బాగుండు ననిపిస్తుంది" శ్రీ రావుకి. "ఎందుకనో మన సంస్కార సంస్కృతుల నా కథ ప్రతిబింబించగలదని" నా నమ్మకం" అంటా డాయన.

## సాహిత్యమంటే చిన్నప్పటినించీ సర్దా

శ్రీ రావుకు మొదటినుంచీ సాహిత్య పిపాస ఎక్కువ.. చిన్నప్పుడు స్కూలు రోజుల నుంచీ కథలు రాయాలని ఉబలాటం. దానికోసం రాత్రి పగలూ ఆలోచనా, పట్టుదలా. కాని, కాలేజీలో బి. ఏ. చదువుకొంటూఉండగా డ్రమెటిక్ అసోసియేషన్ కార్యదర్శకత్వం దొరకడంతో దాను దాని కెరీర్ దర్శకత్వంకేసి మళ్లి అది 'కృష్ణ తులాభారం' తో మంచి మలుపు తిరిగి స్థిరపడిపోయింది.

అనాటినుంచీ ఈనాటివరకూ తెనుగు పరిశ్రమలో ఎలాంటి మార్పు లొచ్చాయన్న ప్రశ్న వేశాను. సంభాషణల మధ్య ఆయన ఒక సంగతి పేర్కొన్నారు.

"అప్పట్లో సినిమా చూడటం తప్పు—అందులో నటన, లేదా, వేషాలు వేయడమూ పాపీయం కాదు. ఇక తీయడమూ, అదో 'వెంచర్'—ఇప్పు డలా కాదు. సినిమాలు చూడటం ఒప్పు."

శ్రీ రావు ఉద్దేశంలో అప్పుడు దర్శకుడంటే అన్ని బాధ్యతలూ, బరువులూ మోస్తూ పూర్తిగా ఉండితీరేవాడు. అయితే రానురాను సినిమా పరిశ్రమ పెండకొద్దీ పెద్దదిగా పెరిగింది. భారీ పరిశ్రమగా ఒక క్యాలిక్యులేటెడ్ వ్యాపారంగా రూపొందింది.

"—దీని సూత్రాలు నేడు దీనికే ఉన్నాయి.'

## వెనుకదారి ఇప్పటి పద్ధతి

వెనుకటికి మల్లే యివాళ 'ట్రైల్ ఎండ్ ఎర్రర్' పద్ధతు లక్కర్లేదు. టెక్నిక్కూ, మార్కెట్లు—రెండూ స్థిరపడ్డాయి. కనుకనే యివాళ్టి పరిశ్రమలో వ్యాపార సూత్రాలు వాటికి ధరించే సూత్రధారి నిర్మాత కూడా తగినంత పాత్ర వహిస్తున్నారు.

శ్రీ సి. ఎస్. రావు స్వతహా రచన అన్నా, సాహిత్య మన్నా అభిలాషగల వ్యక్తి—వ్యాస రచన కూడా అతని హాబీలలో ఒకటి. నటుడు, కథ, నిర్మాత అనే మూడింటి తత్వాల సమన్వయం గురించి ఆయనను నేను అడిగాను.

నటుడు అనుభవజ్ఞుడైతే అతనికి కొన్ని విశ్వాసాలుంటాయి. కొన్ని పద్ధతు లుంటాయి. ఒక



'శభాష్' అనిపించుకున్న
'శభాష్‌రాముడు' దర్శకుడు.

పాత్ర గురించి దానిని ప్రదర్శించడంలోను అతను ఒక రకమైన ఒరవడిని పెట్టుకోవచ్చును. నిర్మాతకు ఒక కథను తీసేందుకు కొన్ని అవసరా లుంటాయి. అందులో ముఖ్యమైంది 'కళ'

## తెరమీద - తెరవెనుక

- నూటడెబ్బై సినీమాల్లో హాస్యంగా నటించి, యింకా నాటౌట్‌గా రాణిస్తున్న నటు డెవరు ?
- వింటే నవ్వు చూస్తే నవ్వుగా ఏళ్ల తరబడి ఆబాలగోపాలాన్ని నవ్వించడంలోని రహస్యం ఏమిటి?
- హాస్యం ఎలా వుండాలి ? నిత్య నూతనత్వం అంటే యేమిటి ?

మజా గా ఈ ప్రశ్నలకు సమాధానాలతో సర్దాగా వచ్చే వ్యాసం పై వారమే ఈ శీర్షికలో చదవండి !



శ్రీ సి. పుల్లయ్య శ్రీరావు దర్శకత్వం వహించిన రంగులచిత్రం లవకుశలో ఒకదృశ్యం

కాదు. ఉన్నదంతా పెండి తెరస్త్న పెట్టెమీద నాలుగు రాళ్ళు తిరిగి రావాలనేదే ఆ అవసరం.

అయితే దర్శకుని భావనా ప్రపంచం ఈ రెండు వైఖరులతోను లేదా ఈ యిద్దరి నమ్మకాలతోను ఢీకొంటే సినిమా పూర్తయ్యేసరికి అదొక గండ మారి పుండు కావచ్చును. అంచేతనే ఈ నటులు, సాంకేతికులు, నిర్మాతలు—వీరి నందరిని ఒప్పించి, మెప్పించి దర్శకత్వం వహించగలిగితే ఆ తర్వాత తెరమీద సినిమా చూసినప్పుడు ప్రజ 'ఓహో' అంటారు.

## క్షుద్రులకూ అవసరాలున్నాయి

శ్రీ సి. ఎస్. రావు "క్షుద్రులకు అవకాశ ముండాలి అంటారు." రచయిత ఎంతో శ్రమించి రాస్తాడు. దానిని కొట్టిపారేయ కూడదు. నటీ. నటి

## తెరమీద-తెర వెనుక

తంగా వస్తాడనుకుంటే కొన్నింటికి నిర్మాత ఒప్పుకోడు—కొట్టిపారేస్తాడు. అలాగే కొన్ని 'రిస్కీ' (ప్రమాదభరితమైన) 'షాట్' లున్నాయంటే వాటిని 'వెంచర్' కు యిష్టపడే నటుడు ఒప్పుకున్నా, నిర్మాత అందుకు సాహసించడు. "వద్దు... వద్దు—తీడెంచి మేలెంచమన్నా రన్నట్లు" అంటాడు

వాస్తవానికి శ్రీ రావు అందరినీ తృప్తి పరచాలనే తత్వం గల మనిషి—రచయిత సహకారం, నటుని సహకారం తీసుకుని కొన్ని సందర్భాల్లో నిర్మాతను, నిర్మాత సహాయంతో నటుని, యిలా ఒప్పించి తొప్పించకుండా పనులు చేసుకోవాలి అన్నది ఆయనకు గల మంచి యిష్టం.

కొందరు పెద్ద (వయసులో కాదు) నటుల 'కాన్ఫిడెన్స్' ఒక్కోసారి సంకటంగా పరిణమిస్తుంది. "అయ్యో! లేదా అమ్మా! ఈ షాట్ యిలా [illegible]

వతి'' అన్నా, ఒక్కోసారి అభిమానాలు దెబ్బ తినొచ్చును. ఇవి ఎప్పుడు ఎందుకు ఎలా జరుగుతాయి ? అని ఆరాలు తీయడం కార్యవాది పని కాదు గనుక—యివి నిభాయించాలి''—

రావుగారు 'అన్నదమ్ముల' లో ఆ చిత్రం 'నాయకుడు' ఒక రిస్కీ షాట్‌కు పూనుకున్నప్పుడు ఆ ముందు రాత్రే ఎలక్ట్రిక్ రైలుగేటు దగ్గర మకాం వేసి తెల్లవార్లూ జాగరం చేస్తూ గడిపిన సంగతి చెప్పారు.

"సలహాలు దర్శకుడు పాటించాలా ?'' అన్నే ప్రశ్నకు అవకాశమే లేదంటా రాయన. ఎందుకు అంటే దర్శకుడు మానవాతీతుడు కాదుగా. అంచేత 'ఆర్టిస్టు' మాటలోనూ సత్యముంటుంది. కవి పాటలోనూ తర్కముంటుంది. నిర్మాత దృక్పథంలోనూ విజయముంటుంది.

వాస్తవానికి "రవి గాంచనిది కవి గాంచును. అట్టి దానిని దర్శకుడు అగుపించేలా చేస్తే'' దని 'రావుజీ' నమ్మకం.

"సాహిత్యానికి సంగీతానికి ఎలాంటి సంబంధముున్నదో, దర్శకత్వానికి ఎడిటింగుకూ అలాంటి సంబంధం ఉంద'' న్నారు రావు. డైరెక్టింగ్, ఎడిటింగ్‌ల గురించి మాట్లాడుతూ ఎడిటింగ్ తెలిసి ఉండటం దర్శకుని అవసరాలలో ఒకటి అన్నారు.

"రావుగారూ! అన్నదమ్ములు చిత్రం అంటే ఎంచేత మీకంత యిష్టం'' అంటే .....

"అనకూడదు గాని, సీరాజీగారూ! 'ఆ చిత్రాన్ని ఇంగ్లీషులో తీసి 8 వేల అడుగుల్లో యివ్వాలనుంటుంది నాకు .... హిందూ జీవితంలో ఆత్మీయత ఎలాంటిదో మన దేశం, దేశానికి ప్రాముఖ్యత పొందింది, మన దేశ ధర్మనిరతి చూపాలని నాకు సర్దా'' అన్నా రాయన ....

శ్రీ రావుకు ఏడో క్లాసులోనే సాహిత్యమంటే నివరీతమైన అభిరుచి కలిగింది—ఇప్పటికీ అది ఆయనలో ఉంది. దర్శకునిగా రావుగారి తొలి చిత్రం ఒక తమిళ చిత్రం అంటే ఆశ్చర్యంగా ఉందా ?

వెనుకటి 'వింధ్యారాణి' కి ఆయన ఒక అసిస్టెంటూ, వాసన్ చిత్రాలలో సైతం అసిస్టెంట్‌గా కూడా ఈయనకు క్రెడిట్ ఉంది.

రంగుల చిత్రం 'లవకుశ' యీయన తండ్రి శ్రీ పుల్లయ్యతో కలిసి దర్శకత్వం వహించిన చిత్రం. "వాల్మీకి'' చిత్రంతో ఈయన మూడు సీరాజీ కాలను తీసిన ఘనత సంపాదించారు అన్నమాట.

## కార్యవాదిత్వం శ్రద్ధగల వ్యక్తి

'పెళ్ళికాని పిల్లలు', 'కృష్ణమాయ', 'అభిమానం' మొదలైనవి ఈయన మరికొన్ని చిత్రాలు. శతదినోత్సవం చేసుకున్న చాలా వాస్తిగా గల దర్శకులలో శ్రీ రావు ఒకరు. ఆయనలో నిరంతర కృషి, శ్రద్ధా, పట్టుదలా ఉన్నాయి. రంగంలో మంచి పలుకుబడికి కూడా కొదవ లేదు. ఉత్సాహంతో ఈనాటికి ఏ గర్వమూ లేకుండా సరదాగా, కులాసాగా మాట్లాడుతూ అగుపించే మర్యాదస్తు డాయన.

విద్యావంతుడు, అనుభవశాలి అయిన ఈ దర్శకునినుంచి యికముందు కూడా మనం 'మంచి సినిమాలు' ఆశించవచ్చును. అలా ఆకాంక్షించే శ్రేయోభిలాషులలో నేను ఒకణ్ణి. నాతో పాఠకులు కూడా కలుస్తారని [illegible]

# నేను దొంగ బంగారం వ్యాపారిని

## రోనాల్డ్ బ్రూకర్

"కరాచీనుంచి హాంగ్‌కాంగ్ వరకూ ప్రతి మబ్బుకీ బంగారు అంచు ఉంటుంది" దొంగతనంగా, బంగారు సరఫరా చేసే వ్యాపారాన్ని గురించి ఈవిధంగా సూత్రీకరించవచ్చు కరాచీలో నేను గడిపిన మూడు నెలల్లో బంగారుమీద వ్యామోహము తగ్గింది కాని, ఇప్పటికీ ఇండియా, పాకిస్తాన్‌లలోకి కావలసినంత బంగారం దొంగతనంగా దిగుమతి అవతోందని గట్టిగా చెప్పగలను.

ఈ దిగుమతి పద్ధతులలో చాలా చాకచక్యం కనిపిస్తుంది. లాభాలూ ఎక్కువగానే ఉంటాయి. ఈ వ్యాసం రాయటంలో ముఖ్యమయిన ఉద్దేశం అమాయకులయిన యువకులు నావలె ఈ దుర్మార్గం తొక్కకుండా ఉండాలనే.

కొంతకాలం క్రితం నా దగ్గరున్న బంగారం నా బరువుకి సమానంగా ఉండేది. నేడు నా జీతం వారానికి సుమారు 150 రూపాయలే కాని, ఈ [illegible] వ్యాపారం మానివేసినప్పటినుంచి చాలా మనశ్శాంతి దొరికింది.

'దొంగ బంగారు వ్యాపారి'గా 18 నెలలు [illegible]గాను. ఆ కాలంలో అంతర్జాతీయంగా బలం చేకూర్చుకున్న ఒక ముఠాలో సభ్యుడిని. ఈ ముఠావారు ఇండియా, పాకిస్తాన్‌లలోకి బంగారం రహస్యంగా దిగుమతి చేస్తారు. కాని ఇంతకాలం పట్టుబడకుండా ఎలా ఉండగలిగాను ? నా 'యూనిఫారం' వల్లనే! నేను బి. ఒ. ఎ. సి. ( B.O.A.C. ) విమాన కంపెనీలో చీఫ్ స్టువర్డ్ (Chief Steward) గా పనిచేసేవాడిని. అయితే నేను ఒక్కడినే కాదు బి. ఒ. ఎ. సి. లో డజన్ల మంది స్టువార్డులూ, ఇతర ఉద్యోగులూ ఇదే పని చేసేవారు.

నిజం చెప్పాలంటే, చివరికి, ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు చర్య తీసుకున్న తర్వాత, 70 మంది మాత్రమే పట్టుబడడం చాలా ఆశ్చర్యకరమైన విషయం.

అప్పటికి చాలామంది బ్రిటిష్ మొదలయిన ఇతర దేశాలలో ఉండటమే దీనికి కారణమేమో!

నాకు అంత అదృష్టం కలగలేదు. కరాచీలో ఒక మిలిటరీ ట్రిబ్యునల్‌వారి ముందు ముద్దాయిగా నిలబడ్డాను. పాకిస్తాన్‌లో అప్పుడు మిలిటరీ ప్రభుత్వం ఉండేది నా నేరానికి అక్కడ మరణ శిక్ష వేయవచ్చునని తెలుసుకున్నాను.

అయితే, ఎరెసు అయినప్పుడు నావద్ద బంగారం లేదు కాబట్టి రెండు నెలల కారాగార వాసంతో తప్పించుకున్నాను.

నాతోబాటే విచారణకు గురిఅయిన మరి యిద్దరు స్టువర్డ్‌లు పాపం ఎక్కువ శిక్షకే లోనయ్యారు. ఇద్దరికీ అయిదు సంవత్సరాలు జయిలులో ఉండమని శాసించారు. ఇంక అక్కడే ఉన్నారు పాపం !

వాళ్లని తలుచుకుంటే 'నా కింకా' భయం వేస్తుంది. నావద్ద బంగారం ఏమయినా ఉండి ఉంటే నా గతి ఏమయ్యేది ?

అదీగాక, అప్పుడేదో సరదాగా ఉన్నప్పటికీ బంగారం దొంగతనంగా వ్యాపారం చెయ్యటంలో పెద్ద అన్యాయాలు చాలా జరుగుత

పైనుంచి ఈ వ్యాపారం నడిపేవారు దాని కోసం ఏ నేరమయినా చేస్తారు—హత్యలయినా సరే.

నావల్ల, నావంటివారివల్ల బ్రిటిష్ విమానం కంపెనీ ఉద్యోగుల పేరు చెడిపోయింది. ఇంగ్లీషు వారి మాటమీద ఎంతో నమ్మకం ఉండేది. వారంటే అంత అనుమానపడేవారు కాదు, మునుపు.

కాని ఇప్పుడు, అదంతా మారిపోయింది విమానాశ్రయంలో ఉండేవారందరిమీద అనుమానమే !

అసలు బంగారం ఇంతగా అమ్ముడు పోవటానికి కారణం ఏమిటి ? ఇండియా పాకిస్తాన్‌లలో

**మన దేశంలో బంగారం రవాణా విరివిగా వున్నట్లు ఇంచుమించు రోజూ పత్రికలలో చూస్తూంటాము. దీనిని అరికట్టే ప్రయత్నంలోనే మన ప్రభుత్వం 'బంగారు నియంత్రణ'కు పూనుకున్నది అని చెప్పవచ్చును. ఐతే ఈ బంగారం దొంగ రవాణా ఎలా జరుగుతుందీ అనేది పాఠకులలో కుతూహలాన్ని రేకెత్తించవచ్చు. ఈ శీర్షిక క్రింద వచ్చే వ్యాసాలు చదివితే చాలావరకు యిందులోని సాధక బాధకాలు కష్టనష్టాలు తెలియగలవు. ఈ వ్యాసకర్త 'రొనాల్డు బ్రూకర్' స్వానుభవాలను ఇందులో తెలుపుతున్నాడు. ఇతను బి. ఓ. ఏ. సి. విమానం కంపెనీలో 'స్టువర్డ్'గా పనిచేస్తూ వుండేవాడు. ఈ దొంగ రవాణా నేరానికిగాను అరెస్టయి, కరాచీ జైలులో శిక్ష అనుభవించాడు.**

# నేను దొంగబంగారం వ్యాపారిని

బంగారంపైన వేరేదీ ప్రజలకు విలువ కలదిగా తోచదు. ఇప్పటికీ—(ఈ వ్యాసం వ్రాసిన కాలానికి; సం||)—పెద్ద పెద్ద వ్యాపారాలు బంగారంతోనే జరుగుతూ ఉంటాయి.

ఇంక చెప్పాలంటే, ఇండియా పాకిస్తాని స్వర్ణకారులకి ఉన్న నైపుణ్యం ప్రపంచంలో నే రెవరికీ లేదు.... వారి కూలి తక్కువ, కొనేవారికి అమ్మే వెల ఎక్కువ, మధ్యవర్తుల లాభాలు విపరీతం! ఈ దేశాలలో వివాహ సమయంలో బంగారానికి చాలా ప్రాముఖ్యం ఉంది.

బంగారం అంటే ఇంత వ్యామోహం ఉన్నప్పుడు ప్రపంచంలో దొంగలంతా దీని ఆసరాగా పెద్ద లాభాలు గడించాలని ప్రయత్నించటంలో ఆశ్చర్యం ఏమిటి?

బెయిరూట్ (లెబనాన్ దేశం) లో ఒక పవున్ బంగారం సుమారు 2000 రూపాయలకు దొరుకుతుంది. (అంటే ఒక అవున్సు సుమారు రూ. 125/—అన్నమాట. ఒక గ్రాము సుమారు నాలుగు రూపాయలకు దొరుకుతుంది.

అసలు నేను ఈ వ్యాపారంలోకి ఎలా దిగాను? 7 సం|| ల క్రితం లండన్ విమానాశ్రయంలో బార్ టెండర్ (Bar Tender) గా పని చేస్తూ ఉండేవాడిని. చిన్నప్పటినుంచీ లండన్ విమానాశ్రయం పక్కన హౌన్‌స్లోలోనే ఎదిగాను. చిన్నప్పటినుంచీ విమానాలంటే నాకు పిచ్చి.

ఆర్. ఎ. ఎఫ్ (R. A. F.) లో చేరి యుద్ధ



ఒక ప్రణయ సన్నివేశంలో ఎన్. టి. రామారావు, అంజలీదేవి (

నంతరం లండన్ విమానాశ్రయంలో 'బార్'లో చేరాను.

'వాయు గమనం' అంటే నాకు చాలా సరదా. అందుకని విమానంలో నే పనికోసం ప్రయత్నించి సఫలుడిని అయ్యాను. మొదటిసారిగా నా నీలం రంగు యూనిఫారం వేసుకున్నప్పుడు నా సంతోషానికి అంతులేదు.

త్వరలోనే నాకు తెలిసింది, స్టువర్డ్ ఉద్యోగంలో కంటికి కనిపించని విషయాలు చాలా ఉన్నాయని. నా అమాయకత్వానికి నేనింకా ఆశ్చర్యపడి పోతూ ఉంటాను! సింగపూర్‌లో ఒకనాడు సాయంకాలం డ్యూటీలో లేని స్టువర్డులు కొందరు నన్ను ఒక చోటికి తీసుకుపోయారు.

బాగా తాగి, డాన్సు చేశాము. వాళ్లలో కొందరు 'ఎయిర్ హోస్టెస్' (Air hostess)లు కూడా ఉన్నారనుకోండి.

ఒక స్టువర్డ్ మరీ ఎక్కువగా తాగి ఉన్నాడు, డాన్సుచేసి మేము కూర్చునిఉన్న బల్ల దగ్గరికి తిరిగి వస్తూ, సరిగ్గా నడవలేక నా మీదకి తూలి పడ్డాడు.

అనుకోకుండా నేను చెయ్యి అడ్డంగా పెట్టాను. నా చేతివేళ్లు అతని ఛాతీకి తగిలాయి. కోటు కవచం కిందున్న తొడుగు ఉన్నట్లు తగిలింది నాకు.

నేను కిందికి దిగి ఉన్నానేమో, పరిహాసంగా, "ఏమిటి బుల్లెట్లు తగలకుండా కవచం తొడిగావా ?" అని అడిగాను.

అతను నన్ను ఉరిమి చూసి వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

మిగతా స్టువర్డ్‌లు నాతో అంత కలుపుగోలుగా ఉండటం మానివేశారు.

ఒకతను మాత్రం నన్ను అవతలగా తీసుకుపోయి "వాడి సత్తు ఎముకలని గురించి పరిహాసం చెయ్యటం తప్పు! వాడికి కోపం వస్తుంది!" అని చెప్పాడు.

నాకు అప్పటికి అర్థంకాలేదు కాని కొన్ని వారాల ఈ మాటా, ఆమాటా విన్న తర్వాత అంతా స్పష్టం అయింది.

ఆ స్టువర్డ్ యూనిఫారంక్రింద బంగారు కడ్డీలు దాచే తొడుగు ఒకటి ఉన్నట్లు తెలుసుకున్నాను.

నాకు తప్ప మిగిలినవారందరికీ స్టువర్డ్‌లు ఈ లాభకరమయిన వ్యాపారం చేస్తున్న సంగతి తెలిసినట్లుంది! అయితే, ఈ విషయం ఎవరూ బహిరంగంగా చర్చించేవారు కాదు.

నేను విభ్రాంతుడ నయ్యాను. కాని, ఈ విభ్రాంతి తొలగిపోయేందుకు కావలసినంత వ్యవధి దొరికింది....

ఆ తరువాతి 3½ సం. లా న్యూయార్కుకి వెళ్ళే విమానాలమీద వేశారు నన్ను. ఇక్కడ బంగారం చెయ్యడం చాలా కష్టం. అందువల్ల ఎప్పుడో కానీ ఈ ప్రస్తావన వచ్చేదే కాదు.

హఠాత్తుగా 1960 లో నన్ను బి. ఒ. ఎ. సి. దూరప్రాచ్యం సర్వీసులో ఉన్న కామెట్ విమానాల డ్యూటీకి వేశారు.

ఈ 'రూట్ల'(Routes)మీద దొంగ బంగారం రవాణా పెద్ద పెట్టున జరుగుతున్నట్లు తెలుసుకున్నాను.

ఈ వ్యాపారానికంతా 'అధిపతి' ఒకతను ఉండేవాడు. ఇతన్ని అందరూ 'బాస్' అనేవారు. లండన్, న్యూయార్కులలోనే కాక, తూర్పు దేశాలలో ముఖ్యపట్టణాలలో కూడా ఇతని అనుచరులు ఉండేవారన్న సంగతి తప్ప ఇతన్ని గురించి సాధారణంగా, ఎవరికీ వేరే విషయమూ తెలియదు.

ఇతను తనకు కాబోయే ఉద్యోగులకు చూసే 'ఆకర్షణ'లను కాదనటం చాలా కష్టం.

ముగ్గురు అందమయిన అమ్మాయిలు నేను దిగే ప్రతి విమానాశ్రయంలోనూ కనిపించేవారు.

ముగ్గురూ పొడుగ్గా, నల్లని కేశసంపదతో, అత్యాధునికమైన ఫేషన్‌లతో తయారయ్యేవారు,

నాకు పరిచయమున్న ఒక స్టువర్డ్, వీరిలో ఒకతెని సింగపూర్ విమానాశ్రయం బార్‌లో మొదటి సారిగా కలుసుకున్నాడు.


కొంతసేపు మాటా మంతీ తర్వాత—తర్వాత ఆమె చేసిన సూచన కాదనలేకపోయాడు. తనకోసం ఒక 'ప్యాకెట్' కలకత్తా కస్టమ్స్ వారికి తెలియకుండా తను చెప్పినవారికి ఇవ్వవలసిందిగా ఆమె కోరింది.

ప్యాకెట్‌లోపల చైనా—పంచదార ఉన్నట్లున్నది.

కాని అది కేవలం చక్కెర మాత్రమే కాదు. పంచదారతోబాటు 450 పవన్ల విలువకల బంగారు కూడా కనిపించింది! (సశేషం)



(వోల్గావారి 'పరువుప్రతిష్ఠ'లో)




★ ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ విజయవాడ-1.

AGENTS FOR ANDHRA: ఆక్మి ట్రేడ్ ఏజన్సీస్ విజయవాడ - 1.

దురభ్యాసములకు లోనై, ధాతునష్టము చెంది, దాంపత్య సంసారసుఖ మనుభవించ లేకుండుట అంగనరములు బలహీనత చెంది సన్నగిల్లుట, శుక్లనష్టము, అత్యుష్ణము, ధాతుదౌర్బల్యము నరముల బలహీనత, శరీర కృశత్వము,

**మహాపంచశర కల్పం**


హరించి వీర్యవృద్ధి కలిగించు రసాయనం. సీసా రు10/–పోస్టు ఖర్చులు రు1-25అదనం

**మదనతిల్ల (పైమర్థనకు)**

అంగనరము బలహీనతకు సీసా రు 10/-

**చరకాశ్రమం ఫార్మశీ** (ఫోన్ 2240

14, సత్యనారాయణపురం, **విజయవాడ-3.**



# తల్లీ, బిడ్డా కులాసాగావున్నారు...

కల్జానా-డి వాడడంవల్ల. గర్భవతిగా ఉన్నప్పుడుతల్లి శరీరంలో కాల్షియం కావలసినంతగా ఉండదు... శిశువు యెముకలకు, చిన్నిగోళ్ళకు తల్లిలోనుంచే కాల్షియం అందుతుంది... అందువల్ల ఆమెలో కాల్షియం తక్కువవుతుంది. ఆమెకూ, శిశువుకూ తగినంతమొత్తం కాల్షియం వుండేలా యీ తెలివిగలతల్లి కల్జానా-డి విటమిన్ బలంతో కూడిన కాల్షియం పుచ్చుకుంది. కల్జానా-డి ఎన్నో సంవత్సరాలుగా కాల్షియంలోపంసరిదిద్దడానికి అతి చక్కని మందుగా నిరూపించబడింది. అందరి ఆమోదాన్ని పొందింది. కల్జానా-డి వాడి తల్లీబిడ్డా కులాసాగావున్నారు.





# కల్జానా-డి

## విటమిన్‌తో బలవర్ధకమైన కాల్షియం

కాబోయే తల్లులకు, పిల్లల్ని పెంచేతల్లులకు, పెరిగే శిశువులకు

GR.KO.57 TEL.




దైవజ్ఞ పొతూరి శ్రీరామమూర్తి

## 19-4-1963 శుక్రవారము మొదలు 25-4-1963 గురువారము వరకు

### గ్రహస్థితి

మేషంలో సూర్యుడు; మేష వృషభాలలో బుధుడు; కర్కాటకంలో అంగారక రాహువులు; మకరంలో శని కేతువులు; మీనంలో గురు శుక్రులు; మకర కుంభ మీన మేష వృషభాలలో చంద్రుడు.

### ఈ వారము ధరలు

ప్రత్తి, నూలు ధరలు వారం చివరి భాగంలో కొంత తగ్గుతవి. శనగల ధర మందీలో ఉంటుంది. యంత్ర పరికరాల ధరలు పెరిగే అవకాశా లున్నవి. ముడి—ఇనుము ధర సాధారణంగానే ఉంటుంది. రంగులు, రంగులకు సంబంధించిన మందుల ధరలలో వారం రెండవ భాగంలో తేజీ రావచ్చు.

### మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

పైకి ఎంత ఆడంబరంగా ఉన్నా, స్వవిషయంలో సుఖ తగ్గుతుంది. బంధుమిత్రుల వ్యవహారాలలో గాని, కార్యక్రమాలలో గాని అధికంగా జోక్యం మంచిదికాదు. ప్రస్తుతం అక్కరలేని పనులయందు ధనం వినియోగించి, ముఖ్యమైన పనులలో ఇబ్బందిపడుతూ ఉంటారు. అధిక శ్రమ, అంతులేని ఆలోచనల మూలంగా ఆరోగ్యం చెడుతుంది. వ్యవహార రంగంలో ముందు ఎంత ఆందోళన చెందినా, చివరలో సులభంగా అనుకూలత కనుపిస్తూ ఉంటుంది. కుటుంబంలో శుభ సంతోష వాతావరణం ఏర్పడుతుంది. మీ ప్రసంగాలలో నిబ్బరము, శాస్త్రీయత అవసరం. 22, 23 తేదులలో దైవకార్యాలు, ప్రయాణం.

* * *

### వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

స్వబుద్ధితో యోచించి కార్యరంగంలో నిరాటంకంగా ముందుకు పోగలుగుతారు. ఆదాయం విశేషంగా రావటము, ఖర్చుకావటము— రెండూ ఉంటవి. వృత్తిలో మంచి పేరు వస్తుంది. సంచార శ్రమ అధికం కావచ్చు. మీ ఆలోచనలకు ఇతరుల కలహాలు అభ్యంతరం కాకుండా చూచుకొనండి. క్రొత్త వస్తువులమీదను, వృత్తులలోను, మీ ధనాన్ని వినియోగించవలసివస్తుంది. తరచు పదిమందికి సంబంధించిన పనులలో పాల్గొంటూ ఉంటారు. కుటుంబంలోనివారి ఆరోగ్యలోపంవల్ల చికాకు కలిగే అవకాశములున్నవి. అధికారులవల్ల మీ పనులకు అనుకూలమార్గం లభిస్తుంది. 23, 24 తేదులలో మనస్సు ఆందోళనకు గురిఅవుతుంది. ఖర్చు అధికం.

* * *

### మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఒకప్రక్క సంతోష సూచనలు, మరొక ప్రక్క ఉద్రేకం, ఆందోళనకరమైన వాతావరణము—ఇవి కనుపిస్తూ ఉంటవి. సాధారణంగా అయిన వారివల్ల అపకారం జరిగే సూచన లున్నవి. ధనం వృధా—ఖర్చు అవుతుంది. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధికరమైన అవకాశాలు కనుపిస్తవి. క్రొత్త కార్యక్రమాలు ఆరంభించవలయునని సంతోషము, తోటివారి ప్రోత్సాహము లభిస్తవి. విలువగల వస్తువులు కొంటారు. ధనాదాయం బాగుంటుంది. ఇతరులకు మీరు చెప్పిన మాట చలామణి అవుతుంది. వారాంతంలో ప్రయాణం చేస్తారు. 19, 20తేదులలో శుభకార్య ప్రయత్నాలు, ధన లాభం.

* * *

### కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

విడువకుండా చేస్తూఉంటే ఏ పనీ ఆగదు. కొంత నిదానం, శ్రమ—ఇవి ఉంటవి. అన్నివిధాలా మిమ్ములను ఆదుకొనగల స్నేహితులు లభిస్తారు. ఏ వ్యవహారమైనా ప్రశాంతంగా పరిష్కారం చేసుకొన గలుగుతారు. మీ ఆరోగ్యం గురించి మాత్రం జాగ్రత్తగా చూచుకొనండి. ప్రస్తుతం ప్రయాణాలు అంత మంచిదికాదు. వృత్తి వ్యాపారాలలో తాత్కాలికంగా మందకొడితనం కనుపిస్తుంది. సమయంలో యోచన లేచక ఖర్చులను పెంచుకొంటారు. బంధుమిత్రులవద్దనుంచి శుభ వార్తలు తెలుస్తవి. అకస్మాత్తుగా విలువగల వస్తువులను పోగొట్టుకుంటారు.

* * *

### సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారంలో మీ పరిస్థితి చాలా బాగుంటుంది. అనేక సందర్భాలలో తలవని తలంపుగా మంచి మార్పును చూస్తారు. వ్యవహారరీత్యా దూరమైన వారు కూడా దగ్గరకు చేరతారు. ఆదాయం కూడా బాగా పెరుగుతుంది. ప్రయాణాలు చేస్తారు. అనాలోచితంగా తొందరపడి మాట్లాడటంవల్ల ఇతరుల మనస్సును నొప్పించటం జరుగుతుంది. దైవకార్యాలకు ఆటంకాలు రాగల సమయం. ఉత్తర, పశ్చిమ దిశల నుంచి లాభవార్తలు తెలుస్తవి. ఎన్ని అవసర కార్యక్రమాలున్నా, మీ సుఖాన్ని ఆరోగ్యాన్ని గమనించుకొనటం అవసరం. ఉష్ణాధిక్యంవల్ల కలిగే శూలలు, శిరోబాధ రాగల అవకాశలున్నవి. 20, 21 తేదులలో కుటుంబంలో శుభ కార్యాలు, ధన లాభం.

* * *

### కన్య :

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

మీ స్థితిలో వచ్చే మార్పులు ముందు ముందు మంచికే దారితీయగలవు కాని, ప్రస్తుతం శ్రమ పడవలసి ఉంటుంది. పరిస్థితుల మార్పులవల్ల స్నేహితులు మీతో విరోధిస్తారు. ధన సంబంధమైన అవసరాలు పెరుగుతవి. కాని, దైవికంగా వచ్చే మార్పు మిమ్ములను అన్నివిధాలా కాపాడుతుంది. మిమ్ములను నిరాదరణగా చూచినవారే అండగా నిలబడతారు. కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి. ధనాదాయం మామూలుగా ఉంటుంది. తరచు రోగంలేని— అసౌఖ్యం అనుభవిస్తూ ఉంటారు. మానసిక ఆందోళన క్రమంగా తగ్గుతుంది. 24, 25 తేదులలో చికాకు, కార్యసిద్ధి సూచనలు.

* * *

### తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

బాహ్యదృష్టిలో ఉత్తమ కాలంగా తోస్తుంది. ప్రస్తుతం పెద్ద చిక్కులు ఏమీ ఉండవు కాని, ఒక పని సులభంగా జరిగితే, మరొక పని చిక్కుగా తయారు అవుతుంది. లెక్కకురాని ఖర్చులు అధిక మవుతవి. సంఘంలో గౌరవం బాగుంటుంది. వ్యవహార రంగంలో ఒకప్రక్క ప్రతిబంధకాలు కనుపిస్తున్నా, మీ ప్రయత్నాలు యథావిధిగా సాగుతూనే ఉంటవి. ఆదాయం మీరు అనుకున్నంతగా ఉండకపోవచ్చు. అకస్మాత్తుగా కలిగే దేహ బాధలవల్ల మీ కార్యక్రమాలలో ఆలస్యము, మార్పులు జరుగుతూ ఉంటవి. మీరు సహనం చూపినకొద్దీ శ్రమ కల్పించి చికాకు పెట్టేవారు తటస్థపడతారు. 20, 21 తేదులలో గౌరవం, దైవ కార్యాలు.

* * *

# వారఫలాలు

## వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

ఈ సమయంలో గ్రహస్థితి అనుకూలంగా ఉన్నది. వృత్తి, ధనాదాయ విషయాలలో ప్రత్యేకమైన మంచి మార్పు వస్తుంది. స్థిరాస్తులకు సంబంధించిన మార్పులు త్వరగా అనుకూలిస్తవి. నిరుపయోగమైన పనులలో కూడా కొంత ధనం వినియోగించటం జరుగుతుంది. మీ బుద్ధిబలం వల్ల మీరు నిర్వహించే పనులు పదిమందినీ ఆకర్షిస్తవి. పేరు—ప్రతిష్ఠలు లభిస్తవి. అసౌఖ్య సూచనలు తగ్గిపోతవి. కుటుంబంలో సంతోషము, సుఖము లభిస్తవి. మీ విరోధుల ప్రాబల్యం తగ్గిపోతుంది. మీ మాటలవల్ల ఎదటివారికి నిరుత్సాహం కలుగకుండా చూచుకొనండి. 23, 24 తేదీలలో పనులలో ఆలస్యము, అయినవారివల్ల తిరస్కారం.

* * *

## ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

తరచు భారమైన పనులను నిర్వహిస్తూ ఉంటారు. పట్టుదలతో గమ్యస్థానం చేరుకుంటారు. ఆదాయం సాధారణంగా ఉంటుంది. చేతిలో డబ్బు—కొరత కనుపిస్తున్నా ఏపనీ ఆగదు. సంఘంలో మీ విలువ బాగుంటుంది. విరోధులను ఎదుర్కొనవలసివస్తూ ఉంటుంది. కాని, అందువల్ల కష్టనష్టాలు ఉండవు. సంతోష సుఖాల నిమిత్తం ధనవ్యయం అవుతుంది. ఈ సమయంలో అధికారులు కొంత వ్యతిరేకభావాన్ని చూపుతారు. కాని, తొందర పడవద్దు. 21, 22 తేదులలో ఉత్తర దిశనుంచి శుభవార్త—బంధువుల రాక.

* * *

## మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

మీ జాగ్రత్తవల్ల రాబోవు సమస్యలను ముందుగా తప్పించుకొన గలుగుతారు. ఆదాయం పెరుగుతుంది. అయితే గాలివార్తలను నమ్మి, పనులు సాగించతగిన సమయం కాదు. ఓర్పు అవసరం. దైవానుగ్రహంవల్ల అన్నివిధాలా మీ స్థితి బాగుపడుతుంది. దూరపు ప్రయాణం చేయవలసి వస్తుంది. వారం మధ్యలో చిన్న చిన్న మాటలు పెరిగి స్పర్ధలు వచ్చే అవకాశాలున్నవి. ఇతరుల వద్ద నుంచి రావలసిన ధనం క్రమంగా వస్తుంది. యథార్థం మాట్లాడటం మంచిదే కాని, ఎదటివారి మనస్సును నొప్పించకుండా చూడండి. ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చూపటంవల్ల బాధలు పెరుగుతవి. 19, 20 తేదులలో ఆదాయ వృద్ధి, మిత్రలాభం.

* * *

## కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

సుఖం, సంతోషం లభిస్తవి. మంచి పనులకు ఆటంకాలు అధికం. మీ కార్యదక్షతవల్ల అన్నీ అనుకూలంగా జరుగుతవి. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. ఈ సమయంలో లోగడ స్నేహంగా ఉన్నవారు మిమ్ములను వ్యతిరేకించటము, మీ అభిప్రాయాలకు దూరంగా ఉన్నవారు మీతో ఏకీభవించటం జరుగుతుంది. ధనాదాయం మామూలుగా ఉంటుంది. వ్యవహార రంగంలో మనస్సును కలవరపరచగల పరిస్థితులు కనుపిస్తవి. ఒక సమయంలో విశేషంగా ధనవ్యయం కాగల అవకాశాలున్నవి. తిరిగి అన్ని విషయాలలోను ప్రశాంతత ఏర్పడుతుంది. 20, 21 తేదులలో అనారోగ్యము, కలహ ప్రసంగాలు.

* * *

## మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

మనస్సులో ఆందోళన కలుగుతూ ఉంటుంది కాని, మీ స్థితిలో లోపం ఆవేమి ఉండదు. శ్రమపడి, పదిమందిలో మంచిపేరు తెచ్చుకుంటారు. వ్యవహార—జయం లభిస్తుంది. విలువగల వస్తువులు కొంటారు. ఒకప్పుడు శక్తికి మించిన బాధ్యతలు పైన వేసుకొంటారు. కాని ఈశ్వరానుగ్రహంవల్ల చాలా సులభంగా నిర్వహించ గలుగుతారు. తూర్పు దిశనుంచి శుభవార్తలు తెలుస్తవి. కుటుంబంలో ప్రశాంతంగా ఉంటుంది. ధర్మకార్యాల మూలంగా ఖర్చులు పెరుగుతవి. 21,22 తేదులలో పెద్దమనుష్యుల స్నేహం, సంతోష వార్తలు. ★

# మనసు

22 వ పేజీ తరువాయి

దుఃఖించని రోజు లేదు. దాని మూలంగా ఆవిడకి ఫిట్సు రావడం కూడా అలవాటైపోయింది.

జానకిరామయ్యగారు ఒకరోజున కొడుకుని ముందు పెట్టుకుని ఇలా అన్నారు—"నువ్వే మాకు సర్వస్వం. నీ సుఖమే మాకు కావలసింది. ఒక ఆడ పిల్లకోసం నీ సర్వసౌఖ్యాలూ పాడుచేసుకోడం భావ్యమా నాయనా ? చెప్పు ! ఇప్పటికీ మించి పోయిందేమీ లేదు.—ఆ రాధ కాకపోతే మరోకళ్ళు.. క్షణంలో నీ కాళ్ళముందు నించుంటారు. చదువ నంటావా .... అలాగే చెయ్యి. నువ్వు చదివి సంపా యించవలసిన అవసరం మనకి లేనేలేదు. కాని .... మాముందు నువ్వు మునుపటి శంకరంలా తిరుగు నాయనా .... మాకు వ్యధ కలిగించకు...."

ఆయన కే జవాబూ చెప్పకుండానే కాలువ ఒడుకి వెళ్ళిపోయాడు శంకరం. ఒడ్డున కూర్చుని కాలువలో రాళ్ళు రువ్వుతూ నాలుగు రోజుల క్రితం తన డైరీలో రాసుకున్నదంతా గుర్తు చేసు కోడం ప్రారంభించాడు:

"ఇంటినీ, అమ్మనీ, నాన్ననీ, అందర్నీ వదిలి కొన్నాళ్ళపాటు ఎక్కడికైనా వెళ్ళిపోవాలని ఉంది. చెప్పద్దూ .... నన్ను చూస్తుంటే నాకే జాలి కలుగుతుంది. పాపం .... చివరి కిలా తయారవుతా నని కలలోనైనా తలచానా ?"

శంకరం తనలో తనే పిచ్చిగా నవ్వుకున్నాడు. ఇలా కొన్నాళ్ళు జరుగుతే పిచ్చివాడై పోగలడేమో... ఏమో ......

"బావా ...." తన వెనక నిలబడి సత్య పిలిచింది.

ఉలిక్కిపడి, తిరిగి చూశాడు. సత్య పక్కన మరో యువకుడు నిలబడి ఉన్నాడు.

"జరిగినదంతా విన్నాను బావా !.... "

శంకరం కాలువ ఒడ్డునున్న పిచ్చి—మొక్కల్ని అతి జాగ్రత్తగా తుంచడం మొదలుపెట్టాడు.

"నీ చదువు .... "

సత్య—మాటకి అడ్డు తగిలి:

"మానుకున్నాను సత్యా! చదవ బుద్ధి పుట్టడం లేదు. అయినా చదివి ఏం వెలగ పెట్టాలి గనుక? నాలుగు తరాల వరకూ తరగని ఆస్తి ఉంది కదూ. నిక్షేపంగా బతుకవచ్చు. నా కేం భయం ? చెప్పు సత్యా !" కాలువలోకి చూస్తూ అన్నాడు.

"కానీ .... ఈ ఆస్తితో మనశ్శాంతిని మాత్రం కొనుక్కోలేను. అదొక్కటే దిగులు సత్యా !"

"బావా !"

"విచిత్రమైన వ్యధ కదూ."

సత్యవతి కన్నీరు పెట్టుకున్నట్లు చూచాడు.

"క్షమించు. ఎప్పుడూ నవ్వుతూ తిరిగే నిన్ను ఏడిపించడం ధర్మంకాదు. వస్తా .... " శంకరం లేవబోయాడు.

"కూర్చో బావా ! నీతో మాటాడాలి" అంటూ తను కూర్చుని, తన పక్కనున్న వ్యక్తిని కూడా కూర్చోమని సైగ చేసింది. అతనూ కూర్చు న్నాడు. క్షణాలు గడిచాయి. ముగ్గుర్లో ఎవ్వరూ మాటాడలేదు.

"ఏదో మాటాడాలన్నావ్" శంకరం అడిగాడు.

"ఇతను మూర్తి; స్నేహితుడు. ఆనాడు స్టేషన్లో ఇందిరని ఒకమ్మాయిని పరిచయం చేశాను; చూడూ! ఆవిడ—అన్నగారు. ఈయన మా బావ శంకరం."

"చదువులో తెలివైనవాడని అందరూ చెప్పు కుంటారు. ఫస్టుక్లాసు వస్తుందను కుంటున్నాం— అంతటితోనే ఆగిపోయావే ? నాకున్న అర్థాలన్నీ చెప్పు మరి" అన్నాడు శంకరం నవ్వుతూ.

"నీతో ఒక ముఖ్యమైన పనుండి వచ్చాము బావా ?"

"చెప్పమన్నానుకదూ."

"మూర్తీ, నేనూ పెళ్ళి చేసుకోబోతున్నాం."

ఆ మాట విని శంకరం ఆనందించాడు.

"కంగ్రాచ్యులేషన్స్. ఇంతవరకూ ఇంత చక్కటి వార్త దాచిపెట్టినందుకు తగిన శిక్ష మీవారే నిర్ణయిస్తారు."

"కానీ .... బావా !"

"మధ్య 'కానీ' ఎందుకు ?"

"....  ....  ... "

"మీరైనా చెప్పండి మూర్తీ!"

"ఎలా చెప్పాలో తెలీకుండా ఉన్నది" అన్నాడు మూర్తి.

"ఇదేమిటి ? అంత చెప్పరాని విషయమా ? శంకించట మెందుకు ? చెప్పండి."

"మీ కథ విన్న తర్వాత ఎవడైనా జాలి చూపెడ తాడు. అలాంటి మీనుండి మరొక సహాయాన్ని అర్థించటానికి వచ్చాము..... సత్యవతిని మీకిచ్చి పెళ్ళి చేయాలని మీవాళ్ళంతా నిశ్చయించుకున్నా రట."

శంకరం అదిరిపడ్డాడు. ఇద్దరివైపూ ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు:

"నాకు నవ్వాలో, ఏడవాలో తెలియడంలేదు. సత్యతో నాకు పెళ్ళా .... మన మెప్పుడైనా ఈమాట అనుకున్నామా సత్యా ! మా పెద్దల్తో కుండ బద్దలు కొట్టినట్టు చెప్పండి మూర్తీ !— నే నెప్పుడూ సత్యని ఆ భావంతో చూడలేదనీ, ఇకముందు చూడబోననీను. వెళ్ళండి. మావయ్యతో ముఖాముఖి మాట్లాడండి. సత్యని ప్రేమించినట్టు చెప్పండి. మీ పెళ్ళి జరగటానికి ఆయన కిష్టం లేకపోతే ఉండనే ఉంది గాంధర్వ వివాహం !"

"బావా ! నువ్వు దేవుడివి."

"పిచ్చిపిల్ల .... మని షెప్పుడూ దేవుడు కాలేడు. అలా అనుకుంటే దేవుణ్ణి కించపరిచిన ట్టవుతుంది. చూడమ్మా, యిలాంటి విషయాల్లో జాప్యం పనికి రాదు. .... నువ్వు నీకు నచ్చిన వ్యక్తిని ప్రేమించి, మనసిచ్చినట్టు నా కింతవరకూ తెలీదు. అమాయి కంగా అగుపిస్తూ, పసిపిల్లలా అల్లరిచేసే నువ్వు ఒక వ్యక్తికి మనసిచ్చావని తెలిసిన తర్వాత ఆశ్చర్య పోతున్నాను. అదృష్టవంతురాలివమ్మా !"

"మీ గురించి సత్య చాలా చెప్పింది. ఇప్పుడు ప్రత్యక్షంగా మీ సహృదయత్వాన్ని అర్థంచేసు కుంటున్నాను" అన్నాడు మూర్తి.

శంకరం అతని భుజం తట్టి—

"చూడు మిస్టర్ ! సత్య చిన్నపిల్ల. నవ్వడం ఒక్కటే చాతనవును. ఆపిల్లని పువ్వుల్లో పెట్టి పోషించడం నీ బాధ్యత. చిన్న పొరపాట్లు సర్దుకు పోవాలి. ఓర్పూ, సహనం కావాలి. .... ఇప్పుడే వెళ్ళండి. మావయ్యతో అంతా చెప్పండి. అవసర మైతే ఈ విషయంలో నా చాతనైన సహాయం తప్పకుండా ఉంటుంది."

"....  ....  .... "

"మీ పెళ్ళి చూచి— తీర్థయాత్రలకు వెళ్ళా లని ఉంది."

"తీర్థయాత్రలా!" ఆశ్చర్యంగా అడిగింది సత్య.

"అవును. ఈ వయస్సులో ఆ కోరిక కలగడం నవ్వులాటగా ఉండచ్చు. అయినా వెళ్ళాలి."

"మళ్ళీ ఎప్పుడు వస్తావు."

"తెలియదు. అందుకే అంటున్నాను—మీ పెళ్ళి చూచే వెడతానని. లేవండి; చీకటి పడుతోంది."

అంతే—

మరో నెల—రోజుల్లో మూర్తికీ, సత్యవతికీ నిర్విఘ్నంగా పెళ్ళి జరిగింది. ఇద్దరూ శంకరానికి కృతజ్ఞత చెప్పుకున్నారు.

## మనసు

పెళ్ళి—పనులన్నీ సద్దుమణిగిన తర్వాత శంకరం తీర్థయాత్రలకు బయలుదేరాడు. తల్లీ, తండ్రీ ఎంత చెప్పినా వినలేదు. వాళ్ళూ వస్తామని ఒడి గారు. ససేమిరా, ఒంటరిగానే వెళ్ళాలని నిష్కర్షగా చెప్పాడు.

తెల్లవారుఝామున ప్రయాణమనగా ఆ రాత్రి—జానకిరామయ్యగారు కొడుకు రెండు చేతులూ పట్టుకుని, కన్నీటితో అన్నారు:

"నన్ను క్షమించు నాయనా!"

శంకరం అదిరిపడ్డాడు!

"ఇంత దారుణమైన పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుందని తెలుస్తే నేనా పాడుపని చేసేవాడిని కాదు. దానికి తగ్గ ప్రాయశ్చిత్తం అనుభవిస్తున్నాను. సత్యని నీ భార్యగా చేయాలనే కుతూహలంతో, చేజేతులా నీ బ్రతుకుని పాడుచేశాను. మాష్టార్ని అనరాని మాటలు అన్నాను. పాపం! కిమ్మనలేదాయన. నేను చెప్పినట్టే చేశారు. నీకు

తెలీకుండానే రాధ పెళ్ళి చేశాడు .... ఈ పాపానికి శిక్ష అనుభవించాలి; తప్పదు. నువ్వు నా కళ్ల ముందు లేకపోతే బ్రతకను. నీ మనసు పాడు చేసుకుని దేశాలు తిరుగుతూంటే చూచి సహించ లేను నాయనా!''

శంకరం ఆశ్చర్యపోయాడు. తన దుస్థితికి కారణం పెంచి పెద్దజేసిన తండ్రి అని తెలియగానే, అతనిలో దుఃఖం పెల్లుబికింది. చిన్న పిల్లాడిలా, వలవలా ఏడిచేశాడు.

—ఇదంతా జరిగి మూడేళ్లకు పైగా అయింది. ఈ మధ్యకాలంలో రాధ—సంసారం గురించి వివరాలు బొత్తిగా తెలియలేదు. ఈ మూడేళ్ళూ ఇష్టం వచ్చినట్టు తిరిగాడు. తన పిచ్చి గాని—ఈ యాత్రల్లో, మజిలీలలో శాంతి ఎక్కడ దొరుకుతుంది? అదేమైనా చేతికి దొరికే వస్తువా? —కాదాయె.

విసుగుపుట్టి యింటికి తిరిగొస్తూండగా, రాజమండ్రి స్టేషన్లో—అర్ధరాత్రి—మాస్టార్నీ, రాధనీ చూశాడు. వాళ్లిద్దరి వాలకం చూసి గాబరా పడిపోయాడు. గబగబా రైలు దిగి, వాళ్లను చేరుకున్నాడు.

రాధ—సంసారం గురించి మాస్టారు చెప్పింది వింటూంటే తల తిరిగినంత పనయింది రాధ లేకతనెంత క్షోభ పడుతున్నాడో, పెళ్లయి అంతకి వెయ్యి రెట్లు క్షోభని అనుభవిస్తోందిట రాధ.

అతను తాగుబోతు—జూదరి. రాధ వంటిమీది నగలూ, ఇంటిదగ్గర రాధ కోసం మాస్టారు దాచిన డబ్బూ—మొత్తం అతని వ్యసనాలకు వినియోగించాడుట. అక్కడికీ తృప్తి తీరలేదు. డబ్బు దొరికేందుకు వేరే మార్గం కనుపించలేదు. వ్యసనాలు వత్తిడి చేస్తున్నాయి.

ఆఫీసులో దొంగతనం చేశాడు. పట్టుబడ్డాడు. జైలుకి వెళ్లాడు. రాధని అతి దారుణమైన స్థితిలో పుట్టింటికి పంపుతున్నాడు.

రాధ ఈ మూడేళ్ళూ నరకం అనుభవించింది. అనారోగ్యానికి గురైంది. మళ్లీ మాస్టార్ని ఆశ్రయించింది.

మాస్టారికి యిప్పుడు రాధని పోషించే స్థితి లేదు. మిగిలిన యిల్లు కాస్తా రేపో మాపో వేలం వేయబడుతోంది. ఆయన కూడా మానసికంగానూ, శారీరకంగానూ కృశించిపోయారు.

ఈ కథంతా విని శంకరం కన్నీరు పెట్టుకున్నాడు.

"నా మాట కాదనకండి మాస్టారూ .... నా చేతనైనంతవరకూ మీకు సహాయం చేస్తాను. రాధ జబ్బు నయమై మళ్లా మునుపటి మనిషిలా తయారవ్వాలి అందుకు ఎంత డబ్బయినా సరే ... వేనిస్తాను.. అప్పటిగ్గాని నాకు మనశ్శాంతి ఉండదు మా నాన్న చేసిన తప్పిదానికి ప్రాయశ్చిత్తం లభించాలంటే, నన్ని సహాయాన్ని చేయనివ్వండి. కాదనకండి మాస్టారూ."

ఆయన శంకరం భుజాన్ని లాలనగా తట్టారు. తనపైన ఆయనకి మునుపటి వాత్సల్యం మాయం కాలేదు.

* * *

గదిలోనుండి మాస్టారు శంకరాన్ని ఆత్రంగా పిలిచారు. దాని వెంటనే మాస్టారి ఏడుపు కూడా వినవచ్చింది. ఏనాడూ ఏడవని మాస్టారు ఇప్పుడు ఏడుస్తున్నారు.

శంకరానికి భయంవేసింది. గదిలోకి పరుగెత్తాడు. రాధని చూచి గట్టిగా, పిచ్చిగా అరిచాడు.

"నువ్వు బ్రతకాలి రాధా! నువ్వు లేకపోతే నే నుండను. నాకోసం బ్రతుకు రాధా! మాస్టారూ .... డాక్టర్ని పిలవండి. అవసరమైతే దేశంలో ఉన్న వైద్యుల నందర్నీ కొవేసేయండి. నా రాధ బ్రతకాలి మాస్టారూ .... వెళ్లండి ఇంకా చూస్తూ అలా నిలబడ్డారేం? మీక్కాదూ చెప్తూంట.... వెళ్లండి."

శంకరం యిక మాటాడలేకపోయాడు.; అలాగే రాధమీద వాలిపోయాడు. మాస్టారు నించున్న చోటనే కుప్పలా కూలిపోయారు. ★

---

# జంతువులు ఆలోచించగలవా?

21—వ పేజీ తరువాయి

కొందరు వార్తాపత్రికలవారు కాని అదేమీ కాదు. కళ ఏవిధంగా పరిణామం చెందినదీ దానివల్ల తెలుస్తుంది ..... ఇది అసలు ఒక అతి ముఖ్యమయిన శాస్త్ర పరిశోధన.... ''

పోనీ తమాషా అనుకున్నా కోతులదే పైచెయ్యి అని తేలింది. ఒక శిశు మనశ్శాస్త్రవేత్తకి ఒక బొమ్మను చూపించారు కోతి వేసింది అని చెప్పకుండా.

ఆయన ఏమన్నాడు? "షిజాయిడ్ టైప్ (Schizoid type)కి చెందిన అతి వివేకవతి అయిన ఒక పది సంవత్సరాల అమ్మాయి వేసిన చిత్రం ఇది'' అన్నాడు.

కుక్కల పక్షంవారూ లేకపోలేదు. లండన్ జూలో 'మామాల్ హవుస్' (Mammal House) క్యూరేటర్ అయిన డెస్మండ్ మారిస్ అభిప్రాయం కుక్క తోక ఆడించటంలో ఒక భాష యిమిడి ఉందని తోక ఏ కోణంలో ఉంటే ఆ భావాని సూచిస్తుందని ఈయన ఊహిస్తున్నాడు.

కుక్కల కథలు ఎన్ని లేవు! న్యూకేసిల్—ఆన్—టయిన్‌లో ఒక కుక్క ప్రతివారం ఒకరోజున ఒక రైలు ఎక్కి సరిగా నాలుగు స్టేషన్ల అవతల దిగి తన మిత్రులను చూసి తిరిగి రైలుబండిలోనే వచ్చేసేది!

ఇంతేకాదు. సాధారణమయిన ఇంద్రియ జ్ఞానానికి సంబంధించిన విషయాలు మాత్రమే కాక ఒక విధమయిన 'దివ్యదృష్టి' ఏదయినా వాటికి ఉందేమోనని డ్యూక్ యూనివర్సిటీ (అమెరికాలోని ఉత్తర కారొలినా రాష్ట్రంలోనిది)లో కొన్ని పరిశోధనలు జరిపారు.

ఉన్నట్లే అని వారు అంటున్నారు. జంతువులన్నిటికీ ఈ దృష్టి ఉంటే నాగరికతవల్ల 'చెడిపోని' వాటిలో ఇది ఇంకా శక్తివంతంగా ఉంటుందేమో!

స్విస్ ఆల్ప్స్ పర్వతాలలో ఒకటి రెండు సంవత్సరాల క్రితం, ఒక చిన్న బృందం ప్రయాణం చేస్తున్నది అప్పుడు పెద్ద మంచు తుఫాను వీస్తున్నది. ఆ బృందంలో బెడ్‌ఫోర్డ్ డ్యూక్, ఒక అమెరికన్ సినిమా నటి, ఇద్దరు సినిమా వ్యక్తులు ఉన్నారు. మంచులో దారి తెలియక ఒక పెద్ద అగాధంవైపుకి నడిచి వెడుతున్నారు సరిగ్గా అయిదు గజాల దూరం ఉందనగా వారి గాడిద ఆగిపోయింది. ఎంత చెప్పినా కదలలేదు.

"దానివల్లనే మా ప్రాణాలు దక్కాయి'' అన్నాడు డ్యూక్.

బాబీ అనే ఒక అమెరికన్ కుక్క, చలికాలంలో 3,000 మైళ్ల అవతల నున్న తన యింటికి నడిచి వెళ్లగలిగింది. స్టువార్ట్ స్టార్ అనే నావకి చెందిన ఒక పిల్లి ప్రమాద వశాత్తు ఆ నావ బయలుదేరేముందు గట్టుమీద ఉండిపోవటంవల్ల సిడ్నీ రేవులోనే ఉండిపోయినా, మరొక నావ ఎక్కి లండన్ చేరుకుంది—ఎనిమిది వారాల తర్వాత.

డెవన్‌లో లైమత్ అనే చోట 1952లో ఒక పెద్ద వరద వచ్చింది ఈ వరద రావటానికి రెండుగంటలు ముందుగా అక్కడి గుర్రాలు భయంతో సకిలించటం మొదలు పెట్టాయి, కుక్కలు ఏడిచాయి, కుందేళ్ళువాటి కలుగుల ఎదిలి వచ్చాయి, ఒక పిల్లికి అకాలంగా ప్రసవం అయింది.

అన్నిటికన్నా విచిత్రం అయిన సంఘటన ఒకటి ఉన్నది. ఇది వివేకానికి సంబంధించినది కానేకాదు. జంతువులు ఎప్పుడూ మానవులతోనే కాలం గడుపుతూ ఉంటే కొంతకాలం తర్వాత తాము మానవజాతికి చెందినవే అనుకుంటాయని డెస్మండ్ మారిస్ అంటాడు.

లండన్ జూలో 'సుసీ' అనే ఒక ఆడపులి ఉంది. చాలా అందంగా ఉంటుంది.

**పక్క పంజరంలోకి ఒకనాడు 'సాహిబ్' అనే మొగపులి కొత్తగా వచ్చింది కాని సుసీ' ఎప్పుడూ సాహిబ్‌ని చూస్తే చీదరించుకునేది**

**స్త్రీలు పులులతో మాట్లాడుతారా?**


★

కోమల శరీరమునకు మెరుగు...
మనోరమ్యమైన సువాసన...

# పంకజ్

## సాండల్ టాయ్‌లెట్ సోప్

పంకజ్ 'సాండల్' తన మనోరమ్యమైన సువాసనతో మిమ్మలిని ఉల్లాసపరిచి మీ కోమల శరీరమునకు మెరుగునిచ్చుచున్నది.






పంకజ్ సోప్స్ &
ఆయిల్ మిల్స్, కొచ్చి.

# 'హేజలైన్' టాల్క్




గాలివలె తేలికైనది
సువాసనగలది
సేదదీర్చేది
మృదువైనది
ఉపశమనము కలిగించేది

**మొుకమలు వంటి మృదువైన పౌడరు!** నీలం-తెలుపు-మరియు-బంగారు రంగులుగల 'హేజలైన్' డబ్బాను తీసుకోండి. శుద్ధమైన మొకమలు వంటి తెల్లని పౌడరును ఒంటినిండా జల్లుకోండి. మీరు ఎంతో ఉత్సాహముగా ఉన్న అనుభవమును పొందుతారు. ఆహా ఎంత చల్లదనము, అబ్బా ఏమి తాజాదనము, అరె ఎంత సువాసన అని హేజలైన టాల్క్ జల్లుకొనిన తరువాత మీరే ఆశ్చర్యపోతారు. అది ఎంతో దివ్యమైనది!

బర్రోస్ వెల్‌కం ఉత్పత్తి

BWY-9 TEL

తనను శాసించడానికి వీ డెక్కడ పుట్టాడు? అనకున్నది మీనాక్షి—మొన్న—మొన్నటి వరకు జోల పాడితే గాని నిద్ర పోయేవాడు కాడు. ఒక రోజు ఎవరో చుట్టాలు వచ్చినప్పుడు కూడా పాడ మని వేధిస్తే, వాళ్ల ఎదురుగా పాడటానికి సిగ్గు వేసి గట్టిగా కోప్పడ్డది. అప్పటినుండి పాడమనేం దుకు కొంచెం బెదురుతున్నాడేమో గాని, పట్టు మాత్రం విడిచిపెట్టడంలేదు.—తను ఎప్పటి కప్పుడు వా డెందుకు మారాం చేస్తున్నాడో మరచి పోతుంది.

"అమ్మా! పాడవే!"

"ఇప్పుడు పాడలేను నాన్నా!.... గొంతుక రాదు. నీతో ఎలా ?"

"ఒచ్చు—నీ కన్ని ఒచ్చు" ముద్దులు ఒలక బోస్తూ అన్నాడు.

అంతరాంతరాల్లో దాగిఉన్న ఏదో తలపు ఒక్క సారి వెలికి వచ్చి బాధ పెట్టింది. నిస్పృహతో ఏనాడో విడిచిపెట్టుకున్న ఆశను అనవసరంగా బల పరుస్తున్నాడు వీడు. విషాద—జలపూరితమైన మేఘం మీనాక్షి—ముఖాన్ని కొన్ని క్షణాలపాటు క్రమ్ముకుంది.. కన్నులు చెమ్మగిల్లాయి. తన కేం పాటలు వచ్చునని పాడమంటాడు ఈ అయిదేళ్ల వాడు ?

మీనాక్షి కళ్లు తుడుచుకుని శూన్యంలోనికి చూస్తూ లాలిపాట ఒకటి పాడింది. ఎప్పుడు నిద్రపోయాడో ఏమో—నిండైన ఆ బుగ్గలలో అంతులేని ప్రశాంతత! ఆ గులాబీ పెదవులపై చెరిగిపోని చిరునవ్వు! మీనాక్షి అవధుల్లేని ఆనం దంతో పసివాడి బుగ్గలు చిదిమి ముద్దుపెట్టు కున్నది.

మీనాక్షి భర్త కేంప్ వెళ్లాడు ఆరోజే. నిద్రకోసం మంచంమీదకు ఒరిగిందే కానీ, నిద్ర పట్టలేదు మీనాక్షికి. ఆమె కలతపడిన మనసు కన్ను మూయ్యనివ్వకుండా అగాధాల్లోకి జారింది దేన్నో వెదుకుతూ. నిజానికి మీనాక్షికి లోటేమిటి? ఆమెకు ఏదో లోటు ఉన్నదంటే లోకం ఎంత మాత్రం ఒప్పుకోదు. సూక్ష్మంగా ఉన్నట్లున్నా తీక్షణంగా చూసే లోకపు కళ్లకు బాహ్యస్వరూపం తృప్తికరంగా కనిపిస్తే చాలు. నివసించటానికి బంగళా లాంటి ఇల్లు ఉన్నదా లేదా ? దంప తులు అనుకూలురా కాదా ? అభిజాతులేనా ? విశిష్టమైన సాంప్రదాయమేనా వీళ్లది ?—తరు చుగా అటువంటి విషయాలే ఆలోచిస్తుంది లోకం—ఈ లోకపు విలోకనాలకు అంతరంగాలతో అంతగా అవసరం ఉండదు. అన్నిటినీ అధిగమించి మానవులకు ప్రత్యేకమైన అభిలాషలు ఉంటా యనేది ఎవరికి వారు ఎప్పుడో ఒక సమయంలో తెలుసుకునే విషయం. కళ పట్లనైనా, కర్తృ త్వంలో నయినా ఎవరి అభిరుచిని వాళ్లు వదులుకో లేరు. మానవేతరులకు కూడా అటువంటి స్వభావం ఉంటుందేమో. కానీ, అది ఏనాడో అంతర్యాతం గానే నిలిచిపోయింది.

మీనాక్షి మనసులో అనేక రూపాలు ధరించిన ఆలోచనలు పరుగెత్తుతున్నాయి. సంగీతన్ని చిన్న తనంనుండి ప్రాణప్రదంగా ప్రేమించిన గాన కళాభిలాషుల్లోను, ప్రేమించబోయే సంగీత రస జ్ఞుల్లోనూ మీనాక్షి లెక్కకు వస్తుంది. ప్రధాన మైన భక్తి ఆలంబనంతో గానపథంలో పయనించి

# జీవిత సంగీత

20-వ పేజీతరువాయి

ముక్తి పొందవచ్చుననే త్యాగరాజుతోనూ, భక్తిని లక్ష్యంగా చేసుకుని సంగీతంతో దాన్ని సాధించి ముక్తి మార్గం చేరవచ్చుననే స్వాతి—తిర్నాళ్ తోనూ కూడా ఏకీభవిస్తుంది మీనాక్షి.

మీనాక్షిని పరిపూర్ణత్వం గల స్త్రీగా ఆమెను చూచినవారందరూ భావిస్తారు. ముప్ఫయ్యేళ్లు ఉంటాయి ఆమెకి. కానైతే ఒకటే—అరా లోటు పాట్లు ఉన్నా గానీ, ఎవరూ ఆ విషయాన్ని గమనించ లేరు. ఆమె అంతర్యంలో దాగిన లోటు ఎవ రికి కావాలి ?

గానాన్ని ఎంత ప్రేమించినా, భావించినా అది మీనాక్షికి లభ్యంకానిదయిపోయింది. సంగీతాన్ని ఎలా అయినా సాధించా లనుకున్నది. అనేక విధాల ప్రయత్నిస్తే అవరోధాలే కలిగినయ్. పూర్వాకృత కర్మ అనేసే వాళ్ల సంగతి వేరు—అటువంటివారి గురించి ఆమె శ్రద్ధ వహించలేదు. తన బాధ తనది; తన వేదన తనది—భగవంతునితో అదే నివేదన. తన నుద్ధరించలేని వాళ్లతో చెప్పుకుని పరిహసింపబడటం దేనికి ? ప్రయోజన మేమిటి? అనుకునేది.

కాంతిమయంగా ఉండవలసిన మీనాక్షి కళ్లల్లో అప్పుడప్పుడు కొంతల నయనాల కాటుక రేఖలు చుట్టుముట్టుతాయి — అసామాన్యంగా కలిగే వెన్నెల జాలువంటి ఆమె ఆనందంలో కలుక్కు మనిపించేటటువంటి కారుచీకటి తలపు.

అల్లాంటి స్థితి యిప్పుడు మళ్లీ వచ్చింది.— ఇంటికప్పువైపు చూస్తూ ప్రక్కకు చేరబడిన మీనాక్షి అంతర్దృష్టిలో స్వల్పమైనా, గత జీవిత స్మృతులు అప్రయత్నంగా కదిలిపోయాయి.

*　　*　　*

అప్పుడు మీనాక్షికి సరిగ్గా పదకొండేళ్లు ఉంటాయి.

ఒకరోజు ఉదయం బడికి వెళ్దామని పుస్తకాలు తీసుకు పెరటిదోవన తన స్నేహితురాలు హేమలత యింటికి బయల్దేరింది. ఆ పిల్ల వెళ్లే వరకి గదిలోనుండి వెలువలికి వస్తున్న సమీరం మధురమైన సంగీతాన్ని కూడా మేళవించుకు వస్తున్నది. తన స్నేహితురాలు అంత బాగా పాడటం ఎప్పుడూ వినలేదు మీనాక్షి. అలా ఆశ్చ ర్యాంబుధిలో మునిగిఉన్న మీనాక్షిని హేమలత ఒడ్డుకు చేర్చింది. అంతే కాకుండా తను కొత్తగా సంగీతం నేర్చుకుంటున్నదని శుభవార్త కూడా అందజేసింది. సంగీతం—మాష్టారు రోజూ వాళ్ల యింటికే వచ్చి నేర్పిస్తాడట—


ఇక ఆరోజు మీనాక్షికి బళ్లో పాఠాలు అర్థ మవనేలేదు. సంగీతమంటే ఏమిటో, దానిలోని పారస్యం ఏమిటో తెలియకపోయినా అదేదో నేర్చు కోవాలనే కాంక్ష మాత్రం ప్రబలిపోతూ ఉంది—

ఇంటికి వెళ్లగానే అమ్మకు చెప్పాలి; చెప్పి ఎల్లా అయినా ఒప్పించాలి—ఒకవేళ కాదంటుందేమో; అయినా కాదనటానికి ఇందులో ఏముంది ? పాటే కదా, నేర్చుకోవా లనుకుంటుంది తను....

ఎన్నెనో ఊహ లల్లుకుంటూ ఇంటికి వెళ్లింది మీనాక్షి. అమ్మ ప్రేమతో పెట్టిన అన్నాన్ని తింటూ, ఎవ్వరికీ తెలియకుండా—రహస్యంగా అమ్మ చెవిలో చెప్పింది—హేమలత సంగీతం నేర్చు కుంటున్నదనీ, తనకూ్కడా నేర్చుకోవాలనుందనీను.

"వాళ్లు గొప్పవాళ్లు—సంగీతం ఏమిటి! సక లమూ నేర్చుకుంటారు. ఆ మాష్టారు ఏ ముప్ఫయ్యో, నలభయ్యో పుచ్చుకుంటాడు—నీ కెందుకు ఊరుకో" అన్నది అమ్మ. తింటున్న మజ్జిగ అన్నంలో చెయ్యి కడిగేసుకుని అలక సాగిం చింది. కన్నతల్లి కాబట్టి మీనాక్షి కోరికను తన కోరికగా భావించి, 'నీ పంతమే నెగ్గనీవే' అంది చివరకు.

మర్నాడు ప్రొద్దున్నే చక్కగా ముస్తాబయి మీనాక్షి స్నేహితురాలి యింటికి వెళ్లింది. సంగీతం మాష్టారు రాగానే తనకూ్కడా నేర్పించమని వినయం ఉట్టిపడుతూ అడిగింది. మేష్టారు నవ్వుతూ పేరేమిటి అని అడిగిన వెంటనే— 'మీనాక్షిదేవి' అని చెప్పింది సిగ్గుగా. 'మీనాక్షి' అంటే చాలదూ—దేవి కూడా ఎందుకు—చేంతా డులా అసహ్యంగా ఉంది అన్నా డతను. అతనికి



# జీవిత సంగీత

సంభైన లోపున ఉంటుంది వయసు. ప్రతిదాన్నీ అపహాస్యం చేయడం అతని అలవాటు కాబోలు. మీనాక్షికి పౌరుషం ఎక్కువ. మాట—పడలేదు. దానికి తోడు కొన్ని తొందరపాటు కూడా ఉంది. 'మీనాక్షి' కీ, 'దేవి' కీ ఉన్న లంకె ఏమిటో చెప్పాలనుకుంది. అందువల్లనే—కానీ, కొత్తదనం అడ్డుపడింది; విరమించుకుంది. అలా ప్రారంభమయింది; ఆ గురువూ, శిష్యురాళ్ల సమావేశం.

ఆరు నెలలు కాలచక్రపు పరుగులో వెనక్కు వెళ్లిపోయాయి. అంతవరకూ మీనాక్షి ఆ సంగీతపు మాస్టారి గురుత్వాన్ని అంగీకరించి, తన శిష్యరికాన్ని భరించింది. ఆపైన ఆమె సహనం భగ్నం కావటం మొదలుపెట్టింది. అయితే సంగీతంలోని అమృతభరితమైన శక్తీ, అది హృదయానికిచ్చే ఎనలేని తృప్తీ అప్పుడప్పుడే మీనాక్షికి అర్థమవుతున్నది. ఆరోహణ, అవరోహణ క్రమాలూ—అవీ తెలుస్తున్నాయి సరిగ్గా. భావం గుర్తిస్తూ పాడటంలోని హాయి గమనించింది. ఒకరు పాడుతుంటే విన్నప్పుడు కలిగే అనుభవానికీ, తను పాడుకుంటూ పొందే అనుభూతికీ గల భేదాన్ని ఆమె గ్రహిస్తున్న రోజులవి.

గీతాలూ, స్వరజతులు ఆపి, కొత్తగా ఒక వర్ణం ప్రారంభించారు గురువుగారు. హేమలత దేన్నయినా గురువుగారు చెప్పిన తక్షణం గ్రహించేయగలదు. మీనాక్షికి అలాకాదు. ఎంతో కష్టపడి చెప్తే గాని, కపాట పట్టుబడదు — పట్టుబడితే మాత్రం స్పుదారి పట్టించడం బ్రహ్మతరంకాదు.

ఆ రోజు వర్ణంలో ఒక కొత్త స్వరాన్ని క్రమంగా పలకడం ఎంతకీ వచ్చిందికాదు మీనాక్షికి.

గురువుగారు కోపం తెచ్చుకుని "ఏదీ, హేమలతా! నువ్వు పాడు ఆ ముక్క" అన్నారు.

హేమలత చురుకుగా అందుకుని అందంగా ..గించి నవ్వింది.

"ఇకనైనా సరిగ్గా అనగలవా ?" ప్రశ్నించారు మాస్టారు మీనాక్షివైపు చూస్తూ. మీనాక్షి భయంభయంగా మొదలుపెట్టింది. 'నిపమ .... గరిస.... నిపమ పనిసరి....ని' అనేటప్పటికి ..గారుకి అపస్వరం రావడమే కాకుండా, గొంతు ..ంగురుగా తయారయింది.

మేస్టారు విసుక్కుంటూ లేచి నిలుచున్నారు. "రేపు చెప్తాతే మీనాక్షి మళ్లీ—" అని వెళ్లిపోతూ, "ఎలా అయినా వీరు విద్యను వెంటనే పరిగ్రహించలేరు" అన్నారు తనలో తనుగా. కాని మీనాక్షి వింది ఆ మాటలు. అసలే ఆవిడ పౌరుషానికి ప్రధానిలాంటిది. ఆ గురువుగారికి, తనకూ ఉన్న ఋణం ఆనాటితో చెల్లించింది.

మానడమైతే మానిందేమో గాని, మామూలుగా రోజూ బడికి వెళ్లివచ్చే మీనాక్షికి గుడిగంటలు వినిపించినా, గీతాలుగా అనిపించేవి. సైరన్‌మోత ..డా సంగీతాన్ని తలపింపజేసేది. అర్థాంతరంగా ..గిపోయిన సంగీత సాధన అంతర్ముఖంగా మరింత కుతూహలాన్ని రేకెత్తించింది.

మీనాక్షి మళ్లీ అమ్మదగ్గర చేరింది— తనకు మంచి మాస్టారి దగ్గర నేర్చుకోవాల నంది వాకబు చేయించగా అటులోపే యిద్దరు సంగీత విద్వాంసు

ఉన్నట్లు తెలిసింది. కానీ, వాళ్లిద్దరూ వాద్యంలో మాత్రమే ప్రవీణులని ఎవరో చెప్పగానే, మీనాక్షి ఉత్సాహమంతా చల్లారిపోయింది. మీనాక్షికి గాత్రం నేర్చుకోవాలని ఆకాంక్ష యెక్కువ. ఆ మాస్టారిదగ్గర అలా వణికిపోతుంది గాని, తన కంఠం బంగారంలాంటి దనుకుంటుంది మీనాక్షి మనసులో— అందుచేతనే వయొలిన్ అయినా, వీణ అయినా నేర్చుకోమని ఎందరు చెప్పినా, యిష్టపడలేదు.

తర్వాత మూడేళ్ల పర్యంతం మీనాక్షి కోరిక తీరే సూచనలైనా కనిపించలేదు. పద్నాలుగేళ్లు నిండి, శరీరపు తీరులోనూ, మనః ప్రవర్తనలోనూ వికాసం పొందుతున్న మీనాక్షి తన తొందరపాటుకు పశ్చాత్తాపపడింది — 'విద్యఅనేదాన్ని ఎన్ని నిందలైనా భరించి నేర్చుకోవాలి. ఆపైన స్వకీయమైన ప్రజ్ఞ ఎంతైనా చూపి, అందరి మనస్సుల్లోని మాలిన్యాన్ని కడగవచ్చుగదా! పొరపాటు చేసింది తను—సహనమనే ఆభరణం తనకు లేనేలేదు' అని పరిపరి విధాల బాధపడే హృదయాన్ని సంబాళించుకునేందుకు ప్రయత్నించేది.

మీనాక్షి హృదయ—ఘాతం క్రమక్రమంగా నయమయే రోజుల్లో ఒకనాడు ఎవరో వచ్చి చెప్పారు: ఆ ఊరికి ప్రఖ్యాత తమిళ విద్వాంసుడొకాయన వచ్చి, విద్యార్థుల శుశ్రూషను పొందుతూ వారిని గాత్ర సంగీత కళాకారులుగా రూపొందించుతున్నాడని తెలియజేశారు. మీనాక్షి మనసు అసామాన్యమైన ఆనందంలో తేలిపోయింది. గురువుతో సంప్రదించి, ఆగిపోయిన సంగీతాన్ని తిరిగి ఆలపించడానికి గొంతు రెక్కలు విప్పుకొనగా, ఆ సంతోషంలో అన్నపానాదులపైన ధ్యాస లేకుండా పోయింది ఆ పిల్లకి.

ఏం లాభం? అంత సంతోషమూ వృధా. దైవసంకల్ప మెటువంటిదో— ఎలా వర్తిస్తుందో తెలుసుకోవడం కష్టం. ఆ మాట పురాణేతిహాసాలూ, ఆధునిక సాహిత్యాదులూ నిర్ఘోషిస్తూనే ఉన్నాయి. స్వల్ప—విషయాల్లో అంతరాయం కలిగిందంటే ఆశ్చర్యమేమిటి?— మీనాక్షి మేనమామకు తన కాబోయే కోడలు అలా గురువుగారున్న మఠానికి వెళ్లి, అక్కడ సంగీతం నేర్చుకోవడం ఎంత మాత్రం నచ్చలేదు. అటువంటి స్థలాల్లో అల్లరిచిల్లరిగా తిరిగే దొంగవేషాలవాళ్ళు, తాగుబోతువాళ్ళు ఉండటం అనేకసార్లు చూచి ఉన్నాడాయన మరి! మీనాక్షిని అక్కడికి పంపవద్దనీ; ఆ విద్వాంసుడినే యింటికి రప్పించి నేర్పిస్తే మంచిదని సలహా యిచ్చాడాయన మీనాక్షి తల్లిదండ్రులకి — కాని, మఠంలో మఠం వేసుకు కూర్చున్న ఆ మహా విద్వాంసుడు తనకు ఎవరి యిళ్లకీ వెళ్లే అలవాటు లేదని మొదటే చెప్పిఉన్నాడు. మీనాక్షి ఈ నిర్బంధాన్ని సహించలేకపోయింది. చేయగలిగింది లేక కొన్నాళ్లవరకు వెళ్తానంటే వెళ్తానని సాధించింది. తల్లితండ్రులు ఆ పోరు భరించక తప్పలేదు కొన్నాళ్లపాటు. ఆఖరుకు ఒకనాడు తల్లి గట్టిగా కసురుకున్నది అసహనంతో—

మీనాక్షి కళ్లల్లో విశృంఖల జలపాతాలు స్రవించినాయి; నేత్రాంచలాల్లో కారు-మబ్బులు తొంగి చూశాయి. తనకు మరి సంగీతప్రాప్తి లేదని ఆ కొన్ని గంటలలోనే అవగతమయింది. అక్కడి నుండి తనలో తను బాధపడి కుములడమే కాని వేరొకరితో చెప్పుకొని మానసిక వేదనను మరచిపోయే ప్రయత్నం చేయటం మానుకుంది.

నిరాశా నిస్పృహలు మీనాక్షిని ఆవరించుకున్నాయి. కాలక్రమేణ అలభ్యమైన వెన్నో లభ్యమైనా గాని— తలచినంత మాత్రానికి కోరిన వెన్నో నెరవేరినా గాని, అవేవీ మీనాక్షి పెదవులపై 'చిరునవ్వు' వెలిగించలేక పోయాయి; ఆమె గుండెల్లో పేరుకొన్న అసంతృప్తిని కరిగించలేక పోయినాయి. అటువంటి కాల—గమనంలోనే ఒక శుభముహూర్తాన మీనాక్షికి వివాహం జరిగింది. అమూల్య మనబడే ఆ క్షణాలైనా మీనాక్షి వదనంలో జీమూతంలా అలుముకున్న గంభీరతను సడలించలేకపోయాయి.

అయినా మానవ జీవితంలో మార్పు జరుగకుండా ఉండదు— ఎంత సౌఖ్యానంద డోలికలలో ఊగే వారికైనా మార్పు కావలసి ఉంటుంది. కొందరి జీవితాల్లో మార్పుకు కష్టాలతోనే రూపుదిద్దుతాడు భగవంతుడు. అదంతా కర్మానుభవం 'అని చెప్తారు వేదాంతులనిపించుకోవాలనుకునే వారు. అంతేకాదు; కొందరి కొందరి జీవితాల్లో ఆశ్చర్యంగా అతి చంచలమైనది ఈ మార్పనేది. అది ఆనంద సాగరంలో సౌఖ్య—నావలో విహరింప జేస్తుందో, లేక ఏ క్షణాన అయినా మనోవేదనలా గూడు కట్టుకున్న మంచుకొండలమీదనుంచి దుఃఖమయ అగాథాల్లోకి తోసి ఊరుకుంటుందో తెలియదు ఎవరికీ.

తిమిర రేఖలు సడలిపోతూ సూర్యకిరణాలు భూమిపైకి పరతెంచుతున్న ఒక శుభోదయాన మీనాక్షి పెదవులపై ఏనాడో విడిచి వెళ్లిన చిరునవ్వు ఆత్మబంధువును చూచి వెళ్లటానికి వచ్చినట్లు వచ్చింది ఒకసారి. దానికి కారణం మీనాక్షికి తను గర్భవతి అనే ఊహ గాఢంగా కలగడమే. అప్పటినుండి మీనాక్షి కనడం మాట అలా ఉంచి, మీనాక్షి—ప్రమేయంలేకుండానే ఆవిడ మనసు అనేక రకాల కలలు కనడం ప్రారంభించింది.

ఐదేళ్ల బిడ్డను ఒడిలో పెట్టుకుని, 'తన తీరని కోరికను కొడుకుగా వీడు తీర్చగలడా?' అనుకున్నది మీనాక్షి ఒకనాడు— మళ్లీ ఆశాసౌధాలు ఆకాశమెత్తుకు లేచాయి; కొత్త చివురులాంటి ఆశలు.

—వెన్నెలలో వెన్నముద్దలు అందిస్తూ, సరిగమలు పలికించి మురిసిపోయింది—

—వాడు కోయిలను అనుకరించి ముద్దుగా 'కూ' అంటే చలించిపోయింది ఆనందంతో.

భగవంతుడు దయామయుడు కాడని మనస్ఫూర్తిగా—దృఢ విశ్వాసంతో అనగల సాహసం ఎవరి కుంటుంది? అలా అనడం పాపానికి హేతువు. కానీ ఒకరోజు, వీధిలో ఆడుకుని ఇంటికి చేరిన మీనాక్షి—కొడుక్కి జ్వరంవచ్చింది—మర్నాటి కది తీవ్రం అయి మశూచికంఅని తేలింది— ఆ తర్వాత రెండురోజులకే మీనాక్షి—కళ్లముందు అదృశ్యమైపోయాడు ఆమె కన్నవాడు.

ఏమిటి చేస్తుంది మీనాక్షి? మహా సాహసంతో ప్రాణం, సర్వం త్యజించి భయాన్ని ఎదుర్కొని కొడుకుకోసం పై లోకాలకు వెళ్లగలదా? ఏ లోకాలకు వెళ్లాడో తన కొడుకు? అక్కడ తన కొడుకును గుర్తుపట్టగలదా—అసలు వేరే లోకాలంటూ ఉన్నాయా? ఏమో మరి. లేకపోతే ఈ లోకంలోనే ఉంటాడు తన కొడుక్కు, ఎక్కడ ఉన్నాడని వెతకాలి



ఒకే ప్యాకెట్టుకు
చాలాకప్పుల
కాఫీ
Pure, Refreshing & Healthful
ఆంధ్రా కాఫీ పౌడర్
ANDHRA Coffee
రెడ్ లేబుల్ కాఫీ
An Ideal Beverage For The Whole Family
రెడ్ లేబుల్ కాఫీ
చిక్కనిడికాక్షను, ఖర్చుకు మంచి ప్రతిఫలము......
ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ,
H.O. గుంటూరు-2.

# జీవిత సంగీత

లేదు ?— ఆలోచనలతో నలిగిపోయింగి కళ్లల్లో నీళ్లు కరుడయ్యేవరకు ఏడ్చింది. భగవంతుణ్ణి దూషించింది—తన జన్మను ద్వేషించుకొంది. ఇన్ని సమస్యల మధ్య, అంత విచారంలో క్రమంగా ఆరోగ్యాన్ని కోల్పోవసాగింది మీనాక్షి. అయితే మీనాక్షి భర్త ఆమె విషయంలో ఏ మాత్రం జాప్యం చేయలేదు. భార్య వ్యాకులపాటు పోగొట్టటానికి అనేక ప్రయత్నాలు చేసి డాక్టర్లతో స్వయంగా సంప్రదించి వెంటవెంటనే బలపూర్ణత కలిగించే ఆహారమూ, టానిక్‌లూ ఇప్పించి త్వరలోనే ఆమెను తిరిగి మనిషిగా చేయగలిగాడు. ఆమె మనోవికాసం కోసం నిగ్యమూ అనేక ప్రదేశాలు త్రిప్పాడు. అతని ప్రయత్న ఫలంగా మీనాక్షి హృదయ దౌర్బల్యం పోయి నిబ్బరం అలవడింది. తనకోరకు కాకపోయినా తనచుట్టూ ఉన్నవారి కోసమైనా అన్నం తింటూ, ఈ ప్రపంచంలో ఉండాలి అనే వైరాగ్యభావం ఉగయించింది—

జీవితం అనే ప్రణాళికను ఎందుకు నిర్వహిస్తున్నాడు భగవానుడు ? అందువల్ల అతనికి కలిగే ఆనంద మెటువంటిది ?— ఈ సృష్టి విశ్వకర్తకు నికుంజ—కేళిలా ఉంటుందట.... కావచ్చు ! కానీ, మానవ హృదయాలు ఎంత ఖేదాన్ని అనుభవించి నశిస్తుంటాయి. ఆ బాధ భగవంతుడికి తెలుసా నిజంగా ?— మానవుడు మొదట బ్రతుకంత సుఖమయమైనది మరొకటి లేదనుకుంటాడు— కొన్నాళ్లకి బ్రతుకంటే ఏమిటని ప్రశ్నించుకుంటాడు. మనస్సు పరిణతి చెందుతున్నకొద్దీ, జీవితాన్ని అధికంగా వాంఛించడం మానుకుంటాడు. ఏదేమైనా, ఒకరిని చూస్తూ ఒకరు బ్రతకడమే జీవితానికి అర్థం కాబోలు.

గంటలకొలది ఆలోచించడం మీనాక్షికి అలవాటయింది. మళ్లీ పిల్లలు కలగలేదు ఆమెకి. కొన్ని దీర్ఘ నిశ్వాసాల మధ్య జీవితం అలాఅలా గడచిపోతున్నది.

పది గంటలు దాటిన ఒక రాత్రివేళ తలుపులు చేరవేసి, కొత్తగా వచ్చిన 'సంగీత దర్పణ' గ్రంథం తిరగవేస్తూ కూర్చుంది— భర్త ఉద్యోగరీత్యా పై ఊరికి వెళ్లాడు. అతను రాత్రికి రావలసి ఉండడంచేత ఎదురు—చూస్తూ కూర్చున్నది. ఇల్లంతా నిశ్శబ్దాన్ని ఏలుతున్న సమయం.

తలుపులు తెరచి మళ్లీ మూసిన శబ్దం అయింది. భర్తకదా అనే ఉద్దేశంతో తలఎత్తి చూచిన మీనాక్షి దిగ్భ్రాంతితో క్షణంపాటు చూపులు కదపలేకపోయింది. ఆమె ఆశ్చర్యానికి కారకురాలైన పాతికేళ్ల కాపు—యువతి వచ్చి హఠాత్తుగా కాళ్లను చుట్టుకొంది— అంతే కాకుండా వలవల ఏడవటమే ప్రారంభించింది. మీనాక్షికి ఆ యువతి తెలుసు. అయినా ఈ పరిస్థితి కెందుకొచ్చిందో తెలియలేదు— అర్థంకాలేదు. ముఖ్యంగా ఆగంతుకురాలి చేతుల్లో నిద్రపోతున్న పసిబిడ్డ మీనాక్షిని ఆకర్షించాడు. ముద్దులొలికే బిడ్డమొహం చూస్తూ ఏ తల్లి అయినా కంటనీరు పెట్టగలదా ?

—చప్పున ఆమె చేతుల్లో నలిగిపోతున్న అబ్బాయిని తన చేతుల్లోకి తీసుకుని పరుపుపైన పరుండబెట్టింది. తన పాదాలదగ్గర దుఃఖిస్తూ కూర్చున్న యువతి—భుజాన్ని స్పృశిస్తూ—

"ఏం ! గౌరీ! ఎందు కేడుస్తున్నావ్ ? నేనేదో తీర్చగలనన్నట్టు వచ్చావు— నీ బాధ ఏమిటో చెప్పు ముందు" అన్నది.

ఆమె అన్నది వెక్కుతూ, "మీరు వన్నెరగక పోయినా, మీ పరువు—పెతిష్ఠ, మంచితనం నా కెరికే తల్లీ ! ఆ ధయిర్యంతోనే ఈడ కొచ్చినాను." తల వంచుకుంది.

"అయ్యో ! నువ్వు నాకు తెలియకేం గౌరీ ! కాకపోతే, నీ పేరు నా కెలా తెలుస్తుంది ? చాలాసార్లు నిన్ను వీధిలో చూశాను. నీ అందానికి ఆశ్చర్యపోయాను కూడా. ధనవంతులం అయినంత మాత్రాన బీదవారిని కన్నెత్తి చూడమనుకుంటున్నావా ? పిచ్చిదానా !" అంది మీనాక్షి.

గౌరి ఒక నిట్టూర్పు విడిచింది.

"ఏటో ! ఎంతందముంటే ఏంటమ్మా ! పురుసు డనురాగం లేకపోయాక" తిరిగి కళ్లు తుడుచుకుంది.

"సరే, నీ కష్టమేమిటో చెప్పు మరి; సాధ్యమైతే ఏదో సహాయం చేస్తాను."

"ముందు నా కత యినండి అమ్మగోరూ !.... మీ రొప్పుకోకుంటే నా గతేటవుద్దో ?"

"చెప్పు మరి"

"తల్లీ ! ఏడాదిక్రితం చయిత్ర మాసంలోనండి ఈ బిడ్డ నా కడుపున పడ్డది. ఎంత దురదుష్టమంతుడై పుట్టినాడో గాని, ఈడి తండ్రి కన్నోణ్ణి ఓ కంటయినా చూడలేదు— పైగా మలుపేధిలో ఉన్న మాయలాడిమీద మనసు తిరిగి, నావైపు కూసింతగా ఉన్న చూపుకూడా మానాడమ్మా— జోతిస్కుణ్ణడిగితే 'నీ కర్మ' అన్నాడు. కానీ మావోడి చేష్టలేవీ నన్ను...." గౌరి ఆపుకోలేని దుఃఖంతో చెరగు నోట్లో కుక్కుకున్నది. మీనాక్షికి అర్థమయింది. ఓదార్చలేక నిస్త్రాణతో ఉన్నదున్నట్టుగా కూర్చుంది ఆ దృశ్యాన్ని చూస్తూ. కొంతసేపటికి గొంతులోని బాధనంతనూ దిగమ్రింగుతూ, మళ్లీ చెప్పనారంభించింది గౌరి:

"ఆ డింత నిరాదరన చేసినా భరించినాను. నిన్న మాపటేల ఒక విషయం విన్న నేను మరి సమ్మదాయించుకోలేకపోయినానమ్మా ! ఆ ముగ్గురు మొగుళ్ల ముగత నా బిడ్డని కూడా తన దగ్గరికి తెచ్చేమని ఆరడిచ్చిందట— అకాణ్ణించి నాకు తిండి సయించదు— కునుకు రాదు. మా కులాల్లో సవితి-పోరు తలుచుకుంగానే నా ఒళ్లు జలదరించిపోయింది తల్లీ !— రేపు నా బిడ్డని కోర్టులో పెట్టయినా తీసుకుంటడు.... ఏమి సెయ్యను.... దిక్కు తోచదు...."

ఆ మాటతో మీనాక్షికి ఉత్సాహం వచ్చింది. ముందుకు ఒరిగి, "ఇక నువ్వు భయపడకు గౌరీ ! నీ భర్త అల్లాంటి పెంకి—పనులు చేస్తే కోర్టులో పెద్దపెద్ద వాళ్లను నీ తరఫున ఉంచి, నీ కొడుకు నీకే దక్కేటట్టు చేయిస్తాను. సరేనా ?" ఆత్రతగా అడిగింది.

గౌరి మొహంలో నిరాశ పోలేదు. కాలి మట్టెను చేతో తడుముకుంటూ ఎటో చూస్తూ అన్నది :

"అన్నీ ఆలోచించానమ్మా ! పగ—పట్టాడంటే ఏనాడో కన్నవాణ్ణే మింగేసే కక్కోటకుడు. కట్టుకున్న భార్యనే అభిమానించనోడు, ఆదరించనేనోడు కొడుకును చంపలేకపోతాడా— అదుణ్ణే తల్లీ ! నే నొకవిషయం అడుగుతాను— మీ ఇష్టం చెప్పుతారా అమ్మా ?...."


"అలాగే చెప్పు; చూద్దాం."

"ఎందుకో ఈ సంగతి తమర్నడగడానికే నా ఒల్లొనుకుతుంది.... అయినా చెప్పకుండలేను! అమ్మా !...."

"గౌరీ ! ఆగిపోయావేం ?"

"నా బిడ్డకు యింత ముద్ద పెట్టి మీ యింట్లో.. మీ యింట్లో ఒకడిగా చెప్పి.... మీ పాదాలదగ్గర పోసించగలరా తల్లీ !.... చెప్పరూ ?" ఆశగా మీనాక్షివైపు చూచింది.

(సశేషం)



"ఏమిటోయ్, నువ్వు మా కెవరితోనూ చెప్పకుండా మేకులు పదును పెట్టించావుట!"

# ప్రాయశ్చిత్తం

19-వ పేజీ తరువాయి

చదివించాలని కోరిక ఉన్నది. అందుచేతనే సుంద్రరావును చదవమని పోరు పెట్టాడు. కాని, సుంద్రరావు అందుకు సుతరామూ ఒప్పుకోలేదు. అతడికి ఇంటి పరిస్థితులు కరతలామలకం. తాను వెంటనే ఏదయినా ఉద్యోగం వెతుక్కోకపోతే ఇంటిగౌరవం నిలబడదని గ్రహించి, ఆ ప్రయత్నంలో మునిగిపోయ్యాడు. పలుకుబడిలేక, పెద్ద చదువులూలేని సుంద్రరావుకు ఉద్యోగమే దొరకలేదు. రోజులు గడుస్తున్నకొద్దీ, తండ్రికి రిటైరయిన తరవాత చేతికొచ్చిన పైకం తిరిగిపోతూవుంటే, భవిష్యత్తును తలుచుకొని కంపించిపోయ్యేవాడు. విసిగి, వేసారి చివరికి సుంద్రరావు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగానికి దరఖాస్తు పడేశాడు. ఆజానుబాహుడు, చదువుకొన్నవాడు, ఆకర్షణీయమయిన విగ్రహం కలవాడవటంచేత సుంద్రరావు ఆ ఉద్యోగానికి ఎన్నుకోబడ్డాడు. విజయనగరం పోలీసు ట్రయినింగ్ స్కూలులో ట్రయినింగ్ అయిపోయిన తరువాత సుంద్రరావును గుంటూరు జిల్లాలోని పెదనందిపాడు పోలీసు స్టేషనులో నియమించారు. తరువాత ఆరు నెలలకే వెంయ్యిన్నూట పదహార్ల కట్నంతో పెళ్ళి కూడ జరిగిపోయింది. అతడి భార్య నళిని, కొద్దిగా చదువుకొన్నపిల్ల కావటంచేత దర్పం లేక ఒద్దికగా సంసారాన్ని నిర్వహించుకొస్తోంది.......

ఇదీ ఈ కుటుంబపు సంక్షిప్త పూర్వగాథ......

సుంద్రరావు లేచి, ముఖ ప్రక్షాళన పూర్తి చేసుకొని, కాఫీ గ్లాసు చేతిలో పట్టుకొని వసారాలో కొచ్చాడు. కోటేశ్వర్రావు మంచంమీద కూర్చుని వార్తాపత్రిక చదువుతున్నాడు. సుంద్రరావు తాను కూడ వెళ్ళి తండ్రి పక్కనే కూర్చుని వార్తా పత్రికలోని లోపలి రెండు పేజీలు తీసుకొని చదవటం మొదలు పెట్టాడు ఇద్దరు మౌనంగా అయిదు నిముషాలు పత్రిక చదవటంలో నిమగ్నులయ్యారు. ఇంతలో అక్కడికి సరోజవచ్చి "బాగుంది! ఇద్దరూ అట్లా పేపరు చదువుతూ కూర్చుంటే కోమటికొట్టు కెళ్ళి సేమియా పొట్లం నేను తెచ్చేదా?" అన్నది, చిరు కోపంతో.

తండ్రి కొడుకులు ఒక్కసారి తలఎత్తారు. కోటేశ్వర్రావుకు ఇంత అర్జెంటుగా సేమియా పొట్లం కావలసిన అవసర మేమిటో తెలియలేదు. ఇవ్వాళ ఏ పండుగాకాదు. కనీసం పర్వదినమయినాకాదు. "ఇప్పుడు సేమ్యా పొట్లం ఎందుకే"

"అయ్యో! నీ కింకా తెలియదా నాన్నా? ఇవ్వాళ వదిన పుట్టిన రోజు పండుగకాదూ?"

"అదేమిట్రా? నా కెవరూ చెప్పనేలేదే? సుందరం! అమ్మాయికి చీరయినా కొన్నావా?"

సుంద్రరావు లేదన్నట్లుగా తల వూపాడు.

"అదేం పనిరా? పుట్టినరోజు పండక్కి చీరయినా కొనుక్కోరూ? బాగానేవుంది"

"అవునులే! మొన్న నా పుట్టినరోజు పండక్కి ఒక వోణీతెచ్చి పడేశారూ! ఇప్పుడు వదినకు చీరె కొనండి. అంతే" అంటూ సరోజ ముఖం ముడుచుకొన్నది.

ఇంతలో లోపలినుంచి నళిని, "ఇంకెన్ని రోజుల్లే సరోజా? వచ్చే పుట్టినరోజు పండక్కి ఆ వచ్చే ఆయనే చీర కొంటాడు" అన్నది.

"ఆ! కొంటాడు!! ఇప్పుడు అన్నయ్య నీకు కొన్నాడుగా! అట్లాగే ఆయనా నాకు కొంటాడు.... సరేగాని అన్నయ్యా! నేమ్యా సంగతి మర్చిపోకు" అంటూ సరోజ ఇంట్లోకి వెళ్ళింది.

సరోజ వెళ్ళాక రెండు నిముషాలు ఎవరూ మాట్లాడలేదు. కోటేశ్వర్రావు, "అది అన్నమాటలు నిజమేరా! అమ్మాయికి చీరయినా కొని ఉండాల్సింది. ఈ డబ్బు ఇబ్బందులు ఎప్పుడు ఉన్నవేగా?" అన్నాడు.

"పోనీలే నాన్నా! ఇప్పుడు ఎక్కడో అప్పుచేసి.."

ఇంతలో బైటనుంచి, "సుందర్రావ్" అనే కేక విన్పించింది. సుందర్రావు కాఫీ తాగటం పూర్తిచేసి గ్లాసు కింద పెట్టి బయటకు వెళ్ళాడు. బయట పోలీసు కాన్‌స్టేబుల్ లతీప్ నిల్చుని ఉన్నాడు.

"ఏమిటి లతీప్‌భయ్యా?"

"ఏమీలేదు భాయీ! ఎస్. ఐ. గారు నిన్ను వెంటనే రమ్మన్నారు.

మహమ్మదీయులలో తెలుగు ఉచ్చారణ లోప భూయిష్ఠంగా ఉంటుందనే లోకోక్తి లతీప్ మాట్లాడే తెలుగు వింటుంటే అబద్ధమనిపిస్తుంది.

"అదేమిటి లతీప్? ఈరోజు నాకు 'ఆఫ్' కదూ? నన్నెందుకూ రమ్మనటం?"

"నీకింకా తెలియనే తెలీదా? మామిళ్ళపాడు కరణంగారింట్లో తెల్లవారుజామున దొంగతనం జరిగింది. సుమారు రెండువేల రూపాయలు దోచుకొన్నారుట. ఎస్. ఐ. గారూ, 'హెడ్' గారూ వెడుతున్నారు. ఎక్కడికైనా 'రైడ్' వెళ్ళాల్సింటుందేమోనని, నిన్ను మరోరోజు 'ఆఫ్' తీసుకోమని ఇవ్వాళ్టికి డ్యూటికి రమ్మన్నారు. త్వరగా వచ్చేయ్... అంటూ లతీప్ త్వర త్వరగా వెళ్ళిపొయ్యాడు.

సుందర్రావు లోపలికొచ్చాడు. "దిక్కుమాలిన ఉద్యోగంనాన్నా! ఛీ! ఛీ! వారాని కొకరోజయినా రెస్టు తీసుకోవటానికిలేదు. నేరకపోయి చేరాను. చస్తున్నాను" అన్నాడు విసుగుతో.

"బాగుందిరా. ఇట్లా చీటికి మాటికి విసుక్కొంటుంటే ఎట్లా? ఉద్యోగం అన్న తరువాత అన్నీ ఈ రకంగానే అఘోరిస్తాయి. ఏ ఉద్యోగంలోనూ పరిపూర్ణమయిన తృప్తి, స్వాతంత్ర్యమూ లేదనుకో" అన్నారు కోటేశ్వర్రావుగారు.

"అదికాదునాన్నా. ఇవ్వాళ నాకు రెస్టుకదా? ఈ ఖూనీలూ, దొంగతనాలూ ఎప్పుడూ ఉండేవే. నా కోసరం ప్రత్యేకంగా కబురు చేయటం ఎందుకు? అసలు సంగతి ఏమిటంటే నేనంటే మా ఎస్. ఐ. కి 'హెడ్' కు మంట. అందరిలోకీ నే నొక్కడినేగా చదువుకొన్నది"

"అబ్బాయ్. ఉద్యోగం చేస్తున్నంతకాలం అందరితో మంచిగా ఉండి, నెట్టుకు రావటమే గొప్ప. తెలిసిందా?........అయినా ఇంకెంత కాలం చెప్పు? ఆ సర్వీసు కమిషను సెలక్షను రాగానే ఈ ఉద్యోగం ఏటూ వదిలేసేదేగా?...... ."

"అంతేలే. ఆ సెలెక్షన్ వచ్చిన మరులోజే ఎస్. ఐ. మెహంమీద కొట్టినట్టు రాజీనామా కాగితం ఇవ్వనా?" అంటూ సుందరం విసురుగా లోపలికెళ్ళి "నళినీ" అని కేకేశాడు.

"వస్తున్నానండీ" అంటూ, లోపలినుంచి నళిని వచ్చింది. ఆమె ముఖంలోని చిరునవ్వు, కళ్ళలోని కాంతి ఆమెకు ప్రత్యేకమయిన శోభను తెచ్చిపెట్టినాయి.

"నళినీ ఇప్పుడు నేను డ్యూటీకి వెళ్ళాలి"

"అదేమిటండీ? ఇవ్వాళ........"

"ఈ ఉద్యోగానికి సెలవు కూడానా? వెంటనే రమ్మనమని తాకీదు పంపించాడు ఆ ఇన్‌స్పెక్టరు. తప్పేదేముంది? పెట్టెలో డ్రస్సు వున్నదికదూ? తీసి రెడీగా పెట్టు. నేను నీళ్ళు పోసుకుని వస్తాను" అంటూ సుందర్రావు తువ్వాలు కట్టుకొని మరో తువ్వాలు భుజాన వేసుకొని, బావి దగ్గరకు బయలుదేరాడు. సరోజ ఇది అతడి

## ప్రణయలీల!

**కిళాంబి సరస్వతీదేవి**

నీ జడలోని పూవునై
పూవులోని తావినై
తేనె త్రావు తేటినై
నిను వీడని నీడనై

నీ కోసమె జీవిస్తాను!
నీ ఒడిలోనె మరణిస్తా!!

నీ మదిలో పాటనై
పాటపాడు పిట్టనై
మాటలాడు పికమునై
నాట్యమాడు నెమలినై

నీదరినే సంచరించుచు
నీ యెదలోనే నిదురిస్తా!!

నీ తోడిది నరకమైన
నా పాలిటికది నాకమే
నీవు లేని స్వర్గలోకము
నా పాలిటి యమలోకము

నీ కోసమె జీవిస్తాను!
నీ యెదలో నిదురిస్తా!!

వెనకాలే సబ్బుపెట్టె తెచ్చి బావి గట్టుమీద పెట్టి వెళ్ళింది.

నళిని పెట్టెలోంచి ఖాకీదుస్తులుతీసి, ఇవతల పెట్టింది. గుండీలు చిన్న గాజు డబ్బాలోంచితీసి, చొక్కాకు అమర్చింది. ఆ తరవాత "జి. యు." అనే ఇత్తడి అక్షరాలూ, పోలీసు వెంబడా తళ తళా మెరిసేటట్లు పాలిష్ చేసింది ఆ పిమ్మట బూట్లు, బెల్ట్, తీసి పాలిష్ చేసి టేబుల్ మీద పెట్టింది. ఇంతలో సుందర్రావు నీళ్ళు పోసుకొని వచ్చాడు. తన డ్రస్సును అమరుస్తున్న భార్యను చూసేసరికి అతడి కళ్ళు కృతజ్ఞతతో మెరిసినవి. "ఛీ! ఏం ఉద్యోగం నళినీ. నీ పుట్టినరోజు పండుగనా డయినా ఇంట్లో ఉండలేక పోతున్నాను" అన్నాడు.

భర్త రాక గమనించి, పాలిష్ చేయటంపూర్తిచేసి నళిని లేచి నిల్చున్నది. "అవేం మాటలండీ? మనం అనుకొన్నప్పుడు, కావలసి వచ్చినప్పుడు సెలవులు దొరుకుతాయా? ప్రతి చిన్న విషయానికి మీరు మనస్సును పాడు చేసుకోకండి. డ్రస్సువేసుకొంటుండండి. నేను ఇప్పుడే కాఫీ తెస్తాను" అంటూ ఆమె లోపలి కెళ్ళింది.

కొద్దిరోజుల క్రితమే కొన్న సెకండ్‌హాండ్ సైకిలెక్కి సుందర్రావు ఇంటినుంచి బయలుదేరే సరికి గంట ఎనిమిదిన్నరయింది.

పినసందిపాడు చిన్న గ్రామం. నందివెలుగు దగ్గిర బస్సు దిగి, వంద గజాలు ముందుకుపోతే చిన్న వంతెన, వంతెన పక్కగా చేలలో గుండా చిన్న బాట కనిపిస్తాయి. ఆ బాట వెంబడే మైలుదూరం నడిస్తే కనిపించే మొదటి గ్రామం పినసందిపాడు. ఈ గ్రామం ఒకవిధంగా పెద్దదనే చెప్పవలసి వస్తుంది. సుమారు వెయ్యి ఇండ్లతో, అన్ని గ్రామాలవలెనే అన్ని రకాల జాతులతో రెండు, మూడు పార్టీలతో, పంచాయితీతో, పంచాయితీ అధ్వర్యానవున్న ఒక స్కూలు, రేడియో మొదలయిన సరంజామాతో వున్నది. ఇన్ని ఉన్నా, ఈ గ్రామంలో ఒక్క ప్రభుత్వ కార్యాలయపుశాఖ అయినాలేదు. ప్రభుత్వ ప్రతినిధు లనదగినవారు ఆ వూరి పోలీసు స్టేషనులోని సిబ్బంది మాత్రమే. తత్కారణంగానే పోలీసు సిబ్బందికి ఈ మారుమూల గ్రామంలో ప్రత్యేకమైన హోదా, గౌరవం, స్థానం లభించినవి. మునసబు తనకున్న నాలుగు ఇండ్లలో ఒక దానిని పోలీసు స్టేషను ఏర్పరుచుకోవడానికీ, మరొక దానిని సబ్ ఇన్‌స్పెక్టరు నివాసానికీ ఇచ్చివేశాడు. అట్లాగే వూళ్ళోని మోతుబరి రైతులంతా తమకున్న ఇళ్ళల్లో పోలీసు కాన్‌స్టేబుళ్ళు ఉండటానికి అనుమతించారు. గ్రామంలో మునసబు, కరణం, మోతుబరి రైతు పిచ్చిరెడ్డి వంటి పెద్దలకు ఎటువంటి గౌరవం లభిస్తుందో అటువంటి గౌరవమే పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకూ లభిస్తుంది. ఆయన కూడ గ్రామ పెద్దలలో ఒకడుగా జమ. గ్రామంలో మంచికి, చెడుకీ ఈయన సలహా తీసుకొంటుంటారు. చుట్టు పట్లవున్న పది పన్నెండు గ్రామాలకు ఇదే పోలీసు స్టేషను. అదే ఆ గ్రామవాసులకు గర్వకారణం.......

సుందర్రావు పోలీసు స్టేషనుకు వెళ్ళేసరికి సబ్‌యిన్‌స్పెక్టరు వెంకటస్వామి, హెడ్ కాన్‌స్టేబుల్ ఏసుపాదం ప్రయాణానికి సిద్ధంగా ఉన్నారు. సుందర్రావును చూడగానే వెంకటస్వామి అధికార యుతమయిన స్వరంతో "ఇంత ఆలస్యమయిందేమోయ్? లతీఫ్ చెప్పి ఎంత సేపయింది" అన్నాడు.

సబ్ ఇన్‌స్పెక్టరును చూడగానే సుందర్రావు ఎటెంక్షన్‌లో నిల్చుని, టకీమని 'సెల్యూట్' చేశాడు. "ఇవ్వాళ నాకు 'ఆఫ్' కదు సార్? అందుకని రెడీగా లేను. లతీప్ చెప్పగానే యూనీఫారం వేసుకొని....."

"సరేలే. ఇవ్వాళ నువ్వు డ్యూటీలో వుండు. మేం మామిళ్లపాడు వెడతున్నాం. వచ్చేదాకా మీరంతా ఇక్కడే ఉండండి భోజనానికి వెళ్ళాలంటే ఒక్కొక్కరే వెళ్ళిరండి రాత్రికి మళ్ళీ రైడ్ వెళ్ళాల్సి ఉంటుందేమో? ఒరేయ్ రేపు రెండో తారీఖు వెళ్ళి మేజిస్ట్రేట్ గారితో ఆ సంగతి చెప్పి ఆ పోలీగాడి కేసులో వాయిదా వేయించుకొని వచ్చేయి' అన్నాడు వెంకటస్వామి.

# ప్రాయశ్చిత్తం

"పదవోయ్ ఏసుపాదం" అంటూ వెంకటస్వామి సైకి ఎక్కాడు. అతడి వెనకాలే మామిళ్ళపాడునుంచి వచ్చిన ఇద్దరు యువకులూ, ఏసుపాదం, స్టేషను కానిస్టేబులు ధర్మదాసూ సైకిళ్ళ మీద బయలుదేరారు.

వాళ్ళు అటు కను మరుగు కాగానే స్టేషనులో కాన్‌స్టేబుళ్ళందరూ బాతాఖానీలోకి దిగారు.

"సరేగానీ దొంగతనం ఎట్టా జరిగిందంటావ్?"

"ఎట్టాగేంటి? కరణంగారు తలుపులన్నీ బిగించుకొని, ఆరు బయట పడుకుండారంట. ఆడెవడో దొడ్డిదారిగుండా వచ్చి తలుపు లూడదీసి, నల్లగా సేసేసినాడు. ఇదంతా సూస్తుంటే ఆ నరసింహులుగాడి ఎవ్వారమే అయ్యుంటుందిరా."

"అదేమిటి నారయ్యా? ఆ నరసింహులు ఇప్పుడు జబ్బుతో ఉండాడటగా?"

"జబ్బు, గిబ్బు, అంతా ఎగిరిపోయింటది. వీడికంటే కరణంగారింట్లో జొరబడి ఇంతపని చేయటానికి దమ్ము లెరికుంటయ్‌రా" అని నారయ్య తన నిశ్చితాభిప్రాయం వెలిబుచ్చాడు. అతడితో అందరూ ఏకీభవించినట్లుగా తల లూపారు.

## 2

తరువాత సుమారు నెల రోజుల సంగతి.

రాత్రి పదిగంటల సమయం. అమావాస్య గాడాంధకారం. చుట్టుపక్కలవున్న ఏ వస్తువూ కనబడటంలేదు. పొలాలమధ్యవున్న తాటిచెట్లు దయ్యాలవలె నిల్చుని ఉన్నాయి. వాటి మీదినుంచి అప్పుడప్పుడు ఏవో పక్షులు కూతలు వినవస్తున్నాయి. ఎక్కడో దూరాన పెద్ద కాంతి పుంజం ఉన్న సూచనగా చెట్ల చాటునుంచి విద్యుత్కాంతి గగన సీమలోకి ఎగబాకుతోంది. అది తెనాలి. ఆ పట్టణంలోని విద్యుత్కాంతి ఇక్కడికి కనిపిస్తోంది.

పిననందిపాడునుంచి వెదుళ్ళపాలెం నాలుగు మైళ్ళు ఉంటుంది. రెండు గ్రామాలకు డొంక దారి తప్ప, మరే, ఇతర మార్గమూలేదు. ఆ డొంక దారివెంట సైకిళ్ళు, రెండెడ్లబండ్లూ తప్ప మరే ఇతర వాహనమూ వెళ్ళదు. ఆ గాఢాంధకారంలో ఆ డొంకదారివెంట మూడు సైకిళ్ళు నిశ్శబ్దంగా వెడుతున్న విషయం, సైకిళ్ళ చప్పుడు వలనగాని తెలియటంలేదు. సుందర్రావు, లతీప్, నారయ్యలను వెదుళ్ళపాలెంవెళ్ళి నరసింహులు దొరికితే పట్టుకురమ్మని వెంకటస్వామి తాకీదు యిచ్చాడు.

మామిళ్ళపాడులోని కరణంగారింట్లో జరిగిన దొంగతనానికి కారణభూతుడు నరసింహులేనని వెంకటస్వామికి బలమయిన సాక్ష్యం దొరికింది. నగలమూట పట్టుకొని పారిపోతుంటే చూసిన వారు చెప్పారు. మరికొంత ఆచూకి తీసిన తరువాత నరసింహులు వెదుళ్ళపాలెంలో ఉన్నట్టు వెంకటస్వామికి తెలిసింది. వెంటనే అతడు హెడ్ కాన్‌స్టేబుల్‌ను పిలిచి, "ఏమోయ్ ఏసుపాదం, నరసింహులుగాడిని లాక్కురమ్మని వెంటనే నలుగురిని పంపు" అన్నాడు.

"నలుగు రెందుకుసార్. ఆ సుందర్రావును, లతీఫ్‌ను పంపితే సరిపోదా? ఎదవకు నలుగు రైదుగురు కావాలా?" ఏసుపాదానికి సుందర్రావంటే ఈర్ష్య. ఇతడు థర్డ్‌ఫారం ఆనర్స్. కాన్‌స్టేబుళ్ళందరూ, చదువుకొన్నవాడని సుందర్రావును సలహాలు అడగటం, అర్జీలు రాయించుకోవటానికి సుందర్రావునే ఆశ్రయించటం ఏసుపాదానికి కంటగింపయింది. ఇంతకుముందు అందరూ ఏసుపాదాన్నే ఆశ్రయించటం, అతడు ఆ ఆసరాతో వాళ్ళను తన చెప్పుచేతులలో ఉంచుకోవటం పరిపాటి.....

"ఆ సుందర్రావును, లతీఫ్‌ను పంపితే ఇక కార్యం సానుకూలమయినట్టే. నరసింహులు ఇద్దరినీ ఎడాపెడా వాయించి పారిపోతాడు" అన్నాడు వెంకటస్వామి.

"అదేమిటిసార్ ఇద్దరూ దున్నపోతుల్లాగా ఆరడుగులుంటారు. సుందరంగాడికి ఇటువంటివి రుచి చూపించటం చాలా అవసరంసార్. ఆ లతీఫ్‌గాడూ ఈమధ్య సుందరంగాడితోచేరి చెడిపోతున్నాడు. ఇద్దరినీ వెళ్ళనివ్వండిసార్! ఇంకా జాగ్రత్త కోసరమయితే ఆ నారయ్యను కూడ పంపుదాం."

సర్వసాధారణంగా హెడ్‌కాన్‌స్టేబుల్ మాటకు సబ్‌ఇన్‌స్పెక్టరు అడ్డు చెప్పడు. అట్లా అడ్డు చెబితే స్టేషనులో పని సవ్యంగా జరగదనే సత్యం సబ్‌ఇన్‌స్పెక్టర్లందరికీ తెలుసు. "సరే! అట్లాగే రంపించు. రాత్రి పదింటికి బయలుదేరి వెదుళ్ళపాలెం వెళ్ళమను. రాజులవీధిలో విస్సన్నగుడిసె వెనకాల గుడిసెలో నరసింహులు ఉంటాడని వార్త వచ్చింది. వెళ్ళి లాక్కు రమ్మను" అన్నాడు వెంకటస్వామి.

తత్ఫలితమేఈ ముగ్గురి ప్రస్తుత ప్రయాణం, వెదుళ్ళపాలెం ఇంకో మైలు దూరంలో ఉందనగా ఆ నిశ్శబ్ద వాతావరణాన్ని భేదిస్తూ సుందర్రావు "మన ప్రోగ్రాం ఏమిటి నారయ్యా?" అని ప్రశ్నించాడు. నారయ్య పది సంవత్సరాలనుండీ ఈ ఉద్యోగంలో ఉండటంచేత అతడి సలహా ప్రకారమే నడవటం ఉత్తమమని సుందర్రావు భావించాడు.

"ఇందులో ఏముంది సుందరం? ఆ గుడిసె నాకు తెల్సులే. నేను లోని కెళ్ళి ఆడ్ని లేపి తీసుకొస్తాను. ఎందుకయినా మంచిది, నువ్వూ లతీఫ్ కొంచెం ఎడంగా అటూ, ఇటూ కాపుండండి. దాంతో నా యాలు ఫైసలా. ఇంకో రెండేళ్ళు కట కటాల ఎనకాల తొంగుకుంటాడు."


ముగ్గురూ వెదుళ్ళపాలెం చేరేసరికి వూరంతా మాటుమణిగి వున్నది. వెదుళ్ళపాలెం ఏమంత పెద్ద గ్రామంకాదు. అంతా కలిపితే వో అయిదు వందల గడప ఉంటుంది. ఇంకా గ్రామంలోనికి విద్యుచ్ఛక్తి సరఫరాకాని కారణంచేత వూరు వున్న ఛాయలు లేవు. వీధి లాంతర్లు కూడా వెలగటంలేదు. అంతా నిశ్శబ్ద నిశీధి.

ఈ ముగ్గురు గ్రామంలోకి ప్రవేశించగా వీధిలోని కుక్కలు 'భౌ' 'భౌ' మని మొరగటం మొదలుపెట్టినాయి వీళ్ళకు ఇటువంటి కుక్కల అరుపులు కొత్తకాదు. వాటిని లెక్క చేయకుండా ముందుకు సాగిపొయ్యారు. వాళ్ళు తమనుదాటి పోయిన తరువాత మొరగటం మానివేసి, తమ ధర్మం సక్రమంగానే నిర్వర్తించామనే ఆత్మ సంతృప్తితో అవి మళ్ళా యథాస్థానంలో పడుకుని నిద్ర కుపక్రమించినవి.

రాజులవీధి వూరికి పడమట వేపున చివర నున్నది. అక్కడికి, వెళ్ళాలంటే గ్రామము మొదట్లోవున్న రెడ్ల వీధిలోంచి వెళ్ళాలి. రెడ్ల వీధిలో అందరూ ఆరు బయట మంచాలు వేసుకొని పడుకొని ఉన్నారు. ఈ ముగ్గురు జాగ్రత్తగా మెల్లిగా సైకిళ్ళు తొక్కుతూ వెడుతున్నారు. అందరూ గాఢ సుషుప్తిలో ఉండటంచేత ఎవరికీ నిద్రాభంగం కలుగలేదు. ఒకళ్ళిద్దరికి మెళుకువ వచ్చినా ఆ నిద్రమత్తులో కళ్ళు తెరిచి సైకిళ్ళను చూసి, తిరిగి పడుకొన్నారు. వీధి దాటుతుండగా ఒక ముసలాయనకు మెలుకువ వచ్చి "ఎహెయ్! ఎవరోళ్ళు" అనాడు.

"పోలీసోళ్ళంలే! నందిపాడునుంచి వస్తుండాం" అన్నాడు నారయ్య.

(సశేషం)



# మనమూ-మన దేహస్థితి

18-వ పేజీ తరువాయి

చమురులో వేయించిన వస్తువులు, జిడ్డుగా ఉండే వస్తువులు, ఊరగాయలు, మిరియాలు, ఆవాలు, మిరపకాయలు, బహుకాలం నిలవ ఉప్పు పళ్ళు, ఇతర ఆహార పదార్థములు, పేస్ట్రీలు (Pastries) సోడావంటి పానీయములు, అధికంగా కాఫీ, టీ, ఆల్కహాలున్న పానీయములూ, పీచుపదార్థ మున్నవీ, తేలికగా జీర్ణంగానివీ అయిన పదార్థములు, అల్సరు రోగి విసర్జించడం అవసరం. లేకపోతే కఠిన చికిత్సతో అల్సరు మారినా మళ్ళీ రావడానికి అవకాశం ఉంటుంది. ఔషధ చికిత్స! అల్సరు వైద్యంలో వాడే మందులు (1) ఏసిడ్ స్యందనమును తగ్గించేవి. (2) తయారయిన ఏసిడ్‌ను మార్చివేసేది, (3) తరంగచలనమును తగ్గించేవి. (4) ఆహారమును త్వరగా జీర్ణం చేసేవి అని నాలుగు రకములు.

ఏసిడ్ స్యందనమును తగ్గించడానికి బెల్లడోనా అనే ఔషధమునో దాని నుంచి తయారయిన వస్తువులలో వాడతారు. ఇది ఉమ్మెత్త చెట్టు నుండి తయారయిన ఔషధము. దీనిలో ఉండే సారమును 'ఎట్రోఫిన్' అంటారు.

జఠరాశయం మ్యూకస్‌మెంబ్రేనులో హైడ్రోక్లోరిక్ ఏసిడ్‌ను స్యందించే గ్రంథులలో ఉండే నరాగ్రములను యీ ఔషధం మొద్దుబార చేస్తుంది. జీర్ణాశయపు గోడలో ఉన్న కండర ముల చలనమును ఇది తగ్గిస్తుంది.

ఈ లక్షణము ఉన్నందున ఇది జీర్ణాశయములో ఏర్పడిన అల్సరు చికిత్సలో చాలా ఉపయోగకరమైన ఔషధము అయినది. కాని, దీనికి ఆ లక్షణములు మాత్రమే ఉంటే బాగానే ఉండేది. ఇతర కణములమీద కూడా దీని ప్రభావం ఉన్నది. అంతేకాదు ఇది అత్యల్ప పరిమాణములలో, కొద్దికాలం వాడినప్పుడే ప్రమాదంలేని ఔషధంగా పని చేస్తుంది. ఒక మిల్లిగ్రాము (అంటే పరిగింజలో 60 వ వంతు) మోతాదులో ఆరోగ్యంగా ఉన్న వారిలో ఎట్రాపిన్ దుష్ఫలితాలను కలిగించదు. కాని నాలుగు గ్రెయినులలో మోతాదులో ఇది, కేంద్ర నరాశయమును ఉద్రిక్తంచేసి, వ్యక్తిలో వాగ్ధోరణిని పెంచుతుంది. యుక్తాయుక్త జ్ఞానం నశింపజేస్తుంది. మనోవిభ్రమాన్ని కలిగిస్తుంది. ఏవేవో దృశ్యములను చూపిస్తుంది. ఉచ్ఛ్వాస వేగమును అధికం చేస్తుంది. శ్వాసకోశంలో స్యందనములను తగ్గిస్తుంది. నోటిలో ఉమ్మినీటి స్యందనమునూ తగ్గిస్తుంది. హృద్వేగమును అధికం చేస్తుంది. కంటిపాపను ఇది పెద్దది చేస్తుంది. చెమటను తగ్గిస్తుంది. శరీరంలో టెంపరేచరును అధికం చేస్తుంది. దీనిని టింక్చరుగానూ, ఎట్రోకినుగానూ చికిత్సలో ఉపయోగిస్తారు.

అతి దీర్ఘకాలం సాగవలసిన అల్సరు చికిత్సలో ఎల్లకాలమూ ఏ డాక్టరూ రోగిని కనిపెట్టుకొని ఉండలేడు. కొందరికి మందు పట్టదు. అందువల్ల ఈ మందుగానీ, ఇది ఉన్న కంపెనీ మందుగాని కొన్ని లక్షణములు కలిగించగానే రోగి ఆ మందులు తినడం మాని, ఆ లక్షణములను వైద్యుడి దృష్టికి తీసుకురావడం అత్యవసరం. లేకపోతే ప్రమాదం

మీకు ప్రియతమమైన వాటి రక్షణకోసం
ఇతోధికముగా పొదుపు చేయండి




CPY-17 TEL

# మనమూ-మనదేహస్థితి

సంభవించవచ్చును. ఆ లక్షణములను క్రింద క్రోడీకరిస్తున్నాను.

1. నోరో, గొంతో ఎండిపోయి దాహం ఏర్పడడం. నీరు తీసుకున్నా ఆ దాహం తగ్గక పోవడం.
2. కనుపాపలు పెద్దవి కావడం.
3. మ్రింగడం కష్టం కావడం.
4. గుండె దడ.
5. చర్మం ఎండి, బెరడుకట్టి ఎర్రబడడం.
6. కండరములు శక్తిహీనములై చేయదలచుకున్న పనిని చేయలేక పోవడం.
7. జ్వరం.
8. మానసికోద్రేకం, మనో విభ్రమం.
9. పరిసరములలో ఏం జరుగుతున్నదీ పట్టించుకోని నిరానుభూతి స్థితి.
10. శ్వాసగతి తప్పి దాని వేగం తగ్గిపోవడం.

ఈ లక్షణములలో ఏది ఏర్పడినా అల్సరు రోగి, ఔషధసేవ మాని, వైద్యుడి దృష్టిలోకి వెంటనే తీసుకురావాలి.

కొన్ని తత్వాలవారికీ మందు సుతరామూ పడదు. కొందరిలో కొంతకాలానికి దుష్ఫలితాలను కలిగిస్తుంది. ఈ లక్షణములు రోగికి తెలిసిఉండడం, ఆధునిక వైద్యరీత్యా జరిగే అల్సరు చికిత్సలో చాలా అవసరం. అదృష్టవశాత్తు నూటికి 90 మందిలో యీ లక్షణాలు ఏవీ ఏర్పడవు. వారి కిది దివ్యౌషధంగా పరిణమిస్తుంది. పడనివారికి ప్రాణాపాయం కలిగిస్తుంది. అల్సరు చికిత్సకు తరచు వాడే కంపెనీ మందుల్లో బెల్లడోనా లేని బాధ దుస్సంకోచమును (Spasm) కలిగిస్తుంది. దుస్సంకోచం బాధను కలిగిస్తుంది జీర్ణాశయపు అల్సర్లున్నప్పుడు. ఇదొక విష పరిభ్రమణము. అందుకని, అనిచ్ఛాధీన కండరములలో తరంగచలనమును తగ్గించేవి దుస్సంకోచమును నివారించేవి అయిన ఔషధములను ఆధునిక వైద్యులు వాడతారు. ఇటువంటివి చాలా ఉన్నవి. అన్నింటిలోనూ 'ఫీనో బార్బిటోన్' (Phenobarbitone) అనే ఔషధమో, దాని రూపాంతరమో ఉంటుంది. బెలడోనాఅంత తరుచుగా కాకపోయినా యీ మందూ కొందరిలో శీఘ్రకాలంలో దుష్ఫలితాలను కలిగిస్తుంది. విపరీతమైన నిద్ర, వాంతి తలలో దిమ్ము ముఖ్య లక్షణాలు.

ఏసిడ్‌ను మార్చే ఔషధములు :—ఇవి చాలా ఉన్నవి. అందులో ముఖ్యమైనవి :—

1. సోడియం బైకార్బనేట్ (Sodium Bicorbonate)
2. మెగ్నీషియమ్ ఆక్సైడ్ (Magnesium Oxide)
3. మెగ్నీషియం ట్రైసిలికేట్. (Magnesium tri Silicate)
4. కేల్షియం కార్బనేట్. (Calcium Carbonate)
5. ఎల్యూమినియం హైడ్రాక్సైడ్. (Aluminium Hydroxide)
6. మరికొన్ని ఎల్యూమినియం ఉన్న లవణములు.

ఇవి తరుచు వాడబడే ఆమ్ల సంహారకములు (Antacids) తన అనుభవమునుబట్టి రోగి అనుభవమును బట్టి ఒక్కొక్క వైద్యుడు కొన్ని ఆమ్ల సంహారకౌషధములను ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటాడు. ఏ ఆమ్ల సంహారక వస్తువైనా కొన్ని ముఖ్య లక్షణములు కలిగివుండాలి. అవి :

1. దీర్ఘకాలం వాడినా రోగిలో దర్లక్షణములు ఏర్పరచకూడదు.

2. శరీరంలో ఇతర కోశములలో దుర్లక్షణములు ఏర్పరచకూడదు.

3 సాధ్యమైనంతవరకు దాని ప్రభావం, జీర్ణకోశం మీద ప్రసరించేదై ఉండాలి.

4. మలబద్ధకమునూ, భేదినీ కలిగించనిదై ఉండాలి.

5. ఉదరాశయంలో, జీర్ణక్రమానికి అత్యవసరమైన ఆమ్లత్వమును నశింపజేయనిదై ఉండాలి.

అధికామ్లత్వము అల్సరును కలిగిస్తే నిరామ్లత్వము పాండురోగం వంటి ఇతర రోగములను కలిగిస్తుంది. ఈ లక్షణములను పరిశీలించి వాడవలసిన విధి వైద్యుడిది. కాని, అతను జాగ్రత్తగా సలహా యిచ్చినా, రోగి తత్వమునకు పడక దుర్లక్షణములు ఏర్పడితే ఆ సంగతి గమనించి, వైద్యుడి దృష్టికి తేవలసిన విధి రోగిది.

ఎల్యూమినియం హైడ్రాక్సైడ్, మెగ్నీషియం ట్రైసిలికేట్ కలిసి తయారయిన ఔషధములు ఎక్కువ సత్ఫలితములను కలిగించేవైనందున ఎక్కువ మంది వైద్యులు వాటిని వాడతారు.

ఔషధములను తయారుచేసే కంపెనీలవారు వీటిని బెల్లడోనా, ఫీనో బార్బిటోన్ వంటి మందులనూ కలిపి అనేక ఔషధములను తయారుచేస్తున్నారు. ఒకప్పుడు ఆ కంపెనీ మందులో ఏ ఔషధము లున్నవో ఆ మందు పేరు సూచిస్తూ ఉండేది. ఇప్పుడలా కాదు. అసంఖ్యాకములుగా అవి తయారవుతున్నవి. వాటిని ఆ పేరుతోనే వైద్యులు సిఫారస్ చేస్తారు. తన అనుభవమును, తనలో ఏర్పడే అసాధారణ లక్షణములనూ రోగి వైద్యుడి దృష్టికి తేవడం తప్ప చేయగలిగిం దేమీ లేదు. తెలివితేటలున్న రోగి తనకే మందు పడదో అనుభవం వల్ల తెలుసుకుని, ఆ మందు వైద్యుడు సిఫారస్ చేసినప్పుడు "ఇది నాకు పడదు." అని చెప్పడం ఉభయులకూ శ్రేయస్కరమైన పద్ధతి.

ఎల్యూమినియం, మెగ్నీషియం లవణములు, శరీరంలోకి ప్రవేశించకుండా స్థానికంగానే అక్కడ తయారయిన ఏసిడ్‌ను గుంజుకుంటవి. అందుకని దీర్ఘకాలం వాడినా, దుర్లక్షణములు కలిగించవు.

తాజా పాలు, ఏసిడ్ సంపర్కంతో విరిగి జెల్లీలా తయారై, అత్యధికంగా ఉన్న ఆమ్ల స్థితిని మరీ తగ్గించకుండా మారుస్తవి. అందువల్ల అల్సర్ల చికిత్సలో తాజాపాలు పుష్టికరమైన ఆహారమే కాకుండా ఒక రకమైన ఔషధంగా కూడా పనిచేస్తవి.

పెప్సిన్, టాకాడయాస్టేజ్, పేంక్రియస్, గ్రంథి సారము. ఆహారమును తేలికగా జీర్ణంచేసే ఔషధములు.

ఇల్లా ఆహారవిషయంలోనూ ఔషధముల విషయంలో జాగరూకత వహిస్తూ జాగ్రత్తగా తగినంతకాలం చికిత్సచేసినా, కొన్ని అల్సర్లు మానవు. మానినా మళ్లీ రోగి అజాగ్రత్తవల్ల మళ్లీ ఏర్పడుతూ ఉంటవి. అప్పుడు శస్త్రచికిత్స అవసర మవుతుంది. ఆ విషయాలు వచ్చేవారం చర్చిస్తాను. ★



# సొగసైనవి, దర్జాఅయినవి, సౌఖ్యకరమైనవి

బొంబే డైయింగ్ వారిచే తయారుచేయబడిన వివిధ రకముల సూటుగుడ్డలు మరియు చొక్కాగుడ్డలతో తయారైన దుస్తులలో మీరు సొగసుగా కనపడతారు. తెలుపు రంగులో మరియు వివిధ రంగులలో టస్సార్లు, గేబర్డీన్లు, డ్రిల్లులు మరియు పాప్లిన్లు 'సేటిలైజ్' చేయబడినవి లేక 'సాన్ఫొరైజ్' చేయబడినవి లభిస్తున్నాయి బొంబే డైయింగ్ వారి సూటుగుడ్డలు మరియు చొక్కాగుడ్డలు కొంటే మీ డబ్బుకి మంచి విలువ లభిస్తుంది!

దేశమంతటా మంచి చిల్లర బట్టల దుకాణముల వద్ద మరియు
యీ క్రిందివారి వద్ద కూడ లభిస్తున్నాయి:

దక్షిణ భారతమునకు డిస్ట్రిబ్యూటర్లు:

## చెల్లారామ్స్

మద్రాసు మరియు హైదరాబాదు

# బొంబే డైయింగ్

ది బొంబే డైయింగ్ & మ్యాన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్

JWT BD 1146

# తామరకొలను

12—పేజీ తరువాయి

ఆమె అనుకున్నట్టే కృష్ణమూర్తి అడిగేవాడు:

"నా పెన్నేది ?"

"రమేశ్ పట్టుకెళ్లాడు."

"ఇకమీదట నా వస్తువులేవీ ముట్టొద్దని చెప్పు వాడికి."

"మీరే చెప్పకూడదూ. నే చెపితే వినడు మరి."

"ఎలా వింటాడూ? అలా చనువిచ్చి నెత్తి కెక్కించుకుంటే !"

"పోనివ్వండి. ఈ సంవత్సరం గడిచిపోతే, వా డెక్కడో! మన మెక్కడో !"

"నువ్విలా అంటూనే వాడిని ఇలా తయారు చేశావు" అని ఊరుకునేవాడు కృష్ణమూర్తి.

శాంత అన్నమాటా నిజమే. రమేశ్ తన భవితవ్యాన్ని గురించి వదినతో చర్చించేవాడు. తన మనసులోని ఆరాటాన్నంతా వదిన ముందుంచేవాడు. వదినతో తప్ప మరెవరితోనూ తన విషయాలు చెప్పుకునేవాడుకాదు. తల్లి తనకన్నా చాలా పెద్ద గనుక ఈ కాలానికి తగినట్టుగా సలహాలివ్వలేరని అనుకునేవాడు. తండ్రితో రమేశుడికి చిన్నప్పటినుండి చనువన్న మాటే లేదు. ఇక అన్నయ్యావాళ్లెప్పుడూ ఎక్కువగా కలుసుకునేవారే కాదు. కలుసుకుని మాట్లాడుకున్నా, అన్నయ్య తమ్ముడిని చిన్న కుర్రాడికింద కట్టి మాట్లాడేవాడు. ఇహ మిగిలింది శాంత. తన మనసులోని ఆలోచనలన్నీ ప్రేమతో వినే వదినతోనే చెప్పుకునేవాడు.

"మెడిసిన్ పూర్తిచేశాక ఇక్కడే పనిలో చేర్తావా, ఏం చేస్తావు రమేశ్ ?" అని అడిగేది శాంత.

"ఇక్కడే ప్రాక్టీసు చేసుకున్నా, జీవనం నడిచిపోతుంది. కాని, వదినా! పని మాత్రం రాదు. జలుబు, దగ్గు—ఇలాటివి నయంచేస్తూ కూర్చోవచ్చు. కాని నాకు సర్జన్ కావాలనుంది ఈ ఊరు వదిలిపెట్టాలని లేదు గాని, ఈ ఊళ్లో కులాల గొడవలు ఎక్కువైపోయాయి. అందుకనే ఉత్తరాదికి వెళ్లాలని ఉంది."

"హస్తవాసి, నైపుణ్యం ఉంటే, ఏ ఊళ్లో ఉంటే మాత్రం ఏమిటి చెప్పు."

"మీరు ఎప్పుడూ ఇంట్లో ఉంటారు. మీకేమీ తెలీదు వదినా! బయట ప్రపంచాన్ని కాస్త కళ్లు తెరచి చూడండి. మా హాస్పిటల్‌లోనే ఎన్ని అన్యాయాలు జరుగుతున్నాయని ! కాని, ఏమీ చేయులేక అందరూ ఊరుకుంటారు. ఇవన్నీ చూస్తూ, చూస్తూ మళ్లీ నేను అదే కూపంలోకి దూకలేను వదినా!"

"నువ్వు వెళ్లిపోతే, నా కేమీ తోచదురా రమేశ్."

"నిజమే, నాకూ కష్టమే. మీరు రుచిరుచిగా వండిపెట్టే టిఫిన్లు, వంట—ఇవన్నీ వదిలిపోవటం."

శాంత నవ్వేసేది.

"పోనీ, వాటికోసమైనా ఉండిపో"—అని సలహా ఇచ్చేది.

"మీలాటివారు ఉండేవరకూ, ఎక్కడున్నా జీవించేందుకు కావాల్సినంత డబ్బు సంపాదించుకోగలను. ఉత్త డబ్బు సంపాదించడం ఒకటే కాదు నాకు కావలిసింది."

"కావచ్చు; కాని ఈ ఆదర్శం ఎన్ని రోజులు నిలబడుతుందోననే నా అనుమానం. వృత్తిలోకి దిగే ప్రతిడాక్టరు అలాగే అనుకుంటాడు. కాని తరువాత పేదవాళ్లను కన్నెత్తి కూడా చూడరు."

"మీ మాట నిజమే వదినా! సామాన్యంగా హాస్పిటలులో జనరల్ వార్డులోని రోగుల్ని డాక్టర్ల మొదలుకొని నర్సులు, ఆయాల వరకూ అందరూ అలక్ష్యంగా చూస్తారు."

"మీ డాక్టర్ల ఇంకో రోగం కూడా నాకు అర్థంకాదు. ఒక డాక్టర్—పేషంట్‌ను ఇంకొకడు చచ్చినా చూడడు. పేషంటు—ప్రాణం పోతున్నా ఇతడు నా పేషంటు కాదు' అని వెళ్లిపోవటం న్యాయమంటావా ? అంతెందుకు, ఓమారు మా మామయ్యా బెంగుళూరు విక్టోరియా హాస్పిటలులో స్పెషల్ వార్డులో ఉండేవాడు. ఆయన కోసం తెప్పించిన ఇంజక్షన్ ఇవ్వటానికి డాక్టరే గతిలేకపోయాడు. ప్రతివాడు 'ఈయన నా పేషంటు కాదు' అంటూ వెళ్లిపోవటమే. ఇదేం న్యాయమో చెప్పు."

'న్యాయంకాదు గాని, అలా ఒకరి పేషంటుని ఇంకొకరం ట్రీట్ చేస్తే, మళ్లీ వాళ్లల్లో వాళ్లకు భిన్నాభిప్రాయాలు, గొడవలు వస్తాయి."

"వీళ్ల గొడవల్లో మధ్య చచ్చేది మనం. నువ్వు మాత్రం అలా చేయకు రమేశ్."

"నాకు మంచి సర్జన్‌గా కావాలనుంది."

"చాలా ధైర్యం ఉండలి—కదూ సర్జన్ కావాలంటే ?"

"అవును రెండు కేసులు సక్సెస్ కాకపోతే ఇహ వాడికా ఊళ్లో ఉప్పు కూడా పుట్టదు."

"అయితే మరి ఏ ధైర్యంమీద సర్జన్‌గా అవుదామనుకుంటున్నావు. నా కేమో భయమే బాబూ."

"భయపడకండి వదినా! నేను నా మొదటి ప్రయోగం మాత్రం మీమీద చెయ్యను."

"నా భయం అది కాదు రమేశ్. ఒకవేళ నీ కేమయినా చెడ్డపేరొచ్చి....."

"అపుడు మీ రుంటారు. నాకు కావలసినంత డబ్బివ్వటానికి."

"తమాషాకాదు రమేశ్. ఏది ఏమైనా, నీకు ధనదాహం లేకుండా ఉండాలనే నా కోరిక."

"వదినా, ఖచ్చితంగా చెపుతున్నా వినండి. డబ్బుగల వాళ్ళ దగ్గరనుండి ఒక్క పైసా కూడా వదలకుండా వసూలు చేస్తాను. బీదవాళ్ళను పైసా కూడా అడగను. సరేనా?"

"అలా అని ప్రామిస్ చెయ్యి."

"ఏం, నా మాటమీద మీకంత నమ్మకం లేదా ?"

రమేశ్ నవ్వుతూ అన్నా శాంత నొచ్చుకుంది:

"నిన్ను నొప్పించానేమో" అంది.

"అవును."

"క్షమించు."

"రవ్వలడ్డూలు, కారంగింజలు పెడితే గాని, క్షమించను."

"నా దగ్గరే ఇంత లంచం వసూలు చేస్తావే ! ఇహ బయట-వాళ్లను వదలిపెడతావా నువ్వు !"

"మీరేమన్నా, నా పేషంటు కావాలి .... "

"రాను, రాను. డాక్టర్ల చేతికి చిక్కకుండానే దేవుడు నన్ను తీసుకుపోతే చాలు."

"మీరు అలా అంటే డాక్టర్లు బ్రతికే దెలా? మీరు నా పేషంటయితే నేను అడిగే దింతే. వారానికో సినిమా, రెండుమార్లు హొటల్ ఖర్చు. వారానికి నాలుగుమార్లు రవ్వలడ్డులు చేసి పెడితే చాలు. అంతే నా ఫీజు."

"నీ ఫీజు ఇవ్వటంతో నేను దివాలా తీస్తానంతే."



"చూసిన వారంతా అచ్చు మీలాగే ఉందంటున్నారు..."

"మీకు తెలీదు, కాని, వదినా! మీకు దేవుడు సకల సౌభాగ్యాలను ప్రసాదించాలని నేను ఎప్పుడూ దేవుడిని ప్రార్థిస్తూంటాను."

"చాలా సంతోషం కాని, తమరికి దేవుడిమీద ఈ నమ్మక మెప్పటినుండో"—శాంత కొంటెగా అడిగింది.

"నేను ఫైనల్ ఎం. బి. స్టూడెంటు నయిన ప్పటినుండి" అని జవాబు చెప్పాడు రమేశ్.

## తామరకొలను

సుశీలమ్మగారు ఎందుకనో పిలవటంతో శాంత లోపలికి వెళ్లింది.

రమేశ్ ఆఖరి సంవత్సరం చదువులో పడ్డాక, మునపటిలా వదినతో కబుర్లు చెబుతూ కూర్చో వటం పడేది కాదు. ఉదయం హాస్పిటల్ డ్యూటీ మధ్యాహ్నం కాలేజీ, సాయంకాలం టేబుల్—టెన్నిస్ వీటితో సరిపోయే దతనికి. రాత్రి భోంచేసి నప్పుడు, పడుకునేందుకు ముందు కబుర్లు చెప్పే వాడు. ఒక్కొసారి భోంచేయగానే తన గదిలోకి వెళ్లిపోయేవాడు—చదువుకోవటానికి. అప్పుడు శాంతకు ఏమీ తోచేదికాదు. పాలు ఇవ్వటమనే నెపంతో అతడి గదిలోకి వెళ్లేది.

"రమేశ్! పాలు తీసుకో."

"అక్కడే ఉంచండి" అన్నాడు రమేశ్

పుస్తకంలో నుండి తలెత్తకుండానే.

"తొందరగా తాగేయ్. లేకపోతే చల్లారి పోతుంది."

"అబ్బ! పాలు తాగడానిక్కూడా మీ గొడవే" అని విసుక్కునేవాడు రమేశ్.

శాంత చిన్నబుచ్చుకుని పాల గ్లాసు టేబుల్ మీద పెట్టేసి వెళ్ళిపోయేది.

శాంత అలా వెళ్ళిపోతే అతడి చదువు సాగేది కాదు. పాలు తాగి, గ్లాసు లోపల పెట్టే వంకతో వంట—గదిలోకివెళ్ళేవాడు. అక్కడ శాంత లేకపోతే:

"అమ్మా! వదిన ఏదీ" అని అడిగేవాడు.

"పడుకుని ఉంటుంది."

రమేశ్ ఇహ వెనకా ముందు చూడకుండా తిన్నగా అన్నయ్య—గది తలుపు కొడుతూ:

"వదినా! తలుపులు తీయండి. కాస్త పనుంది" అనేవాడు.

"నేను పడుకున్నా; లేచి తియ్యలేను. ఏం పనున్నా, రేపు ఉదయమే చెప్పు" అని జవాబు వచ్చేది శాంతనుండి.

"అన్నయ్యా! నువ్వైనా తలుపు తీ" అని అరిచేవాడు రమేశ్.

"ఆయన నిద్రపోతున్నారు" అని శాంతే జవాబు చెప్పేది.

"అయితే ఇప్పుడే లేపేస్తాను చూడండి" అటూ దబదబా తలుపు తట్టేవాడు.

ఇహ విధిలేక శాంత తలుపు తీసేది. కృష్ణ మూర్తి చదువుతూ ఉండేవాడు.

"ఆఁ, అబద్ధాలు చెప్తున్నారా ? అన్నయ్య నిద్రపోవటంలా."

"నీ గొడవతో కుంభకర్ణుడు కూడా నిద్ర పోలేడు. అది సరే గాని, నీ కెన్నేళ్ళయ్యా ?"

'హఠాత్తుగా తమరికినా వయస్సెందుక్కావాల్సి వచ్చింది" అంటూ తనో కుర్చీ లాక్కుని కూర్చునేవాడు.

అలా కూర్చుంటే మరో గంటక్కూడా లేవ డని కృష్ణమూర్తిక్కూడా తెలుసు.

"అహ; ఊరికేనే గాని, ఇంతకూ నీ కెన్నేళ్ళు చెప్పు ?" అంటూ, తనూ ఇంకో కుర్చీమీద కూర్చునేది శాంత.

"ఇరవై మూడేళ్ళు."

"నీ కిన్నేళ్ళొచ్చింది వృథా రమేశ్."

"ఏం అలా అంటున్నారు ? చదువుకోవటం లేదా ? ఆఖరి సంవత్సరం ఎం. బి. లో ఉన్నాను గుర్తుంచుకోండి."

"చదువుకుంటే సరా? రాత్రి, ఈ సమయంలో భార్యా భర్తలు పడుకున్న గది తలుపులు తెరిపించి ఇలా వచ్చి కూర్చోవచ్చా ?"

"ఓస్. ఇంతేనా ! ఏమో అనుకున్నాను. మీ దగ్గర నాకు రూల్సేమిటి వదినా" అని ఎగర గొట్టేసేవాడు.

"అలాగే అంటూ ఉండు. రేపు నీ పెళ్ళాం రానీ; నేనూ అలాగే చేస్తాను."

"వదినా! మీకు పెళ్ళయి ఎన్నేళ్ళయింది" రమేశ్ ఎదురు—ప్రశ్న వేశాడు.

"పన్నెండేళ్ళు. నే నీ యింటికి వచ్చేసరికి నువ్వు పదకొండేళ్ళ కుర్రాడివి."

"సరే; నాకూ పెళ్ళయ్యాక పన్నెండేళ్ళు కానివ్వండి, తర్వాత అలాగే చేద్దురుగాని."

శాంత మొండిగా "ఊహుఁ, అదేం కుదరదు. మీ ఆవిడ వచ్చిన రోజే నేను అల్లరి చేస్తాను" అనేది.

"అయితే ఆరోజు నేను ఇంటికే రాను. ఎక్కడి కన్నా వెళ్ళిపోతాను. ఆఁ. అన్నట్టు వదినా! మొన్న ఏదో సంబంధం వచ్చిందట. మీరు ఆ పిల్లను చూశారా ?"

"ఆఁ. చూశాను."

"ఎలా ఉంది?" కుతూహలంతో అడిగాడురమేశ్.

"నేనే నయం—ఆ పిల్లనుందు."

"బాగాలేదన్నమాట."

"ఆఁ. అందుకే నీదాకా తేలేదు. నువ్వు చూసి, పెళ్ళయితే చాలు అని ఎక్కడ ఒప్పేసుకుంటావో అనే భయంతో అమ్మా—నేనూ నీతో చెప్ప కూడదని అనుకున్నాం."

"అయ్యో! అన్యాయం" లేని బాధ వ్యక్తపరి చాడు రమేశ్.

"డాక్టరుగారూ ! ఆమెది వెన్నెల—కాంతిని విర జిమ్మే అందంకాదు. అతి సామాన్య రూపం గల పిల్ల."

---

**హోటల్‌లో భోజనం వడ్డించ బడింది. అన్నంనిండా నల్లరాళ్ళు స్పష్టంగా కనిపిస్తున్నవి భోజనానికి కూర్చున్నాయన వడ్డన చేసేవాణ్ని పిలిచి యిలా అన్నాడు :**

**"స్వామి, ఈ రాళ్ళను విడిగా వొడ్డిస్తే, కావలసిన వాళ్ళు కలుపు కుంటారు. వృథాపోకుండా ఉంటవి కదా!**

జి. హేమలత (విజయనగరు)

---

"నేను పెళ్లి చేసుకోబోయే అమ్మాయి ఎలా ఉండాలో తెలుసా? వెన్నెల—కాంతిని .... విర జిమ్మే ......."

కృష్ణమూర్తి పెద్దగా ఆవలించి:

"రమేశ్! నువ్విక వెళ్ళి పడుకోరా? నాకు నిద్దరొస్తోంది" అన్నాడు.

"నువ్వు పడుకో అన్నయ్యా! నేను ఇంకా వదినకు చాలా కబుర్లు చెప్పాలి."

"నువ్వు పెళ్లి చేసుకోబోయే అమ్మాయిని వర్ణించదల్చుకుంటే మాత్రం విసుగే" అని భర్తతో ఏకీభవించేది శాంత.

"నేను ఎలాంటి పిల్లను చేసుకున్నా, వదినలాంటి మొండి ఘటాన్ని మాత్రం చేసుకోను."

"మంచిమాటన్నావు రమేశ్" అంటూ, తమ్ము డిని సమర్థించేవాడు కృష్ణమూర్తి.

అన్నయ్యా, వదినల బలవంతాన బయటికి వచ్చేవాడు రమేశ్.

"వాళ్ళ గదిలో ఇంతసేపు ఏం చేస్తున్నావురా" అని అప్పటివరకూ మేలుకున్న సుశీలమ్మగారు అడి గితే, బుద్ధిగా:

"నిద్ర పట్టలేదమ్మా. వదిన కథ చెప్తూంటే వింటూ కూర్చున్నాను." అనేవాడు.

"ఊరికే కబుర్లు—కథలు అంటూ కూర్చోకు. నీ చదువేదో చూసుకో" అని గుర్తు చేసేవారు సుశీలమ్మగారు.

శాంతకు తరచుగా తలనొప్పి రావటం మామూలైపోయింది. తలనొప్పే కదా అని మొదట్లో ఎవరూ అంతగా లెక్కచేయలేదు. కాని అస్తమానం తల నొప్పిగానే ఉండటం గమనించి కృష్ణమూర్తి :

"ఎప్పుడూ కుట్లూ, అల్లికలూ చేతిలో పట్టుకుని కూర్చోకు. అందుకే ఇలా తలనొప్పిగా ఉంటుందేమో. పుస్తకాలు కూడా చదవటం మానేయి కొన్ని రోజులు" అని సలహా ఇచ్చాడు.

శాంత భర్త చెప్పినట్టే కంటికి శ్రమ కలి గించే పనులు మానేసింది. కాని, దానివల్ల తల నొప్పి ఏమాత్రం తగ్గలేదు.

పొయ్యిదగ్గర కూర్చోవటంవల్ల అలా అవుతోందేమోనని సందేహం వెలిబుచ్చారు సుశీ లమ్మగారు.

"ప్రపంచంలో పొయ్యిముందు కూర్చున్న వాళ్ళకంతా తలనొప్పి వస్తుందా ఏం" అని ఎదురు ప్రశ్న వేసింది శాంత.

"వారానికోమారు శుభ్రంగా ఆముదం రాసు కుని నీళ్ళు పోసుకుంటే తలనొప్పి ఎందుకు వస్తుంది? ఈ కాలపు పిల్లలకు శాంపూ మీదనే నమ్మకం ఎక్కువ" అని గొణిగారు మామగారు.

"వారాని కోసారి సినిమా చూస్తే ఇంకేమవుతుం దేమిటి ?" అన్నాడు రమేశ్.

అందరి మాటలూ మౌనంగా వింటున్న శాంత, రమేశుడి మాటతో రెచ్చిపోయింది.

"వారాని కోసారి సినిమా చూసేది నువ్వా—నేనా ?" అంది కోపంతో మండిపడుతూ.

"చూసేదేమో నేనే కాని, తలనొప్పి మాత్రం మీకు. అది సరే కాని, వదినా! రేపు మిమ్మల్ని కళ్ళ డాక్టరు దగ్గరకు తీసుకుని వెడతాను."

మరునాడు వదినను తీసుకుని హాస్పిటల్‌కు వెళ్ళాడు. దారి పొడుగునా ఆమెను ఏడిపిస్తూనే ఉన్నాడు.

"అక్కడ ఎ. బి. సి. డి. చదవమంటారు. చదవగలరా ? లేకపోతే వేళ్ళు చూపెట్టి లెక్క పెట్టమంటారు. అది మరీ అవమానకరం."

"రమేశ్! నేను ఏమైనా చేస్తాను కాని, కళ్ళ జోడు మాత్రం పెట్టుకోలేను. ముందే చెబు తున్నా; నా కస్సలు ఇష్టం ఉండదు."

"అలా అని కళ్ళు పాడుచేసుకోగలమా వదినా ?"

రమేశ్, మెడికల్ కాలేజి విద్యార్థి కావటంవల్ల కళ్ళ—డాక్టరుతో బాగా పరిచయం ఉందతనికి. దానివల్ల శాంత కళ్లపరీక్ష తొందరగానే జరిగి పోయింది.

"కళ్ళలో ఏ దోషమూ లేదు" అని చెప్పారు డాక్టరుగారు.

"అయితే కళ్లజోడు పెట్టుకో నక్కరలేదు" అని పొంగిపోయింది శాంత.

కాని, రమేశుడి మొహం చింతాగ్రస్తమైంది.

కళ్ళకు కావలసినంత విశ్రాంతి నివ్వమని మాత్రమే చెప్పాడు వదినతో. వంట—పని కూడా సుశీలమ్మగారే కావటంలో, శాంతకు ఇంట్లో పనేమీ లేకపోయింది. ఏమీ తోచేదికాదు. రమేశుడికి తీరికున్నప్పుడల్లా కబుర్లతో కాలక్షేపం చేసేది.

# తామరకొలను

ఒకరోజు సాయంత్రం రమేశ్ ఇంటికి రాగానే శాంత:

"ఇంకెన్నాళ్ళు రమేశ్! నా కీ శిక్ష" అని అడిగింది.

"శిక్ష మీకు కాదు మాకు."

"మీకా ?"

"అవును; మానసిక శిక్ష. మీ తలనొప్పి మాకు పెద్ద సమస్యగా తయారయింది."

"ఏం డాక్టర్లో గాని; ఇంగ్లండు, అమెరికా అని విదేశాలకు వెళ్ళి పరీక్షలు పాసై వస్తారు గాని; జలుబు, తలనొప్పి కూడా నయం చెయ్యలేరు" అంది శాంత కొంటెగా.

'ఆ మాటతో రమేశుడు నోరు మూసుకున్నాడు. దానికీ కారణం ఉంది. శాంత స్నేహితురాలొకమ్మాయి అస్తమానం జలుబుతో బాధపడుతూండేది.

"నాకు బుద్ధి తెలిసినప్పటినుండి నా ముక్కులో తేమ ఆరటం అంటూ జరగలేదు. జీవనదులైనా ఎండిపోతాయేమోగాని,నా ముక్కు మాత్రం ఎండదు' అని శాంతతో ఎన్నోమార్లు చెప్పుకుంది.

ఆమెను శాంత రమేశుడి మొదటి రోగిగా అప్పగించింది.

"ఈమె జలుబు నయం చేసేయ్. నువ్వు అడిగిన ఫీజు దొరుకుతుంది" అని శాంత చెప్పినపుడు రమేశుడి సంతోషానికి మేరవే లేదు. ఎట్టే నయం చేసి, వదినను మెప్పించా లనుకున్నాడు. రాజ్యాన్ని స్వయంగా హాస్పిటల్‌కి తీసుకునివెళ్ళి డాక్టర్‌తో చెప్పి "కాటరైజ్" చేయించాడు. కొన్ని రకాల 'నేసల్ డ్రాప్స్' కూడా సూచించాడు.

కాని, ఆమె జలుబు దేన్నీ ఖాతరు చెయ్యకుండా, రమేశుడిని ఓడించింది. సైన్సు అతడికి సహాయపడక పోవటంతో కర్మ—సిద్ధాంతాన్ని ఆశ్రయించి:

"మీ కర్మ; మీరు ఇలా జీవితాంతం జలుబుతో బాధపడాలని రాసి ఉంటే, నే నేం చేయగలను" అంటూ ఓటమిని అంగీకరించాడు.

శాంత నిరాశ చెందినా, మరిదిని వేళాకోళం పట్టించటానికి మరో కొత్త విషయం దొరికిందామెకు.

తన వృత్తిని గురించి, నిపుణత గురించి గొప్పలు చెప్పుకునేవాడు రమేశ్.

రమేశ్ చదువులో మంచి తెలివైనవాడు. ఆ విషయం ఎవరూ కాదనలేరు. ఏ ఒక్క క్లాసులో కూడా అతడు ఫేలయింది లేదు. ఎప్పుడూ మొదటి లేక రెండవస్థానం అతడిదే.

దీనివల్ల అతడిలో ఆత్మవిశ్వాసం పాలు ఎక్కువగానే ఉండేది. అప్పుడప్పుడూ వదినముందు తన గొప్పలు చెప్పుకునేవాడు.

గొప్పలు చెప్పుకోడానికి వదిన తప్ప మరింకెవరున్నా రతనికి ?

కాని, తరువాత రాజ్యం—జలుబు ప్రకరణం అతడి బడాయికి అడ్డుపడేది.

"ఎక్కువగా మాట్లాడితే, రాజ్యం—ముక్కు లాక్కొస్తా" నని ఏడిపించేది శాంత.

ఆ మాట వినగానే, రమేశ్ ఏదో ఒక సాకుతో అక్కడినుండి జారుకునేవాడు. (సశేషం)

---

# న్యూఢిల్లీ లేఖ

7—వ పేజీ తరువాయి

**పేరుంటుందనుకోండి, అంతమాత్రం చేత ఆ మంత్రిపై నేరారోపణ చేయటం కష్టమైనపనే కావచ్చు. కాని ఆయనగారు వ్రాసిన ఉత్తరాలు మాత్రం నేరారోపణకు తావిస్తాయి. ఏది ఎలావున్నా భారత దేశ ప్రజాజీవనం ఎలాంటి అనుమానాలకు అతీతంగా రూపొందటం చాలా అవసరం.**

తమిళంలో ఓ సామెత ఉంది. కాలే కడుపుకు ఏమీ తెలియదట. ఆకలయ్యేవాడికి చదువు, సంస్కారం సంప్రదాయం, ఆత్మ గౌరవం వగైరాలన్నీ కనిపించవు. ఆకలి అనేది దేవుడే పుట్టించాడో, మనిషే పుట్టించాడో చెప్పలేంగాని, ఈ ప్రపంచంలో దారుణాతిదారుణమైన అస్త్రం అది.

బెంగాల్ క్షామం తరువాతనుంచి, ఆకలి బాధను ఈ దేశంనుంచి నిర్మూలించ టానికి పటుతరమైన ప్రయత్నాలు జరిగాయి. అమెరికను ఆహార సహాయం రెండు పంచవర్ష ప్రణాళికలు సాధించిన —వాటిలో ముఖ్యమైనది:ప్రజల జీవన ప్రమాణాలను పెంచటం. గత పదిహేనేళ్ళకు ముందుకన్న ఇప్పుడు ప్రజలు కాస్త మంచి తిండినే తింటున్నారు. జీవన ప్రమాణమూ అభివృద్ధి అయింది. కానీ, ఇదంతా అసాధారణ పరిస్థితేమీ లేదన్నట్లుగానే ప్రణాళికల నిర్వాహకులు, రక్షణ సన్నాహాల తీవ్రతనుగాను భారీ పను లు మోయటంతో కూలిపోయింది. ప్రధాని శ్రీ నెహ్రూ లాలాగుల్జారీలాల్ నందా ఎన్ని విజ్ఞప్తులు చేసినా,ప్రణాళికలు, దేశ రక్షణలో ఒక భాగమని ప్రజలకు నమ్మించలేకపోయారు. గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం (విలేజి వాలంటీర్ ఫోర్సు) పన్ను చెల్లింపు దారుల ఆదాయాలపై తీరని భారం కాదని, జాతీయ క్రమశిక్షణవల్ల మంచి ఉపయోగం ఉంటుందనీ ప్రజలందరూ నమ్మితీరాలనుకోటంవల్ల ప్రధాన మంత్రి తమకు తమే అన్యాయము, అఘాతము కలుగచేసుకుంటున్నట్లే ఔతున్నది.

ఒకవిధంగా చెప్పాలంటే, సామాన్య పౌరుని, జీవిత ప్రమాణాలను దిగజార్చుతున్నది ప్రణాళికా సంఘమూ, సక్రమంగా పని చేయలేని ఆర్థిక మంత్రీను. ఈ విషయాన్ని వివరంగా పరిశీలిద్దాం.

నాకు తెలిసిన వ్యక్తి ఒకాయన కేంద్ర ప్రభుత్వోద్యోగి. ఆయనకు నెలసరి జీతం రు. 305 — ఇందులో తన ముగ్గురు పిల్లలకీ స్కూలు జీతాలకు రు. 107, దూర గ్రామంలోవున్న తల్లి దండ్రులకు రు. 15 తన మొత్తం జీతంమీద డిపాజిట్‌గా రు. 15 అవుతాయి. ఇంక ఆ మహానుభావుల ఉద్యోగికి ఇంటి ఖర్చులకు మిగిలేది సుమారు. 170— అన్నమాట.

"ఈ అభివృద్ధే రక్షణ' అనే వాదానికో దండం! దీని పుణ్యమాని, ప్రజల జీవన వ్యయం లోగడ కనా 15% పెరిగిపోయింది. పురానా ప్రభుత్వోద్యోగి కనుక మంచి గుడ్డలకు, డబ్బు ఖర్చు పెట్టాలి. మేజోళ్ళలో చిల్లులున్నాయని, ఆ ఉద్యోగి ముగ్గురు పిల్లలను క్లాసులో నచారు చేయించారు.

**సామ్యవాదానికి ఇక్కడే కొద్దిగా విడ్డూరమనిపిస్తుంది.కనీసం నీరు,విద్యుచ్ఛక్తినీ పొదుపుచేసి, ఖర్చు తగ్గించుకోలేని ఈ మంత్రివర్యులంతా ప్రజలు అత్యవసర వస్తువులలో కూడా ఖర్చుతగ్గించి పొదుపుచేయాలని బోధిస్తూ ఉంటారు.**

నిర్బంధ పొదుపు పథకాన్నిగూర్చి ఆ నివేదికలో చాలా కొద్దిగానే పేర్కొనటం జరిగింది. ఈపథకం ప్రకారం రు. 1,500 అంతకు మించి ఆదాయంగల వ్యక్తులు అప్పుడు రూపాయికింత అని పొదుపు చేయాలన్నమాట. మామూలు వ్యవహారాల్లో అయితే ఇలాంటి శాసనంవల్ల ప్రభుత్వానికి అప్రతిష్టగాని, నిజాయితీ లేకపోవటంగాని ఏర్పడవు. ఈ చట్టంవల్ల ప్రభుత్వం తన ఉద్యోగులు, రిజిష్టర్డు కంపెనీల ఉద్యోగులూ, భూమిశిస్తు, ఆదాయపుపన్ను చెల్లించే వారి గొంతు పట్టుకుంటే పట్టుకోగలదేమో. అయినప్పటికీ, దేశ ప్రజల్లో రు. 1500 మించిఆదాయం కలిగి, అటు ఆదాయపు పన్ను చెల్లించి చిట్టాలోను, ఇటు భూమిశిస్తు చెల్లింపు చిట్టాలోనూ చేరనివారు లక్షలకొద్దీ ఉన్నారు. పైగా వీరు అటు ప్రభుత్వోద్యోగులుకాదు, ఇటు రిజిస్టర్డు కంపెనీ వాళ్ళుకాదు. లక్షలమంది మోటారు డ్రైవర్లు, నాయీ బ్రాహ్మణులు-ఆదితరవృత్తులవారి ఆదాయం సాలీన కనీసం రు. 1500 మించే ఉంటుంది. ఇలాంటి వాళ్ళను ప్రభుత్వం ఎట్లా పట్టుకుంటుందీ! పైగా నెలసరిగా ఈ నిర్బంధ పొదుపు లెక్కలను కోట్లపైన ప్రతినెల లెక్కలు తయారు చేయాల్సి ఉంటుంది. ఈ నిధులమీద వడ్డీని లెక్కవేసేందుకు అదనంగా మనుషులు కావాలి. ఈ వసూలైన ధనాన్ని ఐదేళ్ళ తర్వాత తిరిగి ఇచ్చే ఏర్పాట్లు చేయాలి. సామాన్య ప్రజలపై పడేభారం సంగతి ఎలా ఉన్నా, ఈ పథకం నిర్వహణలో ఏర్పడబోయే అవకతవకలు ఎలా ఉంటాయో దీనివల్ల స్పష్టమవుతున్నది. ★

# రంగులు...పద్యాలు...పాటలు...రసవత్తరమైన మలుపులుగల 'లవకుశ'

నిర్మాణం: లలితా శివజ్యోతివారు. నిర్మాత: ఎ. శంకర రెడ్డి; దర్శకులు: శ్రీ సి. పుల్లయ్య, సి. ఎస్. రావు; సంగీతం: ఘంటసాల, రచన: సదాశివబ్రహ్మం, పాటలు: సదాశివబ్రహ్మం. సముద్రాల, కొసరాజు మొదలగువారు. నటీనటులు: లవకుశలుగా నాగరాజు, సుబ్రహ్మణ్యం; సీతారాములుగా అంజలీదేవి, రామారావు; లక్ష్మణ, భరత, శత్రుఘ్నులుగా కాంతారావు, సత్యనారాయణ, శోభన్‌బాబు; హనుమంతునిగా కాండ్ర కృష్ణ, వాల్మీకిగా నాగయ్య, కౌసల్యగా కన్నాంబ, చాకలి దంపతులుగా రేలంగి, గిరిజా; భూదేవిగా ఎస్. వరలక్ష్మి; యింకా ఆయా పాత్రలలో సూర్యకాంతం, సంధ్య, రమణారెడ్డి, ఎ. వి. సుబ్బారావు, శివరామకృష్ణయ్య మొదలగువారు నటించారు.

లవకుశ కథను యిక్కడ ప్రత్యేకంగా భారీగా చెప్పనక్కర్లేదు అనుకుంటాను. ప్రజలు ఏమను కుంటున్నారో పొంచి విని గూఢచారులు చెప్పగా సీతమ్మవారిని ("తన సొత్తు" గనుక) అడవుల పాల్జేస్తాడు 'రాజ' రాముడు. వాల్మీకి, తన రామాయణం క్రొత్త మలుపు తిరిగిందనే సంతోషంతో సీతకు తన ఆశ్రమంలో ఆశ్రయ మిస్తాడు.

'లవకుశు'లు పెరిగి రామాయణ గానంచేస్తూ—అయోధ్యకు వచ్చి రాముడు "ఊరివారి మాటకు వెరచి, యిల్లాలి నడవులపాలు చేశాడ" ని తెలిసి రాముని ద్వేషిస్తూ తిరిగి పోతారు. తర్వాత రాముడు స్వర్ణ సీతా సమేతుడై అశ్వమేధం చేసి యాగాశ్వాన్ని పట్టుకున్న లవకుశులతో యుద్ధానికి తలపడటం; సీత, ఎదుటపడి తండ్రి—కుమారులను కలిపి భూప్రవేశం కావడం—యిదే 'లవకుశ' అందరికీ తెలిసిన కథ.

దీనిని అన్ని హంగులతోను ప్రత్యేకంగా భారీగేవా—రంగులలో లలితా—శివజ్యోతివారు నిర్మించారు. హాస్యరసానికి అవసరంలేనంత శ్రద్ధా, తతిమ్మా రసాలకు చాలినంత శ్రద్ధా అగుపిస్తాయి చిత్రంలో. ప్రత్యేకంగా రసవత్తరమైన 'పట్టు' గల ఘట్టాలను ఎన్నుకుని చిత్రాన్ని రచించుకోడంలోనే ఈ సినిమాకు విజయం దక్కబోతున్నది. ఇందుకు 'కథ' శివబ్రహ్మం గారినీ, దర్శకులనూ కూడా ప్రశంసించాలి. పూర్తిగా రంగుల్లో అగుపించే రామాయణ గాథ ప్రజలను మెప్పించవచ్చును. పోతే, యీ చిత్రంలో లవకుశులుగా నాగరాజు సుబ్రహ్మణ్యాల దురుసుతనం, చురుకుతనం బాగా రాణించి ఈ సినిమా బాగుందని ఒప్పిస్తాయి. పాటలు, పద్యాలు డజన్లదాకా ఉన్నా, ఎక్కడో గాని, విసుగు అనిపించవు.

రాముడు ఈ కథలో శోకమూర్తి, కరుణారస సముద్రుడు. భార్యా వియోగ దుఃఖితుడు. ఈ పాత్రను అనుకున్నకంటే ఎక్కువ నిగ్రహంతో అతి లాఘవంగా శ్రీరామారావు నిర్వహించాడు. 'రాముని'గా ప్రజల హృదయాలలో పాతుకుపోయిన యీతని మూర్తి చెరిగి రాముడిగా నిలబడిపోతుందనిపించేంత నిగ్రహం, నిండుతనం అగుపించాయి. సీతగా శ్రీమతి అంజలీదేవి, యీ జానకిరాము డెంత కఠోరుడు అనిపించేటంత మెత్తగా, నిండుగా నటించింది. లక్ష్మణునిగా శ్రీ కాంతారావు చక్కగా ఉండటమే కాక, శ్రేష్ఠంగా నటించాడు. ఇక తతిమ్మా వారిలో ఇంచుమించు అందరూ పాత్రోచితంగా నటించారు. రీటా, విజయలక్ష్మి, సుకుమారి నృత్యాలు చిత్రానికి ప్రత్యేకాలంకారాలు కావు కాని, బాగానే ఉంటాయి.

రంగులు, రసవత్తరమైన మలుపులుగల ఈ చిత్రంలో శార్వరి, సదానందుల హాస్యం లేకపోయినా, ప్రేక్షకులు నొచ్చుకోరు. పైగా పాటలు, పద్యాలు—అన్ని ఉన్నమీదట యీ ఒక్క పాట లేకపోయినా మేలే. ఘంటసాల కూర్చిన బాణీలు—ముఖ్యంగా రామాయణ గాథలు మూడూ శ్రావ్యంగా మళ్లీ మళ్లీ విన బుద్ధి వచ్చేలాగ ఉన్నాయి. చిత్రం పొడవు ఎక్కువే గాని, యిన్ని ఘట్టాల మధ్య, యిన్ని పాత్రల మధ్య అలా అనిపించదు. రంగుల్లో రామాయణ, భారత గాథలు తీస్తే బాగుంటాయని ప్రేక్షకులు మెచ్చుకునే తీరుగా ఈ చిత్రం తీసిన నిర్మాతల కృషి శ్రమా సార్థకం కావాలని కోరుతున్నాను.

—వీ



"రామభక్తుడు హనుమంతుడుదగా యిక్కడ రామునితో యుద్ధమా?" — ['లవకుశలో']



"చదువుకున్న అమ్మాయిలు" చిత్రంలో ఒక దృశ్యం.

## 'స్క్రీన్ స్టార్స్'

ఫోటోలు, ప్రతి టికి గద్య పద్యవ్యాఖ్యానాలు చిరునామాలు గల తారల పుస్తకం ఒకటి మా కార్యాలయం చేరింది. సంకలనం : 'కలం జీవి', పరిచయం : 'దేవేంద్ర'లు చేశారు. ఈ సచిత్ర పుస్తకాన్ని మురళీ పబ్లికేషన్స్ రాజమండ్రి—1 వారు ప్రచురించారు. వెల : ఒకరూపాయి. దీనిలో హిందీతారల చిరునామా లొక ప్రత్యేకత. సినీతారల అభిమానులు దగ్గర ఉంచుకోగల సంకలన మిది.

* * *

## శాంతారామ్ బెర్లిన్‌కి

ప్రొడ్యూసర్—డైరెక్టర్ శాంతారామ్. జూన్ 21 నుండి బెర్లిన్‌లో జరుగబోయే 13 వ అంతర్జాతీయ చిత్ర ప్రదర్శనానికి 'జ్యూరీ' సభ్యునిగా ఎన్నికైనారు.

* * *

దేవానంద్ సంస్థ నిర్మించిన తాజా చిత్రం 'తేరే ఘర్‌కే సామ్నే' ఆని ఢిల్లీలో ఈనెల 11 న 'ప్రీమియర్ షో' గా ప్రదర్శించి వసూలైన మొత్తాన్ని రక్షణ నిధికి పంపదల్చుకున్నారు ★



"ఈడూ జోడు' లో జమున

## అవీ - ఇవీ - అన్నీ

### సినీనటనలో కొత్తకోర్సు

పూనాలోని ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్ వచ్చే జూలై నించి సినీనటనలో ఒక కొత్తకోర్సు ప్రవేశ పెడతారని తెలుస్తోంది. దర్శకత్వం— స్క్రీన్—స్లేరచన మొదలైనవన్నీ యిక్కడ నేర్పుతారు— సీటుకి ప్రవేశం జూలై 1 నించి ప్రారంభమవు తుంది.

### పాము ఖరీదు 7 వేలు

కేశవన్ ఫిలింస్ అనే తమిళచిత్ర సంస్థ తమ చిత్రానికిగాను సర్పరాజును బొంబాయినుంచి బుక్ చేశారు. దీనిఖరీదు 7 వేలు రూపాయలు. స్వయంగా దర్శకుడు శ్రీ రాఘవన్ దీన్ని తెచ్చుకున్నాట్ట.

### 'గ్రెగరీపెక్' కు అవార్డు

"టు కిల్ ఏ మాకింగ్ బర్డ్" నటుడుగా ప్రఖ్యాత గ్రెగరీపెక్ ఈ ఏడాది ఆస్కారు అవార్డు పొందగల్గారు. ఈయనతో పాటుగా 'ది మిరకిల్ వర్కర్'' నటి "అన్నె బాంక్రాఫ్ట్" ఉత్తమనటిగా ఎన్నికైంది. ఉత్తమ చిత్రంగా 13 మిలియన్ డాలర్లు వ్యయమైన చిత్రం 'లారెన్స్ ఆఫ్ అరేబియా' కు 6 అవార్డులు వచ్చాయి.

### గైడ్ చిత్రం గురించి

ఇండో అమెరికన్ సహకారంతో దేవ్ ఆనంద్, పెరల్ ఎస్. బక్‌లు నిర్మిస్తున్న 'గైడ్' చిత్రం ఔట్‌డోర్ ఉదయపూర్, జయపూర్‌లలో జరిగింది. చరిత్రాత్మక రాజస్థాన్‌లో షూటింగ్ జరుగుతున్న ఈ సినిమాకథ ప్రఖ్యాత ఆర్. కె. నారాయణన్ నవల ఆధారంగా తయారుచేశారు. ఇంగ్లీషు వెర్షన్‌కు టాడ్ డనీ ఎలెన్‌స్కీ, హిందీ వెర్షన్‌కి చేతనానంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వహీదా రెహ్మాన్, దేవ్ ఆనంద్ నటిస్తున్నారు.

* * *

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor : S. Sambhu Prasad.




బుందేల్‌ఖండ్ ఫిలింస్...

# ముల్జిమ్

ప్రదీప్‌కుమార్.. షకీలా ..ఎన్.ఎ. అన్సారి...
టూనీవాకర్ & జానీవాకర్...

సంగీతం: **రవి**

నిర్మాత; దర్శకుడు: **ఎన్.ఎ. అన్సారి**

... వాణో రిలీజ్ ...

REVATHI

(S)